# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 65 | హైదరాబాద్ | శనివారం 23-08-2025 | పేజీలు : 12 | వెల : 1.00




శ్రీలంక మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమ్ సింఘే అరెస్టు 11లో

## నేటి భారతం


- పక్కవాళ్ళ జీవితం లోకి తొంగిచూసి హేళన చేసేవాళ్ళు..
- ఒక్కసారైనా తమ జీవితాలు ఎలా ఉన్నాయో చూసుకోవాలి..
- ఎదుటివారిలో పది తప్పులు వెదికేవాళ్ళు..
- తమ జీవితాల్లో వందల తప్పులు ఉన్నాయని గ్రహించాలి..
- చాలామంది ఈ విషయాన్ని గాలికి వదిలేస్తారు.. తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు అన్న చందాన..
- ఎదుటివారు దుర్మార్గులు.. తామే మహానుబావులు అన్నట్లు
- ప్రవర్తిస్తూ ఉంటారు.. ఎలా అంటే గురివింద గింజ
- తన కింద వున్న నలుపును గుర్తించకుండా అందరినీ
- ఎగతాళి చేసినట్లు..
- కానీ ఎదో ఒక రోజు ఖచ్చితంగా తెలిసి వస్తుంది..
- అప్పుడు చింతించి ఏమీ ప్రయోజనం ఉండదు..



# రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో..
# రాజ్యమేలుతున్న అవినీతి..

ఎమ్మెల్యేలుగా గెలిచినవారు మంత్రిపదవి ఇస్తామంటే ముందుగా కోరుకునేది రెవెన్యూ శాఖనే.. రెవెన్యూ శాఖను తీసుకుని వీరంతా సేవ చేస్తారనుకుంటే పొరబాటు.. రెవెన్యూ శాఖలో ఆదాయం ఇబ్బడి ముబ్బడిగా ఉంటుంది.. రెండు చేతులా సంపాదించుకుని కోట్లకు పడగలెత్తవచ్చు.. తన వారికి కావాల్సినంతగా కట్టబెట్టవచ్చు.. ఏదైనా తేడా వస్తే కోర్టులు, వాయిదాలు ఉన్నాయనే ధైర్యం.. ప్రజలకు పనికివచ్చే పనులు చేయాల్సిన రెవెన్యూ శాఖలో లంచావతారాలు, అవినీతి తిమింగలాలు రాజ్యమేలుతున్నాయి.. ఈ క్రమంలో రెవెన్యూ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "






- ఏ ఫైల్ కదలాలన్నా చేతులు తడపాల్సిందే..
- రైతుల రెక్కలకష్టం లంచాలకు బలి..
- కీలకమైన రెవెన్యూ శాఖకు గ్రహణం..
- లంచాల వ్యవహారం బహిరంగ రహస్యం..
- ప్రభుత్వాలు కూడా కట్టడిచేయలేని దుస్థితి..
- భూయజమానులను సైతం మార్చేస్తున్న అధికారులు..

12లో

# ఏపీలో 25 నుంచి
## కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..

### మొదట ఈ జిల్లాలకే పరిమితం

11లో

## కేసీఆర్‌తో..
# పార్టీ నేతల భేటీ..

### కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ


## అవినీతిపై సరికొత్త అస్త్రం.. జైలు నుంచి ఫైళ్లపై
# సంతకాలు చేసే రోజులు పోయాయి

- అవినీతిపై కొత్తగా తెచ్చిన మూడు బిల్లులను సమర్థించిన ప్రధాని మోదీ
- తీవ్ర ఆరోపణలతో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ తప్పనిసరి అని వెల్లడి
- బెయిల్ రాకపోతే 31వ రోజు పీఎం, సీఎం పదవికి రాజీనామా చేయాలి
- జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయంటూ పరోక్ష విమర్శలు
- కొత్త చట్టాలంటే ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని ఎద్దేవా
- కాంగ్రెస్, ఆర్జేడీల అవినీతిపై బీహార్ సభలో తీవ్ర స్థాయిలో ధ్వజం



**ఢిల్లీ, ఆగష్టు 22 (భారతశక్తి) :** అవినీతిపై తమ ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించబోతోందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తీవ్రమైన అవినీతి ఆరోపణలతో అరెస్టయిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు 30 రోజుల్లోగా బెయిల్ పొందలేకపోతే, 31వ రోజున తమ పదవులకు రాజీనామా చేయాల్సిందేనని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన మూడు కొత్త బిల్లులను ఆయన గట్టిగా సమర్థించారు. శుక్రవారం బీహార్‌లోని గయలో జరిగిన

తరువాయి 11లో



## తుపాకులు వదిలి
# డ్రగ్స్ దందా...

- ఇండియాలో దావూద్ ఇబ్రహీం కొత్త వ్యాపారం బట్టబయలు
- భోపాల్ శివారులోని జగదీశ్‌పుర గ్రామంలో భారీ డ్రగ్స్ ఫ్యాక్టరీ గుర్తింపు
- రూ.92 కోట్ల విలువైన మెఫెడ్రోన్ స్వాధీనం చేసుకున్న డీఆర్ఐ అధికారులు
- తుపాకుల దందా నుంచి సింథటిక్ డ్రగ్స్ తయారీకి మారిన డి-కంపెనీ

11లో

## నిర్మలా సీతారామన్‌తో
# చంద్రబాబు భేటీ..

- ఏపీకి రూ.5,000 కోట్లు కావాలని విజ్ఞప్తి



11లో



కేసీఆర్ పాలనను, ఇప్పటి పాలనను పోల్చుతూ
## కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

- ఎరువుల కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన కేటీఆర్

11లో

# సీఈసీపై అభిశంసన...

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించడానికి ఆయనపై అభిశంసన తీర్మానం తీసుకువచ్చే అంశాన్ని 'ఇండియా' కూటమి పరిశీలిస్తోంది. ఎన్నికల కమిషనర్‌పై అభిశంసన తీర్మానం తీసుకురావడానికి ప్రతిపక్షాలు సన్నాహాలు ప్రారంభించాయని శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ అన్నారు.ఎన్నికల కమిషన్ 'ఓట్ల చోరీ' చేస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆగస్టు 7న ఆరోపించారు.అయితే, రాహుల్ గాంధీ ఆరోపణలు నిరాధారమైనవని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఈనెల 17న జరిగిన విలేఖరుల సమావేశంలో స్పష్టంచేశారు. సీఈసీ మీడియా సమావేశం తర్వాత, సోమవారం ప్రతిపక్ష పార్టీల ఎంపీల సమావేశం జరిగింది."ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఇతర పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలకు మీడియా సమావేశంలో సీఈసీ సమాధానం ఇవ్వలేదు. బదులుగా, ప్రశ్నలు లేవనెత్తినందుకు ప్రతిపక్షాలను ఆయన ఎగతాళి చేశారు. రాజకీయాల్లో పాల్గొనడం సీఈసీ పనా?" అని వేణుగోపాల్ ప్రశ్నించారు.సీఈసీపై అభిశంసన తీర్మానం తీసుకురావడానికి ప్రతిపక్షాలకు తగినంత సంఖ్యాబలం ఉందని వేణుగోపాల్ అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన చట్ట నిబంధనలను కూడా ఆయన ప్రశ్నించారు.ఇంతకీ, భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను ఆ పదవిలో నియమించడం, తొలగించే విధానం ఏంటి?దేశంలో స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడం ఎలక్షన్ కమిషన్ బాధ్యత. దీని అధికారులను అంటే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్లను భారత రాష్ట్రపతి నియమిస్తారు.దీని కోసం, ముగ్గురు సభ్యుల ఎంపిక కమిటీ సిఫార్సులు చేస్తుంది. ఈ కమిటీలో ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు లేదా లోక్‌సభలో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ నాయకుడు, కేంద్ర మంత్రి మండలి సభ్యుడు ఉంటారు.కేబినెట్ కార్యదర్శి నేతృత్వంలోని సెర్చ్ కమిటీ ఎంపిక కమిటీకి అభ్యర్థుల పేర్లను ప్రతిపాదిస్తుంది.ఎన్నికల కమిషనర్ నియామకం, వారి పదవీకాలం, తొలగింపు ప్రక్రియ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324, 'చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అండ్ అదర్ ఎలక్షన్ కమిషనర్స్(అపాయింట్మెంట్స్, కండీషన్స్ ఆఫ్ సర్వీస్ అండ్ టెన్యుర్) యాక్ట్, 2023' నిబంధనల ప్రకారం జరుగుతాయి.ఈ చట్టం ప్రకారం, ఈ పదవులకు ఎంపికైన వారు గతంలో ప్రభుత్వంలో కార్యదర్శి స్థాయి పదవుల్లో పనిచేసి ఉండాలి. ఎన్నికల నిర్వహణలో కూడా అనుభవం ఉండాలి.సదరు అధికారిని ఆరు సంవత్సరాల పదవీకాలం లేదా 65 సంవత్సరాల వయస్సు వరకు (ఏది ముందు అయితే అది) నియమిస్తారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు ఇచ్చే సౌకర్యాలు, ప్రయోజనాలను ప్రధాన ఎన్నికల కమిషనర్ పొందుతారు.ఈ ఏడాది ఫిబ్రవరిలో జ్ఞానేష్ కుమార్ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమితులయ్యారు. ఎన్నికల సంఘం సభ్యుల నియామకం కోసం రూపొందించిన కొత్త చట్టం ప్రకారం బాధ్యతలు స్వీకరించిన మొదటి సీఈసీ ఆయనే.2023 చట్టం రాకముందు, ఎన్నికల కమిషనర్ల నియామకం 1991 ఎలక్షన్ కమిషన్ (సర్వీస్ కండీషన్స్ అండ్ కండక్ట్ ఆఫ్ బిజినెస్ ఆఫ్ ఎలక్షన్ కమిషనర్స్)యాక్ట్ ప్రకారం జరిగేది. కానీ ఈ చట్టంలో ఎంపిక ప్రక్రియను నిర్వచించలేదు.ఫలితంగా, ప్రధానమంత్రి, మంత్రి మండలి సలహా మేరకు రాష్ట్రపతి ఎన్నికల కమిషనర్లను నియమించేవారు.ఎన్నికల కమిషనర్ల సంఖ్యను ఎప్పటికప్పుడు నిర్ణయించే అధికారం రాష్ట్రపతికి ఉండేది. పాత చట్టం ప్రకారం, ఎన్నికల కమిషనర్ల జీతం సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో సమానంగా ఉండేది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 324(5) ప్రకారం, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను "సుప్రీంకోర్టు న్యాయమూర్తి మాదిరిగానే, అదే కారణాలతో" పదవి నుంచి తొలగించవచ్చు. 2023 చట్టంలోని సెక్షన్ 11(2) కింద ఇలాంటి నిబంధన ఉంది.ఆర్టికల్ ప్రకారం, "ప్రధాన ఎన్నికల కమిషనర్ సిఫార్సుపై తప్ప మరే ఇతర ఎన్నికల కమిషనర్ లేదా ప్రాంతీయ కమిషనర్‌ను పదవి నుంచి తొలగించకూడదు"రాజకీయ ఒత్తిడి నుంచి ఎన్నికల కమిషన్‌ను రక్షించడానికి, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తొలగించే ప్రక్రియను ఉద్దేశపూర్వకంగా చాలా కష్టతరం చేశారు. 2023లో సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సమీక్షించింది, ఎన్నికల కమిషనర్లను తొలగించే ప్రక్రియను మార్చడానికి రాజ్యాంగ సవరణ అవసరమని పేర్కొంది.సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించే విధానాన్ని నిర్దేశించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 124 (4) ప్రకారం, "దుష్ప్రవర్తన లేదా అసమర్థత నిరూపితమైతే'' మాత్రమే సీఈసీని తొలగించడానికి చర్య తీసుకోవచ్చు.దుష్ప్రవర్తనలో అవినీతి పద్ధతులు లేదా పదవీ దుర్వినియోగం ఉండవచ్చు. ప్రధాన ఎన్నికల కమిషనర్ పదవికి తగని చర్యలు లేదా అధికారిక విధులను నిర్వర్తించడంలో స్పష్టమైన వైఫల్యాలు కూడా ఇందులో ఉన్నాయని కాలానుగుణంగా కోర్టులు పేర్కొన్నాయి.ప్రధాన ఎన్నికల కమిషనర్ తొలగింపు ప్రక్రియను ప్రారంభించడానికి, పార్లమెంటు ఉభయ సభల సభ్యులు దుష్ప్రవర్తన లేదా అసమర్థతను స్పష్టంగా ఆరోపించే తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి.ప్రతిపాదన ఆమోదం పొందిన తర్వాత, ఆరోపణల చెల్లుబాటును తనిఖీ చేస్తారు. దీని కోసం ఒక కమిటీని ఏర్పాటు చేస్తారు.సీఈసీని తన పదవి నుంచి తొలగించడానికి, పార్లమెంటు ఉభయ సభలలో మూడింట రెండు వంతుల మెజారిటీతో తీర్మానాన్ని ఆమోదించాలి. ఆ తర్వాత, తొలగింపు ఉత్తర్వుకు రాష్ట్రపతి తుది ఆమోదం ఇవ్వాలి.ఆగస్టు 7న జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో భారత ఎన్నికల సంఘంపై ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారు.బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి 'ఓట్ల చోరీ'కి పనిచేస్తున్నాయని, 'బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనేది ఓట్లను దొంగిలించే ప్రయత్నం' అని రాహుల్ గాంధీ ఆరోపించారు.హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆశ్చర్యకరమైన ఫలితాలు వచ్చిన తర్వాత ఈ సందేహాలు మరింత బలపడ్డాయని ఆయన చెప్పారు.ఇది 'ప్రజాస్వామ్య వ్యతిరేక కుట్ర'గా విమర్శిస్తూ, ఆధారాలంటూ కొన్ని వివరాలు కూడా చూపించారు రాహుల్. దీనికి సంబంధించి కొన్ని ఉదాహరణలిచ్చారాయన. రాహుల్ గాంధీ తాను చెబుతున్నది నిజమని నమ్మితే అఫిడవిట్‌పై సంతకం చేసి, ఫిర్యాదు చేయాలని ఎలక్షన్ కమిషన్ సూచించింది. అంతేకాదు, రాహుల్ ఆరోపణలపై ఎలక్షన్ కమిషన్ మీడియా సమావేశం ఏర్పాటుచేసింది.బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై ప్రతిపక్షాల ఆరోపణలు 'గందరగోళాన్ని వ్యాప్తి చేసే ప్రయత్నం' అని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను రాజకీయ పార్టీల డిమాండ్ మేరకే మొదలుపెట్టామని ఎన్నికల సంఘం తెలిపింది.ఎస్ఐఆర్‌కి సంబంధించిన డాక్యుమెంట్లను రాజకీయ పార్టీలు నామినేట్ చేసిన బూత్ స్థాయి ఏజెంట్లు ధ్రువీకరిస్తారని జ్ఞానేష్ కుమార్ చెప్పారు.

# అరుణ చుట్టూ రాజకీయం

నెల్లూరు, ఆగస్టు 22,

వైసీపీలో వైభోగం అనుభవించింది, కూటమి వచ్చాక పాత పరిచయాలతో రెచ్చిపోయింది. చివరకు జైలుకెళ్లింది. సింపుల్ గా ఇదీ అరుణ స్టోరీ. ఆమె జైలుకెళ్లడంపై రెండు పార్టీల నేతలు తీవ్ర వాదోపవాదాలు చేసుకుంటున్నారు. ఆమె వైసీపీ అంటే కాదు, టీడీపీ అంటున్నారు. మీ పార్టీ ఆమెను పెంచి పోషించిందంటే, మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆమె ఆటలు సాగాయంటూ ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారు. ఆమెకు సహకరించిన నేతలు మాత్రం తేలుకుట్టిన దొంగల్లా సైలెంట్ అయ్యారు. నిడిగుండ అరుణ సోషల్ మీడియా అకౌంట్లు చూస్తే మాత్రం ఆమె ఏ పార్టీనో, ఏ పార్టీకి మద్దతిస్తారో, ఏయే అధికారులతో ఫొటోలు దిగారనేది స్పష్టంగా తెలిసిపోతుంది. వైసీపీ హయాంలో వైభోగం.. నిడిగుండ అరుణ అలియాశ్ దిశ అరుణ.. వైసీపీ హయాంలో ఆమె తనను తాను దిశ వెల్ఫేర్ ప్రొటెక్షన్ ఫోర్స్ అధ్యక్షురాలిగా చెప్పుకునేది. అందుకే ఆమె దిశ అరుణ అయ్యారు. దిశ అరుణగా రాజకీయ నాయకులతో కలసి మెలసి తిరిగేది, వారి బర్త్ డే వేడుకలకు హాజరై కేక్ తినిపించేది. ఆ వీడియోలు, ఫొటోలన్నీ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. వైసీపీ ఆఫీస్ లో ఆమె పెట్టిన ప్రెస్ మీట్ వీడియోలు కూడా ఇప్పుడు వైరల్ గా మారాయి. వైసీపీ పార్టీ నేతగా అరుణ ప్రచారం చేసుకున్నారని, ఆ పార్టీ నేతలు కూడా ఆమెకు సహకరించారని టీడీపీ వెటకారం చేస్తోంది. అయితే ఇక్కడ వైసీపీకి తప్పించుకునే అవకాశం కూడా లేదు. ఫొటోలు, వీడియోలు, అన్నీ పగడ్బందీగా ఉండటంతో సోషల్ మీడియా దెబ్బకి వైసీపీ తేలు కుట్టిన దొంగలా మారింది. టీడీపీ సంగతేంటి..? వైసీపీ హయాంలో ఆమె తప్పులు చేసింది సరే, మరి కూటమి వచ్చాక అయినా ఆ తప్పులకు లెక్కలు చెప్పాలి కదా. కానీ ఇప్పుడు కూడా అదే జరిగింది. వాస్తవానికి అరుణ ప్రియుడు శ్రీకాంత్ పెరోల్ పై విడుదల కావడం మరింత సంచలనంగా మారింది. మీడియా హడావిడి వల్ల అసలు విషయం బయటకు పొక్కడంతో ప్రభుత్వం నష్టనివారణ చర్యలు తీసుకుంది. శ్రీకాంత్ పెరోల్ రద్దయింది, బెదిరింపుల కేసులో అరుణ అరెస్టై జైలుకెళ్లింది. అయితే ఈ పెరోల్ కోసం టీడీపీ ఎమ్మెల్యేలు కొందరు కృషి చేశారనే ఆరోపణలు పార్టీని ఇబ్బంది పెట్టాయి. తనకే సంబంధం లేదని, తన నియోజకవర్గానికి చెందిన వారు వస్తే పెరోల్ కోసం సిఫారసు చేశానని, అయినా తన లేఖ వల్ల పెరోల్ రాలేదంటూ గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ప్రెస్ మీట్ పెట్టి మరీ వివరణ ఇచ్చారు. మరికొందరు నేతల పేర్లు వినపడుతున్నా వారు బయటకు రావడానికి జంకుతున్నారు. అంతా ఆ ఫోన్లలోనే.. అరెస్ట్ సమయంలో నిడిగుండ అరుణ నుంచి పోలీసులు రెండు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్లలో అసలు వ్యవహారం అంతా ఉందని తెలుస్తోంది. పోలీస్ అధికారుల వ్యవహారాలు కూడా అందులో ఉన్నాయట. అదే సమయంలో రాజకీయ నాయకులతో ఆమె దిగిన ఫొటోలు, ఆడియో కాల్స్ రికార్డింగ్ లు కూడా ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఇందులో నిజం ఎంతున్నా.. అందులోనీ సమాచారం అంతా బయటకు వస్తుందని ఆశించలేం. ఈ విషయంలో తలాపాపం తిలా పిడికెడు అన్నట్టుగా ఉంది వ్యవహారం. ఆమె బాధితులు అన్ని పార్టీల్లోనూ, చివరకు ప్రభుత్వ విభాగాల్లో కూడా ఉండటం విశేషం. సో అందరూ దొంగలే కాబట్టి, అందరూ సైలెంట్ గానే ఉన్నారు. ఈ వ్యవహారంలో ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం మినహా ఇంకో అడుగు ముందుకు వేయడం లేదు.

# షర్మిళకు దారేదీ...

కడప, ఆగస్టు 22,

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల పునరాలోచనలో పడ్డారా? కాంగ్రెస్ లో కొనసాగితే ఇక రాజకీయ భవిష్యత్ ఉండదని ఆమె ఒక క్లారిటీకి వచ్చినట్లు తెలిసింది. అందుకే అప్పుడప్పుడు అలా వచ్చి ఇలా వెళుతున్నారంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎటు చూసినా కాంగ్రెస్ పార్టీకి రాజకీయ భవిష్యత్ లేదు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ కు దాదాపుగా నూకలు చెల్లినట్లే. అసలు ఓటు బ్యాంకు కూడా లేదు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు మొత్తం వైసీపీ అధినేత జగన్ కొల్లగొట్టుకుని వెళ్లిపోయారు. ఆ ఓటు బ్యాంకును తిరిగి సాధించడం మాత్రం జరిగే పని కాదు. ఒకవైపు అనాలోచితంగా రాష్ట్ర విభజన చేసిన కాంగ్రెస్ ను క్షమించకూడదని ప్రజల్లో బలంగా సెంటిమెంట్ నాటుకుపోయింది. అదే సమయంలో జగన్ పార్టీకి దాదాపు పదేళ్ల నుంచి అలవాటుపడిపోయిన ఓటు బ్యాంకు తిరిగి కాంగ్రెస్ వైపునకు చూసే ఛాన్స్ లేదు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజన చేసిన తర్వాత ఎన్ని మార్పులు చేసినా ఫలితం లేకుండా పోయింది. చివరకు వైఎస్ కుమార్తె అయిన షర్మిలను తెచ్చిపెడితే కనీసం కొన్ని సీట్లు అయినా రకపోతాయా?



అని భావించి ఆమెకు పీసీసీ చీఫ్ పదవి ఇచ్చింది. అయితే గత ఎన్నికల్లో సేమ్ సీన్ రిపీట్ అయింది. షర్మిల కూడా పోటీ చేసి ఓటమి పాలు కావడంతో ఇక పార్టీ కేంద్ర నాయకత్వానికి కూడా ఆంధ్రప్రదేశ్ పై ఆశలు వదిలేసుకుంది. అందుకే పెద్దగా ఏపీ పాలిటిక్స్ ను పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదని అంటున్నారు.ఎమ్మెల్యేలకు, కొందరు మంత్రులకు వార్నింగ్ కాంగ్రెస నాయకులు కూడా... రాహుల్ గాంధీ ఓటు చోరీ అంటూ దేశమంతా అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావిస్తున్నప్పటికీ ఏపీ పేరును ఎత్తకపోవడం ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. మరొకవైపు వైఎస్ షర్మిల నాయకత్వంపై కూడా చాలా మంది నేతలలో ఉన్న అపోహాలు తొలిగిపోయాయంటున్నారు. షర్మిల తన పదవిని అడ్డం పెట్టుకుని కేవలం తన సోదరుడు జగన్ పై విమర్శలు చేయడానికే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని, వ్యక్తిగత విభేదాలకే పెద్దపీట వేస్తున్నారని అంటున్నారు. అందుకే పార్టీలో సీనియర్ నేతలు హర్షకుమార్, చింతామోహన్ వంటి నేతలు కూటమి ప్రభుత్వంపై గళం విప్పాల్సి వస్తుందంటున్నారు. ఈ సమయంలో వైఎస్ షర్మిల వేరే దారి వెతుక్కోవాల్సిందేనా? అన్న అభిప్రాయం ఆమె అనుచరుల నుంచి వినిపిస్తుంది. కాంగ్రెస్ లో ఎన్నాళ్లున్నా ఇంతే పరిస్థితి అని వారు షర్మిలకు నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. మరి వైఎస్ షర్మిల ఏం నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

# పాపం...కమ్మ నేతలు

విజయవాడ, ఆగస్టు 22,

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తుంది. అయితే ప్రస్తుత మంత్రి వర్గంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసంతృప్తిగా ఉన్నారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో మంత్రులపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో కొందరు నేతలు విస్తరణపై ఆశలు పెట్టుకున్నారు. సీనియర్ నేతలతో పాటు గుంటూరు, కృష్ణా జిల్లాకు చెందిన కమ్మ సామాజికవర్గం నేతలు కూడా తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈ రెండు జిల్లాలకు చెందిన కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలకు కేబినెట్ లో ఐదేళ్లు అవకాశం దక్కే ఛాన్స్ లేదంటున్నారు. కమ్మ సామాజికవర్గానికి చెందిన వారు కావడమే మంత్రి వపదవి దక్కకపోవడానికి ప్రధాన కారణంగా చెప్పాలి.. ఇప్పటికే చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ఐదు గురు కమ్మ సామజికవర్గం నేతలు ఉండటమే అందుకు కారణం. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు మంత్రులుగా నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్ లు కేబినెట్ లో ఉన్నారు. ఇందులో నలుగురు టీడీపీకి చెందిన వారు కాగా, ఒక్కరు జనసేనకు చెందిన వారు.ఇప్పుడు మంత్రి వర్గ విస్తరణ జరిగినా చంద్రబాబును తప్పిస్తే మిగిలిన నలుగురిని కేబినెట్ నుంచి తప్పించే అవకాశాలు లేవనే చెప్పాలి. ఎందుకంటే వీరు యాక్టివ్ గా ఉండటంతో పాటు ప్రాంతాల వారీగా పట్టున్న నేతలు. రాయలసీమలో పయ్యావుల కేశవ్, గుంటూరు జిల్లాలో నాదెండ్ల మనోహర్, నారా లోకేశ్, ప్రకాశం జిల్లా నుంచి గొట్టిపాటి రవికుమార్ లు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నలుగురిని తప్పించే అవకాశం లేకపోవడంతో గుంటూరు జిల్లా కమ్మ సామాజికవర్గం ఎమ్మెల్యేలు ఇక మంత్రి పదవిపై ఆశ వదులకోవాల్సిందే. గుంటూరు జిల్లాలో సీనియర్ నేతలు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, ప్రత్తిపాటి పుల్లారావు, యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ లాంటి వాళ్లున్నారు. గుంటూరు జిల్లాలో ఇప్పటికే నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్ ఉండటంతో మరొకరికి మంత్రి పదవి దక్కే అవకాశం లేదు. అందుకే వీరిలో కొందరికి మాత్రం ఏదో ఒక కేబినెట్ ర్యాంక్ పదవి దక్కే అవకాశాలున్నాయంటున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన కమ్మ సామాజికవర్గం ఎమ్మెల్యేలు మాత్రం ఈ దఫా కేబినెట్ లో చోటు దక్కడం కష్టంగానే ఉంది. ఇక కృష్ణా జిల్లాలో కమ్మ సామాజికవర్గం నేతలున్నప్పటికీ వారిలో పెద్దగా సీనియర్లు లేకపోవడం కొంత కలసి వచ్చే అంశమే. గుడివాడ, గన్నవరం ఎమ్మెల్యేలు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన వారే. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఒకరకంగా సీనియర్ అనే చెప్పుకోవాలి. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఇక బీజేపీ నుంచి కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, సుజనా చౌదరి కూడా ఆ సామాజికవర్గమే అయినా బీజేపీ కేంద్ర నాయకత్వం విస్తరణలో వీరిద్దరికీ చోటు కల్పిస్తుందని చెప్పలేని పరిస్థితి. ఇందులో కామినేని సీనియర్. సుజనా చౌదరి తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. కృష్ణా జిల్లాలో బీసీ వర్గానికి చెందిన కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారధి కూడా ఉండటంతో కూటమిలోని కమ్మ సామాజికవర్గం నేతలకు కేబినెట్ లో చోటు దక్కే ఛాన్స్ లేదు.

# వార్నింగ్ లతో దారికొచ్చేనా

విజయవాడ, ఆగస్టు 22,

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కసి మీద ఉన్నారు. పార్టీ నేతల మధ్య విభేదాలను తొలగించేందుకు ఆయన నేరుగా రంగంలోకి దిగుతున్నారు. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో నేతల మధ్య తగాదాలను పరిష్కరించాలన్న భావనలో ఉన్నారు. నేతల మధ్య తలెత్తుతున్న విభేదాలు చివరకు పార్టీ ఉనికికే ప్రశ్నార్థకంగా మారనున్నాయి. క్యాడర్ కూడా రెండుగా విడిపోవడం వల్ల ప్రత్యర్థులు లాభపడతారు. ఆ అవకాశం ఇవ్వకూడదన్న విషయం చంద్రబాబుకు తెలియంది కాదు. అందుకే ఎక్కడ ఏ చిన్న వివాదం తలెత్తినా ఆయన నేరుగా ఎంట్రీ ఇచ్చి విభేదాలను పరిష్కరించేందుకు సిద్ధమవుతున్నారు. నివేదికలు కోరుతున్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో... అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అక్కడ ప్రభాకర్ చౌదరికి, ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కు మధ్య విభేదాలు తీవ్రమయ్యాయి. సీటు దక్కకపోయినా తాను దగ్గుబాటి ప్రసాద్ విజయం కోసం పనిచేసినా గెలిచిన తర్వాత తన అనుచరులను అణగదొక్కుతున్నారన్న అభిప్రాయం ప్రభాక్ చౌదరిలో ఉంది. అదేసమయంలో ఆయన జూనియర్ ఎన్టీఆర్ సినిమాపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారి పార్టీకి ఇబ్బందికరంగా మారాయి. రాష్ట్రంలోని జూనియర్ ఎన్టీఆర్ అభిమానులంతా ఏకమై అనంతపురం ఎమ్మెల్యే నివాసం ఎదుట ఆందోళనకు దిగారు. దీని వెనక ప్రభాకర్ చౌదరి ఉన్నారంటూ దగ్గుబాటి ప్రసాద్ ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే ఇద్దరినీ పిలిచి చంద్రబాబు నాయుడు క్లాస్ పీకినట్లు తెలిసింది. ...ఎమ్మెల్యేలకు, కొందరు మంత్రులకు వార్నింగ్ కూన రవికుమార్ విషయంలోనూ... ఇక శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కూడా వివాదాల్లో చిక్కుకుంటున్నారు. ఆయనకు అక్కడ మంత్రి అచ్చెన్నాయుడుకు మధ్య పొసగడం లేదు. అదే సమయంలో తాజాగా ఒక ప్రిన్సిపల్ బదిలీ వివాదంలో కూన రవికుమార్ చిక్కుకున్నారు. ప్రిన్సిపల్ ఆత్మహత్యాయత్నం చేయడంతో అది పార్టీకి ఇబ్బందికరంగా మారింది. కూన రవికుమార్ కొంత దూకుడుగా ఉంటారు. ఇసుక దందాలు, కేజీబీవీ ప్రిన్సిపల్ సౌమ్య వివాదంతో ఆయన పార్టీని ఇబ్బందుల పాటు చేస్తున్నారు. మంత్రి పదవి ఆశించిన కూన రవికుమార్ కు కనీసం కేబినెట్ ర్యాంక్ పదవి దక్కకపోవడంతో ఆయన అసహనంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో కూన రవికుమార్ నుంచి కూడా చంద్రబాబు నివేదికను కోరినట్లు తెలిసింది. దీనిపై త్వరలో కూనను పిలిచి చంద్రబాబు మాట్లాడతారని తెలిసింది.

చదవకుండా సంతకాలు పెట్టేస్తారా

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి వర్గ సమావేశంలో మంత్రుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫైళ్లను పరిశీలించి దానిపై సంతకం చేయాలని అన్నారు. అధికారులు మాటగా కాకుండా లోతుగా అధ్యయనం చేయాలని, ఫైలు పూర్వాపరాలను కూడా తెలుసుకుని క్లియర్ చేయడం మంచిదని సూచించినట్లు తెలిసింది. అలాగే తమకు ఇన్ ఛార్జి పదవి అప్పగించిన జిల్లాల్లో ఎమ్మెల్యేల పనితీరును కూడా గమనించాలని ఆయన కోరినట్లు తెలిసింది. కొందరు ఎమ్మెల్యేల వ్యవహార శైలి పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా తయారైందని, వారిని కంట్రోల్ చేసే బాధ్యత మంత్రులు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. ప్రధానంగా ఎమ్మెల్యేలు తీరు మార్చుకోకుంటే తానే స్వయంగా జోక్యం చేసుకోక తప్పదని హెచ్చరించినట్లు తెలిసింది. తప్పు చేసిన వారు ఎవరైనా వదిలేది లేదని, వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎమ్మెల్యేలు తమ పనితీరును మెరుగుపర్చుకోవాలని, జనంలో ఉండాలని, అంతే తప్ప నిత్యం వివాదాల్లో కాదన్న విషయం గుర్తుంచుకోవాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్న విపక్షాలు జనంలోకి తీసుకెళ్లి పార్టీతో ప్రభుత్వం కూడా అభాసుపాలు జేసేలా వ్యవహరిస్తారని చంద్రబాబు అన్నారు. అలాగే మహిళల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని, ప్రభుత్వ సిబ్బంది, అధికారుల పట్ల మర్యాదపూర్వకంగానే వ్యవహరించాలని, ఏదైనా తప్పు జరిగితే అది ఎత్తి చూపే అవకాశం వేరే మార్గాల ద్వారా ఉంటుందని ఆయన అభిప్రాయపడినట్లు తెలిసింది. సోషల్ మీడియా ప్రజల్లోకి విస్తృతంగా వెళుతున్న ఈ సమయంలో ఏ మాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా నష్టం వాటిల్లేది వ్యక్తిగతంగా మాత్రమే కాదని, కూటమి ప్రభుత్వానికి అని గుర్తుంచుకోవాలని చంద్రబాబు సీరియస్ గా వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. రోడ్డు మీదకువచ్చి దాడులు చేసే సంస్కృతి ఏంటని ఆయన అభిప్రాయపడినట్లు సమాచారం. ఎమ్మెల్యేలు తమ పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని,పార్టీ పరంగా కాకుండా భవిష్యత్ లో వారికి రాజకీయం చేసేందుకు కూడా అవకాశం ఉండదని ఒకింత గట్టిగానే చంద్రబాబు నాయుడు హెచ్చరించినట్లు చెబుతున్నారు. మొత్తం మీద మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు లైన్ దాటుతున్న ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాదు

## అర్హులందరికీ పింఛన్లు మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

విశాఖపట్నం

విశాఖ స్టీల్ ప్లాంట్ పై వైసీపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. గత 5 ఏళ్ళు స్టీల్ ప్లాంట్ గురించి వైసీపీ నేతలు ఎందుకు మాట్లాడలేదు. స్టీల్ ప్లాంట్ ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరించబోమని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చి స్టీల్ ప్లాంట్ ను లాభాల బాటలో నడిపిస్తున్నాం. పింఛన్లపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. అర్హులైన ఏ ఒక్కరి పింఛను తొలగించమని అన్నారు.పింఛన్ల వెరిఫికేషన్ మాత్రమే జరుగుతోంది. వైసీపీ నాయకులు మాదిరి మేము తప్పుడు పనులు చేయం. అర్హులందరికీ పింఛన్లు ఇస్తాం . ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. కూటమి పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారు కాబట్టే పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచాం. జగన్, వైసీపీ నేతల తప్పుడు ప్రచారాల్ని ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని అన్నారు.

## ఆదిలాబాద్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఏసీబీ దాడులు

అదిలాబాద్

ఆదిలాబాద్ జిల్లా రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ శ్రీనివాస్ రెడ్డి రూ.5 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడినట్లు సమాచారం. సిరిసన్న గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన గిఫ్ట్ డీడ్ కోసం రిజిస్టర్ ని సంప్రదించగా అతను డబ్బులు డిమాండ్ చేసినట్టు సమాచారం.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రస్తుతం దాడులు కొనసాగుతున్నాయి.

## యూరియ కోసం రైతుల అందోళన

జగిత్యాల

యూరియా కోసం జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట రైతులు ఆందోళనకు దిగారు. ఒక్క బస్తా మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. 15 రోజులుగా వస్తున్నా యూరియా దొరకకపోవడంతో మండి పడుతున్నారు. కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. యూరియా కొరత లేదంటు మంత్రి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసారు. క్యూలో చెప్పులు, ఆధార్ కార్డులు పెట్టినవారు రైతులు కాదంటారా అంటూ మండిపడ్డారు.

## యూరియా కోరతను రాజకీయం చేస్తున్నారు

### మెదక్ ఎంపీ రఘునందన్ రావు

సిద్దిపేట

యూరియా కొరతపై కొంతమంది కావాలని చెప్పులు పెట్టించి రాజకీయం చేస్తున్నారని ఎంపి రఘునందన్ రావు ఆరోపించారు. అయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయాల కోసమే రైతులను వాడుకుంటున్నారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాని వారం రోజుల్లో తెలంగాణకి తీసుకువస్తాం. కేంద్రం ఇచ్చే నిధులకు కాంగ్రెస్ నాయకులు పనుల జాతర పేరుతో కొబ్బరి కాయలు కొడుతున్నారు. పనుల జాతరలో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే పనుల్లో 75శాతం కేంద్రం నిధులు 25శాతం రాష్ట్రం ప్రభుత్వం నిధులు వుంటాయని అయన అన్నారు.

==============================

## కొనసాగుతున్న ఎమ్మెల్యే సత్యాగ్రహ దీక్ష

కొమురంభీం ఆసిఫాబాద్

సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు సత్యాగ్రహ దీక్ష కాగజ్నగర్ లో ఐదవ రోజు కొనసాగుతోంది. జీవో నెంబర్ 49 రద్దు, పోడు సమస్యల పరిష్కారానికై అయన సత్యాగ్రహ దీక్ష చేస్తున్నారుఏ. ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి రోజురోజుకు దిరజారుతోంది. వైద్యులు అయనను ఉదయం, సాయంత్రం ఆయనను పరీక్షిస్తున్నారు

## రైతులను సముదాయించిన మంత్రి పొన్నం

సిద్దిపేట

అక్కన్న పేట మండల కేంద్రంలో యూరియా పంపిణీ కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. కేంద్రం నిర్లక్ష్యం వల్లే యూరియా సమస్య వస్తుందని అన్నారు. సమస్యను పరిష్కరిస్తామని, ఎవరూ ఆందోళనకు గురికావద్దని హామీ ఇచ్చారు.

## మార్వాడీలకు వ్యతిరేకంగా బంద్

నల్గొండ

నల్లగొండ జిల్లా కేంద్రంలోని.. మొబైల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. మొబైల్ దుకాణాలన్నీ బందు చేసి నిరసన తెలుపుతున్నారు. మార్వాడి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. స్థానికంగా ఉన్న వారి ఉపాధి కోల్పోయేలా.. మార్వాడి దుకాణదారులు.. రాజస్థాన్ గుజరాత్ మహారాష్ట్ర వంటి ప్రాంతాల నుంచి బల్క్ గా మొబైల్ యాక్సెసరీస్ మెటీరియల్ తెచ్చి.. తమకంటే తక్కువ ధరకు అమ్ముతూ.. తమ పొట్ట కొడుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వైసిపి ఎంపిపి పురుషోత్తంరెడ్డిపై దాడి

అమరావతి ఆగస్టు 22

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీసత్యసాయి జిల్లాలో వైసిపి ఎంపిపి పురుషోత్తంరెడ్డిపై దాడి జరిగింది. ఆలయానికి వెళ్లి వస్తుండగా పురుషోత్తంరెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. టిడిపి నేతలే తనపై దాడి చేశారని పురుషోత్తంరెడ్డి ఆరోపణలు చేస్తున్నారు. దాడికి నిరసనగా హిందూపురంలో వైసిపి నేతలు ఆందోళన చేపట్టారు. దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తనపై హత్యాయత్నం జరిగిందని ఆరోపణలు చేశారు.

==============================

# జిల్లాల పర్యటనకు జనసేనాని

విశాఖపట్టణం, ఆగస్టు 22,



జనసేన పార్టీ ఈ నెల 30వ తేదీన విశాఖపట్నంలో పార్టీ కార్యకర్తల సమావేశం పెడుతుంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ సమావేశానికి హాజరవుతారు. అయితే విశాఖపట్నం నుంచి ఇక కార్యకర్తల్లో జోష్ నింపేందుకు పవన్ కల్యాణ్ సిద్ధమయినట్లు కనిపిస్తుంది. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాలతో పాటు కూటమిపైన తన పట్టు నిలుపుకునే ప్రయత్నంలో భాగంగానే ఆయన వరసగా కార్యకర్తల సమావేశాలు పెట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తయిన తర్వాత సరైన పదవులు రాకపోవడంతో పాటు, కూటమిలోని ఇతర పార్టీల నేతల నుంచి సహకారం అందడం లేదని కార్యకర్తలు కొంత అసంతృప్తితో ఉన్నారు.. ఈ సమయంలో క్యాడర్ లో జోష్ నింపేందుకు పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటనలు పెట్టుకున్నట్లు తెలిసింది. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరగనున్నాయి. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈసారి ఎక్కువ స్థానాల్లో పోటీ చేసేందుకు పవన్ కల్యాణ్ కార్యకర్తలను ముందుగా ప్రిపేర్ చేయడానికి ఈ కార్యక్రమం భుజానకెత్తుకున్నట్లు తెలిసింది. ప్రతి జిల్లాలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి వారికి సరైన భరోసా ఇవ్వడంతో పాటు భవిష్యత్ లో తన ప్రణాళిక ఏంటన్నది కూడా పవన్ వివరించే అవకాశముందని తెలుస్తుంది. దీనివల్ల పార్టీకి, క్యాడర్ కు మధ్య ఉన్న గ్యాప్ తొలిగిపోతుందని ఆయన భావిస్తున్నారు. ఎమ్మెల్యేలకు, కొందరు మంత్రులకు వార్నింగ్ ఎందుకు సర్దుకుపోతున్నానని... నిజానికి వచ్చే నెల నుంచి పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటన చేయాలని నిర్ణయించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేయడానికి జిల్లాల పర్యటనను సెప్టంబరు నుంచి చేస్తానని ఇటీవల మీడియాకు తెలిపారు. అందులో భాగంగానే ఈ నెలాఖరులోనే ఆయన విశాఖ జిల్లా కార్యకర్తల సమావేశానికి హాజరు కానున్నారు. కూటమి ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ ఇప్పటికే సర్దుకుపోతున్నారన్న అభిప్రాయం కలిగింది. అయితే తాను ఎందుకు సర్దుకుపోతున్నానో కార్యకర్తలకు వివరించే అవకాశముంది. అలాగే జిల్లాలో టీడీపీ నేతలు సహరించకపోతే పార్టీ నాయకత్వానికి తెలియచేయడానికి ఒక నాయకుడిని కూడా నియమించే ఆలోచనను పవన్ కల్యాణ్ చేస్తున్నట్లు సమాచారం. మొత్తం మీద పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటన విశాఖ తో ప్రారంభమయినట్లేనని అంటున్నారు.

# ఎన్డీయేకు జగన్ మద్దతు

విజయవాడ, ఆగస్టు 22, (న్యూస్ పల్స్)



రాజకీయాల్లో ప్రత్యర్థి ఎవరో తెలుసుకోకపోతే మొదటికే మోసం వస్తుంది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు తన ప్రత్యర్థి ఎవరో తేల్చుకోలేకపోతున్నారు. ఏపీలో అధికారంలో ఉన్న కూటమికి ఢిల్లీలో మద్దతు పలికారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తాము బీజేపీ అభ్యర్థికే మద్దతు ఇస్తామని ఆ పార్టీ నేత బొత్స సత్యనారాయణ ప్రకటించారు. నెంబర్ గేమ్ ఉండొద్దన్నది తమ విధానమని అందుకే గతంలో ప్రణబ్ ముఖర్జీకి కూడా మద్దతిచ్చామని ఇప్పుడు బీజేపీకి మద్దతిస్తామని ప్రకటించారు. బొత్స ప్రకటన వైసీపీ వర్గాలను సైతం తీవ్రంగా నిరాశపరిచిందని చెప్పుకోవచ్చు.గత ఎన్నికల్లో జగన్ ఎవరి చేతిలో ఓడిపోయారు ?. ఎన్డీఏ చేతిలో ఓడిపోయారు. బీజేపీ నేతలు రాష్ట్రానికి వచ్చి జగన్ పై తీవ్ర విమర్శలు చేశారు. అవినీతి ఆరోపణలు చేశారు. చివరికి మూడు పార్టీల కూటమి ఆయనకు ప్రతిపక్ష నేత హోదా కూడా లేకుండా ఓడించింది. అయినా ఇప్పుడు ఎన్డీఏకే ఢిల్లీలో మద్దతు ప్రకటించారు. పోనీ ఇప్పుడు కాకపోతే తర్వాత అయినా బీజేపీతో పొత్తులు పెట్టుకునే అవకాశాలు ఉన్నాయా అంటే అలాంటి చాన్సే లేదని రాజకీయ సమీకరణాలను బట్టి అర్థం చేసుకోవచ్చు. జగన్ మోహన్ రెడ్డి ఓటు బ్యాంకు దళితులు, ముస్లింలు.. అంటే పూర్తిగా కాంగ్రెస్ ఓటు బ్యాంక్.ఆయన బీజేపీతో పొత్తులు పెట్టుకున్న మరుక్షణం ఆయన ఓటు బ్యాంక్ ఆయనకు దూరమైపోతుంది. అది రాజకీయంగా ఆత్మహత్యాసదృశం అవుతుంది. అందుకే గత ఎన్నికలకు ముందు బీజేపీతో పొత్తులు పెట్టుకోకుండా ఉండేందుకు జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా బీజేపీ పట్టించుకోలేదని చెబుతారు. ఎప్పుడూ పొత్తులు పెట్టుకోలేనప్పుడు.. ఇప్పుడు మద్దతు ఇవ్వడం ఎందుకన్న ప్రశ్న సహజంగానే వస్తుంది. జగన్మోహన్ రెడ్డి తీవ్రమైన అవినీతి ఆరోపణల్లో ఇరుక్కున్నారు. ఆయనపై ఉన్న సీబీఐ కేసులకు తోడు లిక్కర్ స్కాం సహా పలు కేసులు మెడకు చుట్టుకునే అవకాశాలు ఉన్నాయి. వివేకానందరెడ్డి హత్య కేసులో తదుపరి దర్యాప్తునకు సుప్రీంకోర్టు అనుమతి ఇస్తే..అది కూడా ఆయనకు చిక్కులు తెచ్చి పెడుతుదంని చెబుతున్నారు. ఇలాంటి సమయంలో ఆయన బీజేపీకి మద్దతు పలకడం.. పూర్తిగా భయంతోనేనని.. కేసుల భయంతోనేనని ప్రజలు అనుకునే పరిస్థితి ఏర్పడింది. ఎంత ప్రాంతీయ పార్టీ అయినా జాతీయ స్థాయిలో ఓ వ్యూహం ఉండాలి. గత ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత జగన్ తమ పార్టీ వారిపై దాడులు జరుగుతున్నాయని ఢిల్లీలో ధర్నా చేశారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ తప్ప ఇండీ కూటమి నేతలంతా వచ్చి సపోర్టు చేశారు. ఇక జగన్ తమ కూటమితో కలిసి వస్తారని వారు అనుకున్నారు. కానీ జగన్ మాత్రం వారి నమ్మకాన్ని వమ్ము చేశారు. తమను ఓడించిన బీజేపీకే మద్దతుగా ఉండటంతో ఇక వారు జగన్ ను పట్టించుకునే పరిస్థితి లేదు. ఇప్పుడు జగన్ ఢిల్లీకి వెళ్లి ఏపీలో ఏదో జరుగుతోందని చెప్పుకుందామన్నా ఎవరూ వినేవారు లేరు. ప్రచారం జరుగుతున్నట్లుగా లిక్కర్ స్కాంలో ఆయనను అరెస్టు చేస్తే.. ఖండించేందుకు ఒక్క జాతీయ స్థాయి నాయకుడు కూడా సిద్దం కాకపోవచ్చు. జగన్ బీజేపీకి భయపడి చేస్తున్న రాజకీయాల వల్ల ఆయన పూర్తి స్థాయిలో రాజకీయంగా నష్టపోతున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# డ్రోన్లతో ఆటకట్టిస్తున్నారు...

విశాఖపట్టణం, ఆగస్టు 22,

ఏపీ పోలీసులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. కేసులను ఛేదించడంలో టెక్నాలజీని వాడుకుంటున్నారు. ముఖ్యంగా డ్రోన్ల సహకారంతో నేరస్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. డ్రగ్స్, గంజాయి సహా పలు నేరాలను అరికట్టడానికి పోలీసులు డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. డ్రోన్లతో నేరాలు సైతం తగ్గుముఖం పడుతుండడం విశేషం. తాజాగా చిత్తూరు జిల్లాలో పోలీసులు డ్రోన్ల సాయంతో అంతర్ జిల్లా జూద ముఠా ఆట కట్టించారు. పొదల్లో పేకాట ఆడుతున్న వారిని డ్రోన్ల సాయంతో పట్టుకున్నారు. వారి నుంచి భారీగా నగదు, సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు.చిత్తూరు జిల్లా ముసలి పేడు పొలాల్లో గుంపుగా కొంతమంది పేకాట ఆడుతున్నారు. దీనిపై సమాచారం రావడంతో పదిమంది పోలీసులు డ్రోన్ల సాయంతో వెతుకులాట ప్రారంభించారు. ఓ పొలం సమీపంలోని పొదల్లో ఎవరికీ కనిపించకుండా వారు పేకాట ఆడుతున్నారు. ఆ లోపలికి వెళ్లిన డ్రోన్.. అక్కడ పదుల సంఖ్యలో మనుషులు పేకాట ఆడుతున్నట్లు గుర్తించింది. పోలీసులకు సమాచారం రావడంతో ఆ పొదల్లోకి వెళ్లి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. తిరుపతికి చెందిన ఇద్దరు, కడప జిల్లాకు చెందిన ఐదుగురు, రాజంపేటకు చెందిన ఇద్దరు, మరో ఇద్దరు స్థానికులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.2,36,740 నగదు తో పాటు 12 సెల్ ఫోన్లు, నాలుగు బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. మరో 9 మంది పరారీలో ఉండడంతో వారి కోసం గాలిస్తున్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసుల చేతికి డ్రోన్ వచ్చింది. డ్రోన్ టెక్నాలజీని వాడుకొని నేరాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను పోలీసులు అరికడుతున్నారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో నిఘా పెంచారు. దొంగతనాలు, గంజాయి వినియోగం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రదేశాలను డ్రోన్ల ద్వారా గుర్తిస్తున్నారు. డ్రోన్ల సాయంతో పోలీసులు నేరాలను నియంత్రిస్తున్నారు. ఊరికి దూరంగా ఉండే ఖాళీ స్థలాలు, శిథిల భవనాల్లో గంజాయి తాగుతున్న వారిని పట్టుకుంటున్నారు. బహిరంగంగా మద్యం తాగే వారిని, అసాంఘిక శక్తులు గుమిగూడే ప్రాంతాలను సైతం గుర్తించి వేగంగా అక్కడకు చేరుకుంటున్నారు. వారిని అదుపులోకి తీసుకోగలుగుతున్నారు.



విశాఖ జిల్లాలో మన్య ప్రాంతంలో విపరీతంగా గంజాయి సాగు అవుతోంది. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడుతున్న దాని మూలాలు విశాఖను చూపిస్తున్నాయి. దీంతో డ్రోన్ల సాయంతో గంజాయి సాగుపై దృష్టి పెట్టారు పోలీసులు. మన్య ప్రాంతంలో గంజాయి సాగుతున్న ప్రాంతాలను గుర్తించి దహనం చేస్తున్నారు. అప్పటినుంచి పోలీస్ శాఖలో డ్రోన్ల వినియోగాన్ని మరింత పెంచాలని నిర్ణయించారు. జిల్లాల్లో ప్రధాన పోలీస్ స్టేషన్లకు ఇప్పటికే డ్రోన్లు అందించారు. మిగతా పోలీన్ స్టేషన్లకు సైతం అందించనున్నారు. జాతరలతో పాటు పండగ సమయాల్లో కూడా డ్రోన్లు ఎగురవేసి నిరంతర నిఘ పెడుతున్నారు. కోడిపందాలు, జూద మాటలు లేకుండా నియంత్రిస్తున్నారు.

## విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటు దూరం తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ ఆగస్టు 22

విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును తొలగించొచ్చని, ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చుఅని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోందని అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. వీరపల్లిలో 335 మంది భూనిర్వాసితులకు నియామక పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భట్టి పాల్గొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడారు. సిఎస్ఆర్



నిధులతో 25 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 2600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామని, సిఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్సు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకువచ్చామని చెప్పారు. రెప్పపాటు కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నామని, కన్వెన్షన్, నాన్ కన్వెన్షన్ ఎనర్జీ అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నామని, రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా విద్యుత్ అమలు చేస్తామని చెప్పారు. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## తెలంగాణ వ్యాప్తంగా మార్వాడీ గో బ్యాక్ బంద్

### ఉమ్మడి మెదక్ జిల్లా, ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో షాపులు బంద్

### ఒయు జెఏసి పిలుపుతో మూతపడ్డ షాపులు, విద్యాసంస్థలు

హైదరాబాద్ ఆగస్టు 22

తెలంగాణ వ్యాప్తంగా మార్వాడీ గో బ్యాక్ ఉద్యమం ఉధృతమవుతోంది. మార్వాడీ వ్యాపారాలతో స్థానికుల ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయన్న కారణంతో ఒయు జెఏసి తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చింది. మార్వాడీలు స్థానికుల ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్నారని, తిరిగి స్థానికులపై దాడులకు పాల్పడుతున్నారని ఆందోళన చేస్తున్నారు. తెలంగాణ ప్రజలపై ఆధారపడి బతుకుతూ, వారిపైనే పెత్తనం చేస్తున్నారనే ఆరోపణలతో మార్వాడీ?గుజరాతీలకు వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతమయ్యాయి. ఉమ్మడి మెదక్ జిల్లా, ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో షాపులు బంద్ చేశారు.ఒయు జెఏసి పిలుపుతో షాపులు, విద్యాసంస్థలు మూతపడ్డాయి. మార్వాడీ గో బ్యాక్ అంటూ వ్యాపారులు నినాదాలు చేస్తున్నారు. ఎక్కడ నుంచో వచ్చి తమ ఉపాధి దెబ్బతీస్తున్నారని వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'మార్వాడీ గో బ్యాక్' వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ క్యాంపెయిన్‌ని నిర్వహిస్తున్న పృథ్వీరాజ్ యాదవ్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కాగా మార్వాడీలకు బిజెపి నేతలు బండి సంజయ్, రాంచందర్ రావు, రాజాసింగ్ మద్దతుగా నిలిచారు.

## కూకట్‌పల్లి బాలిక హత్యకేసులో వీడని మిస్టరీ

హైదరాబాద్ ఆగస్టు 22 : మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కూకట్‌పల్లి బాలిక హత్యకేసులో మిస్టరీ వీడడంలేదు. 5 రోజులు గడిచినా ఇంకా నిందితుడి ఆచూకీ లభించలేదు. నిందితుడు బాలికను చంపి ఆధారాలు లేకుండా చేశాడు. బాలిక తల్లిదండ్రులు, స్థానికులతో పాటు అనుమానితులను కూకట్‌పల్లి పోలీసులు విచారిస్తున్నారు. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. సహస్ర హత్యకేసులో మహిళ ప్రమేయంపై తండ్రి కృష్ణ అనుమానం వ్యక్తం చేశాడు. బిల్డింగ్‌లోని వారే చంపారంటూ సహస్ర తండ్రి ఆరోపణలు చేస్తున్నాడు. తనపై కూడా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డాడు. తన కూతుర్ని తాను చంపితే రోడ్ల మీద పిచ్చోడిలా ఎందుకు తిరుగుతానని ప్రశ్నిస్తున్నాడు. తన కూతుర్ని చంపింది ఎవరో తనకు తెలియాలని, ఐదు రోజులుగా నరకయాతన అనుభవిస్తున్నానని తండ్రి కృష్ణ బాధను వ్యక్తం చేశాడు.

==========================

## పదే పదే నేరాలకు పాల్పడిన వారిపై "గ్యాంగ్ ఫైల్స్" ఓపెన్ చేయాలి

గోదావరిఖని : జులై నెల నేరా సమీక్షలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈరోజు కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజిన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జిషీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గతం లో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగిందిఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .... కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్దతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలి. గతం లో నమోదైన పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించి వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేస్తే నేరాల నియంత్రణ, ప్రజల తో మంచి సత్సంబంధాలు పెరుగుతాయి. ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతం పెరగాలి. ఎవరైతే మరల మరల దొంగతనాలకు పాల్పడడం, నకిలీ విత్తనాలు అక్రమ రవాణా, సరఫరా, రాబరీ, డెకైట్, గంజాయి ఇతర నేరాలకు పాల్పడిన వారిపై "గ్యాంగ్ ఫైల్స్" ఓపెన్ చేయాలి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ రూల్స్ ఉల్లాంఘన కాంటాక్ట్, నాన్ కాంటాక్ట్ చాలన్స్ విధించాలని సూచించారు.ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య. సైబర్ క్రైమ్స్ పై శ్రద్ధ పెట్టాలి. ప్రజలు అవగాహన పరుస్తూ పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్స్ పై అవగాహన ఉండి నేరాల నివారణకు, దర్యాప్తు కు సిద్ధంగా ఉండాలి. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని గంజాయి నియంత్రణ కు ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేయాలి. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా, సేవించడంపై నిఘా, నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిందితులను పట్టుకొని కేసులు నమోదు చేసి జైలు కి పంపాలి. అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికరులను ఆదేశించారు. విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో ముందుగానే సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఎక్కడా శాంతిభద్రతల సమస్య తలెత్తనివ్వొద్దన్నారు. మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని, ప్రతి మండప నిర్వాహకుల వివరాలు తీసుకోవాలన్నారు. మండపం వద్ద తప్పనిసరిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేయాలని, కీలక ప్రదేశాల్లో పికెట్లు ఏర్పాట్లు చేయాలన్నారు . విగ్రహం ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు నిర్వాహకులదే బాధ్యత అని, నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లపై సంబందిత శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టినా, ఇతరులకు పంపించినా క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. కమిషనరేట్ పోలీసు కార్యాలయంలో సోషల్ మీడియా సెల్, కంట్రోల్ రూమ్ ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామని నిరంతరం సామాజిక మాధ్యమ పోస్టులను పరిశీలిస్తామని సీపీ తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2025 సంవత్సరం లో ఇప్పటి వరకు గంజాయి నియంత్రణ, నిర్మూలనలో భాగంగా గంజాయి అక్రమ రవాణా, సరఫరా ప్రత్యేక నిఘా, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ఏర్పాటు చేసుకొని గంజాయి నియంత్రణ చేస్తూ పెద్దపల్లి జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. 157.102 కిలోల గంజాయి సిజ్, దాని విలువ 7763420/-, మంచిర్యాల జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. 34.541 కిలోల గంజాయి సిజ్, దాని విలువ 1669675/- రూపాయలు ఈ కేసు లలో నిందితులను పట్టుకొవడం లో కృషి చేసిన స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, యాంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, అంతర్గం ఎస్ఐ వెంకట్ స్వామి, మంచిర్యాల ఎస్ ఐ తిరుపతి, ఏ ఎస్ఐ -03, హెడ్ కానిస్టేబుల్ -01, కానిస్టేబుల్స్ -15 హోం గార్డ్స్ -01 లకు సీపీ క్యాష్ రివార్డ్ అంద చేయడం జరిగింది.పోలీస్ శాఖ, రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రతిష్ట కు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ అధికారుల పనితీరుపైనే రామగుండము పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ .భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి,గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, కమిషనరేట్ పరిది ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, సిసి హరీష్ పాల్గొన్నారు.

# మార్వాడీ గో బ్యాక్.. ఉద్యమం దారెటు...


హైదరాబాద్, ఆగస్టు 22,

తెలంగాణలో మార్వాడీ వ్యతిరేక ఆందోళనలు, దానిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. మార్వాడీ వ్యాపారుల వల్ల గ్రామీణ తెలంగాణలోని చిరు వ్యాపారులు నష్టపోతున్నారంటూ కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అదే సమయంలో ఈ ఆందోళన వ్యాపార పరిధిని దాటి రాజకీయ, మత పరమైన అంశంగా మారింది.ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణ వ్యాపారులు బంద్ పిలుపునివ్వడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, తరువాత వారు ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నారు. కొన్నేళ్లుగా సోషల్ మీడియాలో తెలుగునాట గ్రామీణ ప్రాంతాల్లో మార్వాడీ దుకాణాల పెరుగుదల గురించి చర్చ నడుస్తూ ఉండేది. గత మూడు-నాలుగు వారాలుగా అది తీవ్రమైంది.అదే సమయంలో సికింద్రాబాద్‌లో జరిగిన ఓ పార్కింగ్ వివాదంలో మార్వాడీ వ్యక్తులు స్థానికులను కొట్టారని పగిడిపల్లి శ్యాంసన్ అనే ఆందోళనకారుడు ఆరోపణలు చేయడం, పిడమర్తి రవి వంటి ఒకప్పటి తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు ఈ అంశంపై ప్రసంగాలు ఇవ్వడం, వీటికి సంబంధించిన వార్తలను సోషల్ మీడియా వేదికగా కొందరు షేర్ చేయడం.. మార్వాడీలను ఘాటుగా విమర్శిస్తూ గోరేటి రమేశ్ అని వ్యక్తి పాట విడుదల చేయడం.. ఇవన్నీ ఈ చర్చను పెంచాయి.ఆమనగల్లు వ్యాపారుల బంద్ ప్రకటనతో ఇది తారస్థాయికి చేరింది. కాంగ్రెస్, బీజేపీలూ దీనిపై స్పందించాయి. ఆ క్రమంలో అంతే దీటుగా ఈ ఆందోళనలకు వ్యతిరేకంగా, మార్వాడీలకు మద్దతుగా హిందుత్వవాదులు మాట్లాడడం ప్రారంభమైందిహిందుత్వ రాజకీయాలను వ్యతిరేకించే కొందరు మార్వాడీ వ్యతిరేక ఆందోళనలకు మద్దతిస్తున్నారు."స్టాకిస్ట్, డీలర్, రీటెయిలర్.. అన్నీ మార్వాడీలే అయ్యారు. స్థానిక వ్యాపారులు వారితో కష్టంలో, తెలివిలో పోటీ పడగలరు కానీ మోసంలో పడలేరు. సొంత ఊరి కష్టమర్లను మార్వాడీల్లాగా మోసం చేయలేరు. వారి వల్ల ఆర్థిక వ్యవస్థలే దెబ్బతింటున్నాయి" అంటూ మార్వాడీలపై తీవ్రమైన ఆరోపణలు చేశారు ఆమనగల్లు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు తిరుపతయ్య.ఆమనగల్లు వ్యాపారుల సంఘం చేసిన ఆరోపణలను స్వతంత్రంగా పరిశీలించలేదు.ఆ ఆరోపణలను మార్వాడీ సంఘాల వారు ఖండించారు.దుకాణాల అద్దెల ధరలు కావాలనే బాగా ఎక్కువ చెల్లిస్తున్నారు. దీంతో చిన్న వ్యాపారులకు దుకాణాలు దొరక్క నష్టపోతున్నారు. స్థానిక వ్యాపారులపై కిరాయి, అద్దెల భారం పెరిగిపోతోంది.వెయ్యి జనాభా ఉండే పల్లెల్లో నాలుగైదు చిన్న చిన్న దుకాణాలు ఉండేచోట, వీరు భారీ హంగులతో షాపులు పెడుతున్నారు. అక్కడ మొదట్లో చవకగా వస్తువులు అమ్మి, ఇతరవ్యాపారులను దెబ్బతీస్తున్నారు. సప్లై చైన్ మొత్తం వారి వర్గమే ఉండడం వల్ల వారికి వస్తువులు తక్కువకు దొరుకుతాయి. బ్రాండెడ్ లాగానే కనిపించే నకిలీ వస్తువులూ వారు అమ్ముతారు.భారీ ఆర్థిక వనరులతో వ్యాపారాలు ప్రారంభిస్తారు. తక్కువ వనరులతో ప్రారంభించిన చిన్నవ్యాపారులు ఆ పోటీ తట్టుకోలేరు. పద్మశాలీ, కోమటి వారి షాపులు మూతపడుతున్నాయి.అక్కడి పనిచేయడానికి స్థానికులను పెట్టుకోరు. ఫ్యాన్సీ, చెప్పులు, స్టీల్.. ఇలా అన్నిట్లో వారే వస్తున్నారు.కర్ణాటక ఉడుపి హోటెళ్లున్నాయి. ఇక్కడ తమిళనాడు వారు ముగ్గురు వ్యాపారం చేస్తున్నారు. వారెవరితోనూ మాకు సమస్య లేదు.అమంగల్ పట్టణ పరిధిలో 230 షాపులు స్థానికులు నిర్వహిస్తుంటే, 12 మార్వాడీలు నిర్వహిస్తున్నారు. కానీ ఆమనగల్లు చుట్టుపక్కల తలకొండపల్లిలో ఆరు షాపులు, చిన్న గ్రామం గట్టి పిలకల్‌లో 4 షాపులు, సంద్రగనంలో 3 షాపులు, పడకల్‌లో 3 షాపులు, కేశంపేటలో 8 షాపులు మార్వాడీలు పెట్టారు. ఇవన్నీ 20 కి.మీ. పరిధిలోనే.ఈ ఆరోపణలతోనే తాము బంద్‌కు పిలుపునిచ్చామని ఆమనగల్లు వ్యాపారుల సంఘం తెలిపింది. కానీ అనూహ్యంగా రాష్ట్రవ్యాప్త మద్దతు రావడంతో వారు వెనక్కు తగ్గారు."మాకు ఎక్కడెక్కడి నుంచో అన్ని రంగాల వారూ ఫోన్లు చేసి మద్దతిచ్చారు. మీరు తగ్గొద్దు, మేం వచ్చి మద్దతిస్తాం అన్నారు. దీంతో ఇది రాజకీయ రంగు పులుముకుంది. నిజంగా అంతమంది ఆమనగల్లు వచ్చిన తరువాత ఏదైనా జరగకూడని ఘటన జరిగితే మా వ్యాపారులే నష్టపోతారు. అందుకే ప్రస్తుతానికి బంద్ వాయిదా వేశాం. కానీ మార్వాడీ వ్యాపారులపై మా పోరాటం కొనసాగుతుంది. ఇది హిందువులకు వ్యతిరేకం కాదు" అన్నారు తిరుపతయ్య. మార్వాడీ వ్యతిరేక ఆందోళనకారులు వెలిబుచ్చిన అభిప్రాయాల్లో ఒక విషయం ఉమ్మడిగా కనిపించింది. అది మార్వాడీలు పెద్ద నగరాలు, హోల్ సేల్ వ్యాపారాలు చేయడం కన్నా, చిన్న చిన్న పల్లెల్లో, రీటెయిల్ దుకాణాలు నడపడంపై చాలా మందికి అసంతృప్తి ఉందని తెలుస్తోంది.'హోల్‌సేల్ వ్యాపారాలు చేయవద్దనడం లేదు. కానీ రీటెయిల్ వ్యాపారాలు స్థానికులకు వదిలేయాలి. పల్లెటూరొచ్చి అక్కడ కూడా మేమే హిందీ మాట్లాడాలంటే ఎలా?" అంటూ ప్రశ్నించారు పిడమర్తి రవి."వీరి వల్ల తెలంగాణలో ఉత్పత్తి కులాలు దెబ్బతింటున్నాయి. వారు నాసిరకం సరకు అమ్ముతున్నారు. తెలంగాణలో స్వర్ణకారుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. తెలంగాణ వ్యాపారులు దుకాణాల కోసం లక్ష అడ్వాన్స్ ఇస్తే వీరు అదే చోట 5 లక్షలు ఇచ్చి ఇతరులకు దుకాణం దక్కనివ్వకుండా చేస్తున్నారు. ఈ ఆందోళన తెలంగాణ ప్రజల ఐక్యత కోసం. తెలంగాణవారు ఇతర రాష్ట్రాలకు ఉపాధికి వెళ్లినా, వ్యాపారాలకు వెళ్లినా అక్కడ సాంస్కృతిక పెత్తనం చేయడం లేదు. అక్కడి స్థానికులను కొట్టడం లేదు. ఆధిపత్యం చెలాయించడం లేదు. మాది ఒకటే డిమాండ్ ఇక్కడ వ్యాపారాలు చేసేవారు 80 శాతం స్థానికులకు ఉపాధి కల్పించాలి" అని చెప్పారు పగిడిపల్లి శాంసన్."మార్వాడీలు ఇక్కడ 250 ఏళ్లకు పైబడి ఉంటున్నారు. వారు ఇక్కడి రాజుల ఆహ్వానం మేరకు వచ్చారు. ఈ మధ్య గ్రామీణ ప్రాంతంలో మార్కెట్ కాస్త నెమ్మదించడం వల్ల, రియల్ రంగం దెబ్బతిని డబ్బు సర్క్యులేషన్ తగ్గింది. దానికి కారణం కొత్తగా వచ్చిన వ్యాపారులే అని, వీరి వల్ల తమ వ్యాపారం తగ్గిపోతోందని మార్వాడీలపై వ్యతిరేకత పెంచుకోవడం కనిపిస్తోంది. కానీ ఇలాంటి దారుణమైన భాషతో పాట రాయడం సరికాదు. వారితో ఏదైనా సమస్య ఉంటే కూర్చుని మాట్లాడవచ్చు. కానీ గోబ్యాక్ నినాదం సరికాదు" అని హైదరాబాద్‌కు చెందిన న్యాయవాది జయ్ సోలంకి అన్నారు. ఆయన ఓ మార్వాడీ."ఇక్కడి నుంచి ఎవర్నీ వెళ్లిపొమ్మనడం లేదు. కానీ స్థానికులకూ ఉపాధి ఇవ్వమంటున్నాం" అన్నారు శాంసన్.తామిక్కడ తెలంగాణను సొంతం చేసుకుని, ఈ నేలతో మమేకం అయ్యామంటున్నారు మార్వాడీలు."మా కుటుంబం ఇక్కడకు వచ్చి 90 ఏళ్లైంది. మా నానమ్మ, నాన్న ఇక్కడే పుట్టారు. నేను, నా కొడుకు ఇక్కడే పుట్టాం. మేం ఈ సమాజానికి ఎంతో కంట్రిబ్యూట్ చేశాం. కానీ ఇప్పుడు మమ్మల్ని భయపెడుతున్నారు. ఇది ప్రమాదకరంగా మారుతుంది. గోబ్యాక్ అని మొదటిసారి వింటున్నాను. మేం దీన్ని మా సొంత ప్రాంతంగా భావించాం. మేం ఎప్పుడైనా రాజస్థాన్ వెళ్తే అక్కడ మమ్మల్ని హైదరాబాదీలనే అంటారు. కానీ ఇక్కడి తెలంగాణవారు మమ్మల్ని కాదు అంటున్నారు. మరి మేం ఎవరం?" అన్నారు జయ్.వ్యాపార పరంగా కూడా మార్వాడీలపై చేసిన ఆరోపణలను మార్వాడీ వ్యాపారులు ఖండిస్తున్నారు.'ఎక్కడైనా వ్యాపారం చేయడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు. రాజస్థాన్‌లో నిర్మాణ రంగం నుంచి గుజరాత్‌లో వస్త్ర వ్యాపారం వరకూ తెలుగువారు, తెలంగాణవారు ఉన్నారు. ఇక్కడ మార్వాడీలు ఏళ్ల నుంచి ఉన్నారు. ఇక్కడి రెవెన్యూకి, జీడీపీకి మేం కంట్రిబ్యూట్ చేశాం. విదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నప్పుడు, మార్వాడీ పెట్టుబడులు ఎందుకు వద్దు? ఇక్కడి భాష, సంస్కృతి మాకు తెలుసు. కానీ కొందరు నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం సికింద్రాబాద్‌లో జరిగిన వ్యక్తిగత గొడవను మొత్తం వర్గానికి ఆపాదిస్తున్నారు" అని హైదరాబాద్ కిరాణ మర్చంట్స్ అసోసియేషన్ ఆనరరీ కార్యదర్శి, ఆల్ ట్రేడర్స్ అసోసియేషన్ కన్వీనర్ అవినాశ్ దేవ్డా అన్నారు."మేం ఈ రాష్ట్రవాసులుగా గర్విస్తాం. గుజరాత్, రాజస్థాన్‌లలో భూములు అమ్ముకుని ఇక్కడకు వచ్చి వ్యాపారం చేస్తున్నవారు ఉన్నారు. చాలా కష్టపడుతున్నారు. మేం కస్టమర్లతో బాగా మాట్లాడతామని నా తెలంగాణ స్నేహితులే నాకు చెప్పారు'' అని చెప్పారు అవినాశ్"మార్వాడీలకు చెందిన అనేక కంపెనీలలో తెలంగాణ వారు పెద్ద సంఖ్యలో ఉపాధి పొందుతున్నారు. ఇక్కడకు మా కుటుంబం వచ్చి 108 ఏళ్లవుతోంది. మూడో తరం మాది. రాజకీయాల్లో ఎదగడం కోసం కొందరు ఇలా చేస్తున్నారు" అన్నారు అవినాశ్తెలుగునాట మార్వాడీలు అనగానే ఒకే కులం వారు అనే అభిప్రాయం ఎక్కువ మందిలో కనిపిస్తుంది. ప్రస్తుత రాజస్థాన్‌లోని మార్వార్ ప్రాంతానికి చెందిన వారినే మార్వారీ లేదా మార్వాడీ అంటారు. జోధ్‌పుర్, జైసల్మేర్, బికనేర్, అజ్మీర్ వంటి నగరాలలో విస్తరించిన ప్రదేశం ఇది. వీరు మాట్లాడే భాషను మార్వాడీ అంటారు. అది స్థూలంగా రాజస్థానీ భాషల సముదాయంలోకి వస్తుంది.ఈ ప్రాంతంలో అనేక కులాల వారు ఉంటారు. ప్రధానంగా హిందు, జైన మతాల వారు ఉంటారు. థార్ ఎడారి ఉండే ప్రాంతం ఇదే. మార్వాడీ అనే పదం కూడా ఎడారి ప్రాంతంలో ఉండేవారు అనే అర్థం నుంచి వచ్చింది.హిందూ రాజుల కాలంతో పాటు, మొఘలులు, బ్రిటిష్ వారి హయాంలో కూడా వారు అప్పటి రాజులతో మంచి సంబంధాలు నెరపుతూ భారత్ వ్యాప్తంగా వ్యాపార రంగంలో బాగా విస్తరించినట్టు కొందరు చరిత్రకారులు రాశారు.ఆ నగరాలతో పాటు హైదరాబాద్‌లో కుతుబ్ షాహీల కాలంలోనే మార్వాడీ-గుజరాతీ వ్యాపారులు ఉన్నట్టు అనేకమంది చరిత్రకారులు చెబుతున్నారు. హైదరాబాద్‌లోని బేగం బజార్, సుల్తాన్ బజార్, మోండా మార్కెట్, గోషా మహల్ వంటి చోట్ల వీరు కనిపిస్తారు.బంగారం, బట్టల వ్యాపారాల్లో వారు ఎక్కువగా కనిపించినా, తినుబండారాలు, రెస్టారెంట్లు, ఎలక్ట్రికల్, పెయింట్, సిమెంట్, శానిటరీ వంటి షాపుల్లోనూ వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది.వలస వచ్చిన మార్వాడీలలో ఎక్కువ మంది వ్యాపారులే కనిపించినా, ఇతర వృత్తుల వారు కూడా ఉంటారు. సంప్రదాయ వ్యాపార కులాలైన బనియా వంటి వారే కాక ఇతర కులాలకు చెందిన మార్వాడీలు కూడా వ్యాపారాల్లో కనిపిస్తారు.2011 జనాభా లెక్కల ప్రకారం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 76,480 మంది మార్వారీ భాష మాట్లాడేవారు ఉన్నట్టు తెలుస్తోంది. దేశంలో మార్వారీలు దాదాపు 78 లక్షల మంది ఉండగా, వారిలో ఎక్కువ మంది రాజస్థాన్‌లోనే ఉంటారు. ఆ తరువాత అత్యధికంగా మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, ఆ తరువాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వారు ఉన్నారు. దేశవ్యాప్తంగా మాట్లాడేవారి సంఖ్య ప్రకారం, మార్వారీ భాష 20వ స్థానంలో ఉంటుంది.జాతీయ రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ రెండూ కూడా మార్వాడీలకు మద్దతుగా నిలిచాయి."మార్వాడీలు ఈ రాష్ట్రంలో భాగం. ఏళ్ల నుంచి ఉన్నారు. ఎవరూ వారిని ఇక్కడ నుంచి వెళ్లగొట్టే పరిస్థితి ఉండదు. దాన్ని కాంగ్రెస్ పార్టీ సమర్థించదు'' అని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.మార్వాడీలు సంపద సృష్టిస్తారు తప్ప ఎప్పుడూ దోచుకోలేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. మార్వాడీ గో బ్యాక్ నినాదం హిందూ సమాజాన్ని చీల్చే కుట్ర అని ఆరోపించారాయన. వారు వ్యాపారం చేసుకుంటే తప్పులేదని, వారు తెలంగాణ నుంచి ఎందుకు వెళ్లాలని ప్రశ్నించారు. రోహింజ్యాల గురించి, ముస్లిం వ్యాపారుల గురించి ఎవరూ ఎందుకు మాట్లాడరని ఆయన ప్రశ్నించారు"రోహింగ్యాల బాధ్యత ప్రభుత్వం, పోలీసులది. బంగ్లాదేశ్, బెంగాల్ దాటి వారు ఇక్కడ వరకూ వచ్చేదాకా ఎవరు చూశారు? ఎవరూ పాకిస్తాన్ వారిని, రోహింజ్యాలను స్వాగతించరు. మీ ప్రభుత్వమే ఉంది. వారిని పంపించేయండి" అన్నారు రవి.

# సెప్టెంబర్ 1 తర్వాత ఆరోగ్య సేవలు బంద్

హైదరాబాద్, ఆగస్టు 22, (న్యూస్ పల్స్)

పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలిచే ఆరోగ్యశ్రీ సేవలు త్వరలోనే నిలిచిపోనున్నాయి. ఈ నెలాఖరున అనగా ఆగష్టు 31 అర్థరాత్రి నుండి ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్రశ్రీ సేవలు నిలిపివేయబోతున్నారని సమాచారం. దీనికి కారణం ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడమే. జనవరిలో బకాయిల చెల్లింపు గురించి ప్రభుత్వం హామీ ఇచ్చినా.. అది మాత్రం అమల్లోకి రాలేదు. దీని వల్ల ఆస్పత్రులపై ఆర్థికభారం పడుతుందని.. అందుకే సమస్య పరిష్కారం కోసం ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయబోతున్నట్లు ప్రకటించారుసమాజంలో అతి ఖరీదైంది ఏంటంటే నాణ్యమైన వైద్యం పొందడం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, వసత కొరత కారణంగా చాలా మంది ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లడానికే మొగ్గు చూపుతారు. అక్కడకు వెళ్లామంటే ఆస్తులు అమ్ముకుని అప్పుల పాలు కావాల్సిన పరిస్థితి. ఈ సమస్యను పరిష్కరించడం కోసం ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. దీని ద్వారా పేదలు, మధ్య తరగతి ప్రజలకు ప్రైవేటు, కార్పొరేటు ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఇక కాంగ్రెస్ సర్కార్ ఆరోగ్రశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచిన సంగతి తెలిసిందే. మరి పేదవారి పాలిట సంజీవనిలా ఉపయోగపడే ఆరోగ్యశ్రీ సేవలు త్వరలోనే నిలిచిపోనున్నాయని సమాచారం. ఆ వివరాలు..పేదలకు ప్రైవేటు, కార్పొరేటు ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్యం అందించే ఆరోగ్యశ్రీ సేవలు బంద్ కానున్నాయి. ఈ నెల అనగా ఆగస్టు 31 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోనున్నాయి. ఇందుకు కారణం ఆరోగ్య శ్రీ బకాయిలు పేరుకుపోవడం. ప్రభుత్వం సకాలంలో ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడతో.. తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్(టీఏఎన్‌హెచ్‌ఏ) ఈ నిర్ణయం తీసుకుంది. బకాయిల పెండింగ్ అంశం గురించి గతంలోనే హెచ్చరికలు జారీ చేసినా.. ప్రభుత్వం వాటిని సీరియస్‌గా పట్టించుకోలేదు. దీంతో ఆగస్టు 31 నుంచి ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయాలని




నిర్ణయం తీసుకున్నారు. .రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఈ నెల 31 అర్థరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిలిచిపోనున్నాయి. ఆరోగ్యశ్రీతో పాటు జర్నలిస్టులు, ఉద్యోగుల హెల్త్ స్కీమ్స్‌కు కూడా ఈ నిలిపివేత వర్తించనుందని తెలుస్తోంది. ప్రభుత్వం సకాలంలో బకాయిలు చెల్లించకపోవడం వల్లనే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని టీఏఎన్‌హెచ్‌ఏ తెలిపింది. ఆస్పత్రులపై ఆర్థిక భారం పెరగడం కూడా ఈ నిర్ణయానికి ఒక కారణమని అంటున్నారు.గతంలోనే అనగా ఈ ఏడాది జనవరిలోనే ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేస్తామని హెచ్చరించింది. చర్చల అనంతరం దీన్ని కొనసాగించేందుకు ఆసుపత్రులు ప్రభుత్వానికి కొన్ని విజ్ఞప్తులు చేశాయి. ఆ సమయంలో రూ.1,300-1,400 కోట్ల బకాయిలను విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ, ఇప్పటి వరకు ఆ హామీని నెరవేర్చలేదు. అందుకే ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు టీఏఎన్‌హెచ్‌ఏ తెలిపింది. ఈమేరకు ఆరోగ్యశ్రీ సీఈవోకు టీఏఎన్‌హెచ్‌ఏ లేఖ రాసింది.ప్రభుత్వం పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడంతో.. చిన్న ఆసుపత్రులు మూతపడే పరిస్థితికి వచ్చాయని టీఏఎన్‌హెచ్‌ఏ అధ్యక్షుడు వడ్డిరాజు రాకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుతవం 4-5 నెలల్లో బకాయిలను చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ప్యాకేజీలను కూడా సవరిస్తామని తెలిపింది. కానీ ఆరు నెలలు గడిచినా వీటిని అమలు చేయలేదని తెలిపారు. అందుకే ఈ నిర్ణయం తీసుకోవాలసి వచ్చిందని తెలిపారు

## మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు నిరసన సెగ...

### బాలయ్య పల్లిలో గ్రామ పంచాయితీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను అడ్డుకున్న గ్రామస్తులు

కరీంనగర్

మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు నిరసన సెగ తగిలింది. గ్రామపంచాయతీ విషయంలో తిమ్మాపూర్ మండలం బాలయ్యపల్లి గ్రామస్తులు అడ్డుకున్నారు. తిమ్మాపూర్ మండలం బాలయ్యపల్లి సాహెబ్ పల్లి రెండు పల్లెలకు సంబంధించి నూతన గ్రామపంచాయతీ భవనం మంజూరు అయింది. బాలయ్య పల్లి గ్రామపంచాయతీ భవనాన్ని సాహెబ్ పల్లెలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజ చేయడం పట్ల బాలయ్యపల్లి గ్రామస్తులు ఆందోళనకు దిగారు. భూమి పూజ చేసి తిరిగి వెళుతున్న ఎమ్మెల్యే కారును అడ్డుకుని ఘేరావ్ చేశారు. గ్రామపంచాయతీ భవనాన్ని బాలయ్యపల్లి లో నిర్మించాలని డిమాండ్ చేశారు. బాలయ్యపల్లి గ్రామ పంచాయతీని బాలయ్యపల్లిలోనే నిర్మించాలని ప్లకార్డులు ప్రదర్శించారు. ప్లకార్డులు తో నిరసన,మా తెలిపి ఎమ్మెల్యే కారును అడ్డుకోవడంతో ఉద్రిక్తతకు దారి తీసింది. ఆగ్రహంతో పోలీసుల బందోబస్తు మధ్య ఎమ్మెల్యే అక్కడి నుంచి వెళ్ళిపోయారు.బాలయ్యపల్లి సాహేబ్ పల్లి రెండు గ్రామాల పంచాయతీ కార్యాలయం ఒక్కటే కావడంతో గొడవకు దారి తీసింది స్థానికులు తెలిపారు. గ్రామపంచాయతీ తమ పల్లెలో ఉండాలంటే తమ పల్లెలోనే ఉండాలని రెండు పల్లెల గ్రామస్తులు ఆందోళనకు దిగడం ఎమ్మెల్యేకు చిరాకు పుట్టించింది. బాలయ్యపల్లి లోనే గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నిర్మించాలని బాలయ్యపల్లి వాసులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు

# భారత్ కు అండగా చైనా

న్యూఢిల్లీ, ఆగస్టు 22,

భారతదేశంపై అమెరికా విధించిన 50% సుంకం విషయంలో చైనా భారతదేశానికి బహిరంగంగా మద్దతుగా నిలిచింది. ఇందుకు సంబంధించి చైనా తగిన సమాధానం ఇచ్చింది. అమెరికా సుంకాలపై భారతదేశంలోని చైనా రాయబారి జు ఫీహాంగ్ తీవ్రంగా స్పందించారు. "అమెరికా భారతదేశంపై 50% వరకు సుంకం విధించింది. ఇంకా ఎక్కువ సుంకాలు విధిస్తామని బెదిరించింది. చైనా దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. చైనా భారతదేశానికి అండగా నిలుస్తుంది" అని ఆయన అన్నారు. అమెరికాను బెదిరింపుదారుగా చైనా రాయబారి జు ఫీహాంగ్ అభివర్ణించారు. అమెరికా చాలా కాలంగా స్వేచ్ఛా వాణిజ్యాన్ని సద్వినియోగం చేసుకుంటోందని, కానీ ఇప్పుడు సుంకాలను బేరసారాల చిప్‌గా ఉపయోగిస్తోందని అన్నారు. అమెరికా భారతదేశంపై 50% వరకు సుంకాలను విధించిందని, ఈ చర్యను చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. మౌనంగా ఉంటే బెదిరింపులు పెరుగుతాయన్నారు. చైనా భారతదేశంతో దృఢంగా నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు. భారతదేశం కోసం చైనా మార్కెట్‌ను తెరవడంపై కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాలు ఒకరి మార్కెట్లలో వస్తువులను మార్పిడి చేసుకోవడం ద్వారా చాలా పురోగతి సాధించవచ్చని ఫీహాంగ్ అన్నారు. "చైనా మార్కెట్‌కు మరిన్ని భారతీయ వస్తువులు రావడాన్ని మేము స్వాగతిస్తాము. భారతదేశం ఐటీ, సాఫ్ట్‌వేర్, బయోమెడిసిన్ రంగంలో బలంగా ఉంది. అయితే చైనా ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధన రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతోంది. రెండు ప్రధాన మార్కెట్లు అనుసంధానిస్తే, మరింత ప్రభావం ఉంటుంది" అని ఆయన అన్నారు. భారతీయ కంపెనీలు చైనాలో పెట్టుబడులు పెట్టాలని చైనా కోరుకుంటుందని, దేశంలో చైనా కంపెనీలకు అనుకూలమైన వాతావరణం ఉండాలని ఆశిస్తున్నట్లు ఫీహాంగ్ అన్నారు. ఇటీవల, ఎంపిక చేసిన భారతీయ వస్తువుల దిగుమతిపై అమెరికా 50 శాతం భారీ సుంకాన్ని ప్రకటించింది. ఇందులో 25 శాతం పరస్పర సుంకం, రష్యన్ చమురు కొనుగోలుపై 25 శాతం సుంకం ఉన్నాయి. ముడి చమురు కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌తో యుద్ధంలో భారతదేశం రష్యాకు సహాయం చేస్తోందని అమెరికా విశ్వసిస్తుంది. ఈ సుంకాలు ఆగస్టు 27 నుండి అమల్లోకి వస్తాయి.

## కేటీఆర్ క్యారెక్టర్ లెనోడు

## కేటీఆర్ ఒక డ్రామా అర్టిస్టు జగ్గారెడ్డి

హైదరాబాద్ ఆగస్టు 22,

ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా మాజీ జస్టిస్ సుదర్శన్ రెడ్డి నీ ఇండియా కూటమి ప్రకటించింది. కేటీఆర్.. చిల్లర పార్టీ అని అంటున్నాడు. కేటీఆర్ కి చెప్పదలుచుకున్న. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ నీకు ఇప్పుడు చిల్లర పార్టీ అయ్యిందా అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. రాష్ట్రం ఇచ్చిన తర్వాత తెలంగాణ ఇచ్చాక..సోనియా గాంధీ ఇంటికి వెళ్లి కలిశారు కదా...అప్పుడు చిల్లర అనిపించలేదా..? అప్పుడు అనిపించనిది ..ఇప్పుడు ఎందుకు అనిపిస్తుంది . మీ కుటుంబం వెలిగిపోతుంది అంటే దానికి కారణం కాంగ్రెస్ కాదా..? కాంగ్రెస్ పై మాట్లాడిన కేటీఆర్ క్యారెక్టర్ లెనోడు. సోనియా గాంధీ వల్లనే తెలంగాణ వచ్చింది అని కేసీఆర్ సభలో చెప్పాడు.. ఆ మాట నువ్వు మర్చిపోయావా అని ప్రశ్నించారు. కాగ్రెస్ థర్డ్ క్లాస్ పార్టీ ఐతే.. మీ నాన్న ఆ పార్టీ నుండే కదా పాఠాలు నేర్చుకుంది. కాంగ్రెస్ థర్డ్ క్లాస్ ఐతే..మీ నాన్న కూడా థర్డ్ క్లాసే కదా..? థర్డ్ క్లాస్ నుండే కదా..నువ్వు రాజకీయ నాయకుడివి అయ్యింది. వందకోట్ల ప్రజలకు స్వతంత్రం తెచ్చిన కాంగ్రెస్ పార్టీని థర్డ్ క్లాస్ అనడానికి మనసు ఎట్లా వచ్చింది. కేటీఆర్.. కాంగ్రెస్ అంటే ఏందో కేసీఆర్ నీ అడిగి తెలుసుకో. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే .. మీ కుటుంబం వేల కోట్లు సంపాదించే అవకాశం రాకుండే. అమెరికా లో జీతం మీదనే బతికే వాడివి నువ్వు నీ కుటుంబం ఏం చేసి బతుకుతుండే నో మరి. సుదర్శన్ రెడ్డి నీ ఉప రాష్ట్రపతి అభ్యర్థి గా పెడితే.. తెలంగాణ బిడ్డగా ఆయనకు ఓటేయాల్సింది పోయి ఉల్టా కాంగ్రెస్ మీదనే ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. కేటీఆర్.. కేసీఆర్ వి అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట. కేటీఆర్.. పదేళ్లు మంత్రిగా ఉన్న రాజకీయ మెచ్యూరిటీ రాలేదు. అందుకే మాటకు దొర్లుతున్నాడు. కేటీఆర్..బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నాడు. కేటీఆర్..తాత..నానమ్మ బతికి ఉంటే..కేటీఆర్ ను పిలిచి తిట్టే వాడు..చెంప మీద కొట్టేవాళ్ళు. త్యాగాలకు కేటీఆర్ కి విలువ తెలియదు. వీళ్ళంతా డ్రామా ఆర్టిస్టులు. కేసీఆర్ 11 రోజులు దీక్ష చేయగలడా.? తిని దీక్ష చేసినా.. యాక్సెప్ట్ చేసే వాళ్ళు..అప్పుడు పరిస్థితి అది కేసీఆర్ దీక్ష అంత కాంగ్రెస్ డిజైన్. మా వాళ్ళ బాధ మా వాళ్ళది. జానారెడ్డి ముందుండి చేశారు. తెలంగాణ వచ్చి ప్రజలకు బెనిఫిట్ ఏమైందో తెలియదు . కానీ కేసీఆర్ కుటుంబానికి మాత్రం బెనిఫిట్ అయ్యింది . . కేటీఆర్ కి రాజకీయ మెచ్యూరిటీ లేదు. కేటీఆర్ తొందర పడి మాట్లాడి కిషన్ రెడ్డి కి అవకాశం ఇచ్చినట్టు అయ్యింది. సచివాలయం లో నేను చేసిన రివ్యూ చేశా.. దానిపై ఖీమా ఆరోపణలు చేస్తుంది. నేను ప్రతిపక్షం లో ఉన్నా.. అధికారంలో ఉన్నా మొగొన్నే. సచివాలయం లో దందా చేస్తే తప్పు కానీ.. ప్రజల కోసం సమీక్ష చేస్తే తప్పా. మళ్ళీ చేస్తా. మీ లెక్క కొడుకు..అల్లుడు.. బిడ్డ లు పంచుకున్నట్టు పంచుకున్నానా..? నిధులు తీసుకోవాలి కదా. గెలుపు ఓటమి కాదు.. నేను కూడా రాజకీయ నాయకున్నే కదా..? కిషన్ రెడ్డి మంచోడు.. సౌమ్యుడు . ప్రాబ్లం ఏంటంటే.. ఆయన కూడా స్క్రిప్ట్ లీడర్ అని అన్నారు. ప్రచారక్ రాసి ఇచ్చింది చదువుతారు. పొలిటికల్ స్పీచ్ లు ఇవ్వలేదు . యూరియా మీరు ఇవ్వకుండా .. మాట్లాడితే ఏం లాభం. కాంగ్రెస్ నీ బదనం చేయాలని ఎరువులను అడ్డం పెట్టుకుని బీజేపీ డ్రామా ఆడుతుంది.

# సూర్యాపేటకు మహర్ధశ

నల్గోండ, ఆగస్టు 22,

ఏ పట్టణానికి అయినా.. ఔటర్ రింగ్ రోడ్డు వస్తుందంటే ఆ ప్రాంతంలో నివాసులకు ఎంతో సంతోషం కలుగుతుంది. అంతే కాకుండా.. ఆ ప్రాంత ప్రజలతో పాటు.. చుట్టు పక్కల గ్రామాలకు కూడా ఆ రింగ్ రోడ్డు వల్ల ఎన్నో ఉపయోగాలు ఉంటాయి. రింగ్ రోడ్డును ఆనుకొని ఉన్న భూముల ధరలకు రెక్కలు వస్తాయి. అంతే కాకుండా.. రహదారుల సౌకర్యం పెరిగి, వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తాయి. ఇప్పటికే తెలంగాణలో హైదరాబాద్ చుట్టూ నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసిందే.. తాజాగా సూర్యాపేట చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే విధంగా అధికారులు ప్లాన్ సిద్ధం చేశారు. తెలంగాణలో సూర్యాపేట పట్టణ అభివృద్ధికి సరికొత్త అడుగులు పడుతున్నాయి. 2045 వరకు పట్టణ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని.. అధికారులు ఒక సమగ్రమైన మాస్టర్ ప్లాన్‌ను రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేశారు. ఇది సూర్యాపేట రూపురేఖలను సమూలంగా మార్చనుంది. గతంలో 1982 నాటి జనాభా ఆధారంగా రూపొందించిన పాత మాస్టర్ ప్లానే నేటికీ అమలవుతుండటంతో.. స్థానికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బఫర్, గ్రీన్ జోన్‌లలో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు లభించక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కొత్త ప్రణాళికతో పట్టణ జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఆదాయ వనరులు కూడా పెరుగుతాయని ఆశిస్తున్నారుమున్సిపల్ ప్లానింగ్ విభాగం రూపొందించిన ఈ మాస్టర్ ప్లాన్‌ను ప్రభుత్వం త్వరలోనే పరిశీలించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. రాబోయే 20 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకొని.. ఈ నూతన మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. గతంలో సూర్యాపేట పట్టణం 24 చదరపు మైళ్ల మేర విస్తరించి ఉండగా.. కొత్త ప్రణాళిక ప్రకారం ఇది 93.48 చదరపు మైళ్లకు విస్తరించనుంది. దాదాపు 950 కిలోమీటర్ల రోడ్లతో పట్టణం అభివృద్ధి చెందుతుంది. 2018లో మున్సిపాలిటీలో కలిసిన దురాజ్‌పల్లి, కుడకుడ, కుసుమవారిగూడెం, కుప్పిరెడ్డిగూడెం, రాయినిగూడెం వంటి ప్రాంతాలు కూడా ఈ కొత్త మాస్టర్ ప్లాన్ పరిధిలోకి వస్తాయి. ప్రస్తుతం పెరిగిన జనాభాతో పాటు.. రాబోయే 20 ఏళ్లలో పెరిగే అదనపు జనాభాను.. అలాగే ఆదాయ వనరులను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రణాళికను రూపొందించారు. రోడ్లు, పార్కులు, వీధి దీపాలు, రవాణా వ్యవస్థ, డంపింగ్ యార్డులు, తాగునీటి వసతులు, ప్రజల మరుగుదొడ్లు, విద్య, వాణిజ్య సంస్థలు, కూడళ్లు, ఐటీ కేంద్రాలు, వైద్య కళాశాల, పర్యాటకం, పచ్చని ప్రాంతాలు వంటి మౌలిక వసతులను కల్పించేందుకు ఈ మాస్టర్ ప్లాన్ తయారు చేశారు. సూర్యాపేటకు ఒక ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నిర్మించడానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించారు. ఖమ్మం బైపాస్ రోడ్డు నుంచి బుర్కపేట తండా, కొత్త కలెక్టరేట్, దురాజ్‌పల్లి, కుసుమవారిగూడెం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. ముసాయిదాకు ఆమోదం లభించాక.. ప్రజల సలహాలు, సూచనలు స్వీకరించి తుది రూపు ఇవ్వనున్నారు. ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంతో సూర్యాపేట చుట్టుపక్కల ప్రాంతాలకు అభివృద్ధి వేగం పుంజుకుంటుంది. రహదారుల సౌకర్యం పెరిగి, వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తాయి. దీంతో ఆ ప్రాంతాల్లోని భూముల ధరలకు రెక్కలు వచ్చి.. స్థానికులకు ఆర్థికంగా మేలు జరుగనుంది. ప్రస్తుతం సూర్యాపేట పట్టణంలోని కొత్త వ్యవసాయ మార్కెట్ రోడ్డు, శాంతినగర్, శబరినగర్, కొత్త బస్టాండ్ ఎదురు భాగం వంటి ప్రాంతాలు పారిశ్రామిక జోన్‌లో ఉన్నాయి. వీటితో పాటు సద్దుల చెరువు పక్కన ఉన్న కాలనీలు బఫర్ జోన్‌లో ఉండటంతో.. ఇక్కడ నిర్మాణాలకు మున్సిపాలిటీ అనుమతులు ఇచ్చేది కాదు. దీంతో చాలామంది అనుమతులు లేకుండానే ఇళ్లను నిర్మించుకుంటున్నారు. దీనివల్ల మున్సిపాలిటీ ఏటా దాదాపు రూ. 100 కోట్లకు పైగా ఆదాయాన్ని కోల్పోతోంది. అయితే.. నూతన మాస్టర్ ప్లాన్ ప్రకారం.. ఈ ప్రాంతాలన్నీ నివాసిత జోన్లుగా మారనున్నాయి. ఎస్పీ ఆఫీస్ సమీపంలో ప్రజల అవసరాల కోసం కొత్త ప్రతిపాదనలు చేశారు. దీనివల్ల ఈ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు సులభంగా లభించడంతో పాటు, మున్సిపాలిటీకి ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. మొత్తంగా.. ఈ కొత్త మాస్టర్ ప్లాన్ సూర్యాపేటను ఒక ఆధునిక, సుందరమైన పట్టణంగా తీర్చిదిద్ది.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. ఇదిలా ఉండగా.. ఇటీవల సూర్యాపేట మీదుగా రెండు రైల్వే లైన్లకు ఆమోదం తెలిపింది రైల్వే శాఖ. ఒకటి శంషాబాద్ నుంచి విశాఖపట్నం వరకు ఉండగా.. ఇది సూర్యాపేట మీదుగా వెళ్లనుంది. మరొకటి.. డోర్నకల్ నుంచి గద్వాల రైల్వే లైన్ నిర్మాణానికి కూడా అనుమతి లభించింది. వీటి నిర్మాణాలు కూడా పూర్తయితే.. సూర్యాపేట జిల్లా సమగ్రంగా అభివృద్ధి దిశలో దూసుకుపోనుంది.

# ఇంజనీరింగ్ కాలేజీల క్వాలిటీ ఆధారంగానే ఫీజులు...

హైదరాబాద్, ఆగస్టు 22,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు పాత ఫీజులే బీ టెక్ కాలేజీల్లో అమలులో ఉంటాయని కౌన్సెలింగ్ నిర్వహించారు. చాలా మంది విద్యార్థులు కూడా ఆయా కాలేజీల్లో జాయిన్ అయ్యారు. దీంతో గత సంవత్సరం ఎలాంటి ఫీజులు వసూలు చేశారో.. ప్రస్తుతం కూడా అవే ఫీజులు వసూలు చేశారు. ఆ ఫీజులకే విద్యార్థులు అడ్మిషన్లు కూడా తీసుకున్నారు. అయితే ఎప్పటి నుంచో ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు ఫీజులు పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి. తాజాగా.. వీటిపై స్పందించిన రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం ఇంజనీరింగ్, ఇతర వృత్తి విద్యా కళాశాలల్లో ఫీజుల పెంపుపై ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఫీజుల పెరుగుదల కేవలం యాజమాన్యాల డిమాండ్ ఆధారంగా కాకుండా.. ఆయా కళాశాలల్లో అందుబాటులో ఉన్న విద్య నాణ్యత, ప్రమాణాలను బట్టి మాత్రమే నిర్ణయించబడుతుందని పేర్కొంది. దీనికి సంబంధించి ప్రభుత్వం కొత్త నిబంధనలను జారీ చేసింది. ఇప్పటికే ప్రవేశాలు, తరగతులు ప్రారంభమైన నేపథ్యంలో ఈ కొత్త విధానం ప్రాధాన్యతను సంతరించుకుంది. విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతోనే ఈ మార్పులు తీసుకొచ్చినట్లు ప్రభుత్వం పేర్కొంది. కొత్త ఉత్తర్వుల ప్రకారం, ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజులను నిర్ణయించే ముందు అనేక అంశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది. విద్యార్థుల హాజరుశాతం, ఫేషియల్ రికగ్నిషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు, పరిశోధనల వైపు విద్యార్థులను ప్రోత్సహించడం వంటివి ఇందులో ఉన్నాయి. అలాగే.. కళాశాలలు ఇస్తున్న విద్య నాణ్యత, విద్యార్థులకు లభించే ప్లేస్‌మెంట్ అవకాశాలు, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ర్యాంకింగ్‌లు, ప్రభుత్వ నిబంధనల అమలును కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని.. ఒక సమగ్రమైన నివేదిక ఆధారంగానే ఫీజుల పెంపుపై నిర్ణయం ఉంటుంది. ఈ విధానం వల్ల నాణ్యమైన విద్యను అందించే కళాశాలలు అధిక ఫీజులు వసూలు చేయడానికి అవకాశం లభిస్తుంది. అదే సమయంలో.. తక్కువ ప్రమాణాలతో నడుస్తున్న కళాశాలలకు ఫీజుల పెంపు ఆశించినంతగా ఉండకపోవచ్చు. ఇది ఇంజనీరింగ్ విద్యలో ప్రమాణాలను పెంచుతుందని ప్రభుత్వం భావిస్తోంది. విద్యార్థులు ఇకపై కేవలం ఫీజుల ఆధారంగా కాకుండా.. కళాశాల నాణ్యతను బట్టి ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ మార్పుల వల్ల తెలంగాణలో ఇంజనీరింగ్ విద్య మరింత పారదర్శకంగా, జవాబుదారీగా మారుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు కళాశాలల ఎంపికలో ఈ కొత్త నిబంధనలను దృష్టిలో ఉంచుకోవాల్సి ఉంటుంది. ఏటా లక్షల్లో విద్యార్థులు బీటెక్ పూర్తి చేసుకొని బయటకు వస్తున్నారు. క్యాంపస్ ప్లేస్ మెంట్స్ అనేవి కొంత మందికి మాత్రమే వస్తున్నాయి. రాని వాళ్లు బయట మార్కెట్లో ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నారు. చదివిన చదువుకు సంబంధం లేకుండా ఉద్యోగాలు చేసే వారు ఇప్పటికే చాలా మంది ఉండగా.. కొత్తగా వచ్చే వారితో ఆ సంఖ్య పెరుగుతోంది. దీనికి గల కారణం విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్, నాణ్యమైన విద్య లేకపోవడమే. దీనిలో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా విద్యార్థులకు మంచి ఎడ్యుకేషన్ లభిస్తుందనేది ప్రభుత్వ భావన.

==============

# ఆందోళనకు సిద్ధమవుతున్న ఉద్యోగ సంఘాలు

హైదరాబాద్, ఆగస్టు 22,

పదవీ విరమణ జరిగి రెండేళ్లయినా రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కూడా రావడం లేదు. పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదు.. చివరికి హెల్త్ స్కీమ్ కూడా సక్రమంగా అమలు చేయడం లేదంటున్నారు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు. తమవి గొంతెమ్మ కోరికలేం కాదంటున్నారు. హామీల అమలుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతోనే జంగ్ సైరన్ మోగించారు ప్రభుత్వ ఉద్యోగులు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఉద్యమ బాట పట్టాయి. హామీల అమలు కోసం కార్యాచరణ ప్రకటించాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించలేదని సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతిచ్చామని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కూడా తమ సమస్యలకు పరిష్కారం లభించడం లేదని ఉద్యోగులు వాపోయారు. పదవీ విరమణ చేసిన వారికి సర్దుబాటు బిల్లులు ఇవ్వకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పెన్షనర్లు . హెల్త్ స్కీమ్ కూడా సక్రమంగా అమలు కావడం లేదంటూ ఉద్యోగులు ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీలు వేస్తామని చెప్పి టైమ్ పాస్ చేస్తోందని మండిపడ్డారు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నేతలు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం చేయక తప్పని పరిస్థితి ఏర్పడిందంటున్నారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో పాత పెన్షన్ సాధన సదస్సు నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 8 నుంచి రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రలు చేపడతామని తెలిపారు. అక్టోబర్ 12న చలో హైదరాబాద్ నిర్వహిస్తామని ఉద్యోగుల జేఏసీ ప్రకటించింది. పెండింగ్‌లో ఉన్న 5 డీఏలు చెల్లించాలని, నెలకు 700 కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ అమలు, పీఆర్సీ అమలు, జీఓ 317 బాధితులకు న్యాయం చేయడంతో పాటు నాం ఉద్యోగుల వేతన సమస్య పరిష్కారించాలంటూ తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ జంగ్ సైరన్ మోగించింది. ఇటు ఏపీ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించింది. 12వ వేతన సంఘం (పీఆర్సీ) కమిషన్ చైర్మన్‌ను వెంటనే నియమించాలని, మధ్యంతర భృతి (ఐఆర్) తక్షణమే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న 3 డీఏల్లో 2 వెంటనే ఇవ్వాలని పలు ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వానికి విన్నవించారు. అదేవిధంగా 11వ పీఆర్సీ, డీఏ బకాయిలను కూడా చెల్లించాలని కోరారు. ఏ ఉద్యోగికి ఎంత బకాయి ఉందో పే-స్లిప్పుల్లో పేర్కొనాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఆర్థికేతర, ఆర్థిక సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల ఆర్థికపరమైన అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని, ఆర్థికేతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని సీఎస్ ఉద్యోగ సంఘాలకు హామీ ఇచ్చారు. హామీల అమలు కోసం తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఉద్యమ బాట పడితే.. ఏపీ ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి వినతులతో సరిపెట్టారు.

=================

# ఊరంతా చెత్త.. చెత్త

మెదక్, ఆగస్టు 22,

అసలే వర్షాకాలం... ఆపై దోమలు ఈగలు ఎక్కువ.. నిరంతరం పరిశుభ్రంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం తమ సొంతమం టూ అధికారులు నిత్యం చెబుతున్న మాట.. ఈ మాటను నిజం చేసేలా ప్రజలు జీవన మనుగడ తో ముందుకు సాగాలని చెబుతున్నప్పటికీ మల్లాపూర్ గ్రామంలో మాత్రం అపరిశుభ్రతకు కేరాఫ్ గా నిలుస్తుంది. ట్రా క్టర్ బాగు చేసేందుకు నిధులు లేక బాగు చే యలేకగ్రామంలో గత 15 రోజుల నుంచి చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోయింది. స్పందించాల్సిన అధికార యంత్రం నెలకొన్న సమస్యను పరిష్కరించడంలో విఫలమైంది. నిధు లు లేవు.. డబ్బులు ఎన్ని బయట నుంచి తీ సుకువచ్చి బాగు చేస్తామంటూ పంచాయతీ కార్యదర్శి సైతం ఆవేదన వ్యక్తం చేసే రోజులు వచ్చేశాయి. ప్రజాపాలన అంటూ ప్రభుత్వం గంభీరమైన మాటలు చెబుతున్నప్పటికీ వా స్తవ రూపంలో గ్రామాల్లో తీవ్ర ఇబ్బందుల్లో నెట్టుకొస్తున్నాయని చెప్పడంలో కోయిలకొండ మండలం మల్లాపూర్ గ్రామంమే ఉదాహరణ. గత 15 రోజుల నుంచి వర్షాలు కూడా అధికంగా ఉన్నాయి... ఆపైగా గ్రామంలో చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోయింది. గత ప్ర భుత్వము ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ చే యాలని ట్రాక్టర్ తో పాటు గ్రామ పారిశుధ్య కార్మికులను సైతం ఏర్పాటు చేసింది. ఈ ఫ్యాక్టరీ నిరంతరం జరగాలని ప్రతిరోజు ట్రా క్టర్ ద్వారా చెత్త సేకరణ జరగాలని ఆ విధా నం కొనసాగుతున్నప్పటికీ గ్రామపంచాయతీలకు నిధులు లేకపోవడంతో ట్రాక్టర్లకు జ్వ రం వస్తే చూపించే వారే దిక్కు లేకుండా పో యింది. అధికారులు సైతం చేతులెత్తేసి తాము ఏం చేయలేమని చెప్పడం మరొక ప్ర త్యేక విశేషం. ఉన్నత అధికారులు స్పందించి ప్రత్యేకంగా నిధులు సరఫరా చేయడంతో పాటు సమస్యను పరిష్కరించాలని మల్లాపూర్ గ్రామస్తులు విన్నవించుకుంటున్నారు..

చుట్టూ ముట్టు తున్న సీజన్ వ్యాధులు..

అసలే వర్షాకాలం కావడంతో కంప చెట్ల తో పాటు ఎక్కడపడితే అక్కడ మురుగునీరు కూడా ఎక్కువగా నిలిచే అవకాశాలు ఉంటున్నాయి. ఎప్పటికప్పుడు డ్రైనేజీలతోపాటు చిత్త సేకరణ సేకరిస్తూ పరిశుభ్రతకు అడుగులు వేయించవలసిన అధికారులు తాము ఏమిచేయలేమంటూ చేతులు ఎత్తిస్తే ప్రజలు ఏమైపోయినా పర్వాలేదా అనే సాంకేతాన్ని సూచిస్తుంది. డెంగీ, మలేరియా, టైఫాయిడ్, తో పాటు వివిధ రోగాల బారిన ప్రజలు పడుతున్నప్పటికీ అధికారులు చెత్త సేకరణకు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా అధికార యంత్రం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ట్రాక్టర్ బాగు చేసేందుకు నిధులు లే వు. ఎన్ని డబ్బులు అన్ని బయటనుంచి తీసుకురావాలి. తీసుకువచ్చినప్పటికీ డ బ్బులు రావడం లేదు. గ్రామంలో ఎవరైనా ముందుకు వస్తే బాగు చేస్తామని చెప్పినప్పటికీ ఎవరు ముందుకు రావ డం లేదు. దీంతో గత 12 రోజులుగా చెత్త సేకరణ చేయడం లేదు. ఎంపీటీవో కి కూడా సమాచారం అందించాను.

# భారీగా పెరుగుతున్న టమోటా

హైదరాబాద్ ఆగస్టు 22,

టమోటా ధరలు మరోసారి పైచూపు చూస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో టమోటా ధర విపరీతంగా పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. కొద్ది రోజుల క్రితం కిలో రూ.20 నుంచి 30 వరకు ఉండగా.. ఇప్పుడు హోల్‌సేల్ మార్కెట్‌లో రూ.60 నుంచి 70కి అమ్ముడవుతోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలకు నష్టం వాటిల్లడంతో సప్లై తగ్గి ఈ ఆకస్మిక ధర పెరుగుదలకు కారణమైనట్లు తెలుస్తోంది. మార్కెట్‌కు వచ్చే టమోటాల పరిమాణం సాధారణ ఇన్‌ఫ్లోలో సగం కంటే తక్కువగా ఉందని.. దీని వల్ల కొరత ఏర్పడి ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. వర్షాలు కొనసాగి సప్లై సమస్యలు పరిష్కారం కాకపోతే.. రాబోయే రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని రిటైలర్లు హెచ్చరిస్తున్నారు. పెరుగుతున్న ఖర్చులు ఇప్పటికే గృహ బడ్జెట్‌లను దెబ్బతీస్తున్నాయి. అనేక కుటుంబాలు రోజువారీ ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయి. ముఖ్యంగా పేద, మిడిల్ క్లాస్ వర్గాలు.. పెరుగుతున్న కూరగాయల ధరలతో మరింత వర్రీ అవుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు టమోటా సరఫరాలో జాప్యం కూడా సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేసిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని టమోటాలు విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాల్లో కిలోకు రూ.50?60 వరకు అమ్ముడవుతుండగా.. ఇతర జిల్లాల్లో ధర రూ.35 నుంచి 45 మధ్య ఉంది.

## కోళ్ల ఫామ్ లో భారీ కొండ చిలువ?

## భయభ్రాంతుల్లో కోళ్ల వ్యాపారి

భద్రాద్రిచుంచుపల్లి మండలం గౌతంపూర్ కాలనీలో రాజు అనే వ్యక్తి నివాసము ఉండే కోళ్ల ఫారం లో 13 అడుగుల భారీ కొండచిలువ కోళ్లను తినేసింది. కోళ్ల ఫామ్ యజమాని రాజు ఒక్కసారిగా కొండ సిలువను చూసి భయ భ్రాంతులకు గురై వెంటనే స్నేక్ క్యాచర్ మహేష్ కి సమాచారం అందించాడు సమాచారం అందుకున్న స్నేక్ క్యాచర్ మహేష్ హుటాహుటిన గౌతంపూర్ కి వెళ్లి కోళ్ల ఫామ్ లో ఉన్న 13 అడుగుల కొండచిలువను చాకచక్యంగా పట్టుకోవడం జరిగింది. దీంతో అక్కడున్న కాలనీవాసులు స్నేక్ క్యాచర్ మహేష్ ను అభినందించారు. తరువాత కొండచిలువను రేగళ్ల అడవిలోకి వదిలేసిన స్నేక్ క్యాచర్ మహేష్. చిన్నపిల్లలు ఎక్కువగా ఉండే గౌతమ్ పూర్ కాలనీలో కొండచిలువ రావడంతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురవయ్యారు.

## కాళేశ్వరం కమిషన్ నివేదికపై మధ్యంతర ఉత్తర్వులు లేవు హైకోర్టు

హైదరాబాద్కేసీఆర్, హరీష్లకు తెలంగాణ హైకోర్టు షాక్ ఇచ్చింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక రద్దు చేయాలని దాఖలు చేసిన పిటిషన్పై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం అవసరం లేదని స్పష్టం చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది

## చేవెళ్లలో బీజేపీ చీఫ్ రామచంద్రరావు పర్యటన

చేవెళ్ల ఖానాపూర్ గ్రామంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్ రాంచందర్ రావు శుక్రవారం పర్యటించారు. ఉదయం పత్తి పొలంలో రైతులతో ముఖముఖిగా మాట్లాడుతూ పొలంలో విత్తనాలు, యూరియా ఎటువంటి మందులు వాడుతున్నారు, ఎకరానికి ఎకరానికి ఎంత ఖర్చు వస్తుంది, ఎంత లాభం వస్తుంది తెలుసుకున్నారు.

## మైదుకూరులో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

మైదుకూరు

మైదుకూరులో పద్మ విభూషణ్ మెగాస్టార్ డాక్టర్ కొణిదల చిరంజీవి 70వ జన్మదిన సందర్భంగా మైదుకూరుశ్రీ కృష్ణదేవర రాయల కూడాలి లో జన్మదిన వేడుకలు అట్టహాసంగా



చేశారు. మైదుకూరు నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షులు గోశెట్టి రామ గోవిందు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. జనసేన సీనియర్ నాయకులు గోశెట్టి చిలుంగారి కృష్ణమూర్తి, దండు, శ్రావణ్ మేకల విశ్వేశ్వరయ్య, ఇతర మెగా అభిమానుల పర్యవేక్షణలో పార్టీలకతీతంగా విచ్చేసిన పుర ప్రముఖులు సమక్షంలో కార్యక్రమం జరిగింది. రాబోయే జన్మదినం గల మెగాస్టార్ చిరంజీవి భారతరత్న రావాలని మెగా అభిమానులు కోరుకుంటున్నారన్నారం

## మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రి నీ ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్...

మైదుకూరు

మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రి స్థానిక శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రికి అవుట్ పోస్ట్, డయాలసిస్ సెంటర్, పోస్టుమార్టం ఏర్పాటుకు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ స్థలాన్ని పరిశీలించారు. ఆస్పత్రి మౌలిక సదుపాయాలను సమకూర్చేందుకు డాక్టర్లను ఎమ్మెల్యే నివేదిక ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల పనితీరు చాలా బాగా ఉందని ఎమ్మెల్యే పుట్టా ప్రశంసించారు..ఆస్పత్రిలో ఎక్రే మిషన్ కంప్యూటర్లు, రక్త పరీక్ష లేపను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి బాబు ,మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర, మిల్లుశీను, అన్నవరం సుధాకర్ రెడ్డి, తుపాకుల రమణ, బండి అమర్నాథ్ ,రేనాటి తదితరులు పాల్గొన్నారు...

## హాస్టళ్లలో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు

భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లాలో వరుసగా ఫుడ్ పాయిజన్ మరియు కలుషిత నీరుతో విద్యార్థులు అస్వస్థకు గురైన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. మొగుళ్ళపల్లి మండలం కోర్కిశాల కస్తూర్భాగాంధీ బాలికల హాస్టల్ లో ఫుడ్ పాయిజాన్ జరిగింది. 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు విద్యార్థినీలు వాంతులు వీరేచనాలు చేసుకున్నారు. నిన్న రాత్రి నుండి ఆరుగురు విద్యార్థినిలు ఈరోజు ఉదయం నుండి మరో నలుగురికి ఫుడ్ ఫాయిజన్ జరగడంతో విద్యార్థినిలకు కస్తూర్బా గాంధీ పాఠశాలలోనే వైద్య చికిత్స అందిస్తున్నారు విద్యార్థుల పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు వైద్యులు,

ఇదే క్రమంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ గాంధీనగర్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో కలుషిత నీరు తాగి 11మంది విద్యార్థులు అస్వస్థత గురి అయ్యారు. వారిని హుటాహుటిన జిల్లా కేంద్రంలోని వంద పడకల హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నరు వైద్యులు. జిల్లాలో వరుసగా ఫుడ్ పాయిజన్ సంఘటనలు చోటు చోటు చేసుకున్నడంతో పిల్లల తండ్రులందులు ఆందోళనకు గురవుతున్నారు.

==================================

# అపర భగీరథుడు ఏపీ సీఎం చంద్రబాబు...

## హంద్రీ-నీవా జిలాలతో కుప్పం సస్యశ్యామలం

### 30న కుప్పంలో కృష్ణా జలాలకు హారతినివ్వనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు

### ఎన్నికల హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

### చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



చిత్తూరు (ఢిల్లీ)

రాయలసీమ ప్రాంతంలోని ప్రతి ఆయికట్టుకు నీరందించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి.., అన్నదాతలను ఆదుకోవడమే లక్ష్యంగా .. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అపర భగీరథుడిలా అహర్నిశలు శ్రమిస్తున్నారని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కొనియాడారు. కుప్పం నియోజకవర్గాన్ని హంద్రీ-నీవా జిలాలతో సస్యశ్యామలం చేయడమే తన సంకల్పంగా భావించి, ముందుకు సాగుతుండడం ఏపీ సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.పార్లమెంట్ సమావేశాలకు హాజరై.., దేశరాజధాని ఢిల్లీలో ఉన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఈ నెల 30న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో కృష్ణా జలాలకు హారతి పట్టనున్న నేపథ్యంలో...., సీఎం చంద్రబాబు కృషిని.., పాలనా దక్షతను శుక్రవారం ఓ ప్రకటనలో కొనియాడారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చిత్తూరు పార్లమెంటు పరిధిలోని కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు చేరుకోవడం పై హర్షం వ్యక్తం చేశారు. దీనికి కారణమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., ఆయన నిత్య శ్రామికుడనీ.., ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గొప్ప పరిపాలనాదక్షుడంటూ ప్రశంసించారు. అంతేకాకుండా ఇటు అధికారులు..,అటు కూటమి నాయకులు, కార్యకర్తలకు సీఎం స్ఫూర్తిగా నిలవడం అభినందనీయమన్నారు.వైసిపి ప్రభుత్వం హయాంలో ఆగిపోయిన హంద్రీ-నీవా ప్రాజెక్టు పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరుగులు తీయించిందన్నారు. సీఎం చంద్రబాబు, జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ.., నిర్ణీత గడువులోగా హంద్రీ-నీవా ప్రాజెక్టు పనులను పూర్తి చేశారని తెలిపారు. 530 కోట్ల వ్యయంతో 265 కిలోమీటర్ల కాల్వ విస్తరణ, అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేసి, కృష్ణా జలాలు కుప్పానికి చేరుకునేందుకు శ్రమించిన అధికారులను ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అభినందించారు.

# ఎన్.డి.ఎ. ప్రభుత్వం తొలగించిన అర్హులైన విభిన్న ప్రతిభావంతుల పెన్షన్లు వెంటనే పునరుద్ధరించాలి...

## సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ డిమాండ్.

బ్రహ్మం గారి మఠం

మండలం కేంద్రమైన బ్రహ్మంగారి మఠంలోని, సిపిఎం మండల కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ , బ్రహ్మంగారిమఠం మండల సిపిఎం కార్యదర్శి జి.సునీల్ కుమార్ సంయుక్తంగా శుక్రవారం ఉదయం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని టీడీపీ,జనసేన,బిజెపి సంకీర్ణ ఎన్డీఏ ప్రభుత్వం అర్హులైన, విభిన్న ప్రతిభావంతులైన వికలాంగుల పెన్షన్లు తగ్గించాలని వివిధ జిల్లాల అధికారులకు ఆదేశాలు ఇవ్వడం ప్రజావిరుద్ధ చర్య అని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల, శ్రామికులు మరియు అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పని చేస్తామని ఒకవైపు నమ్మ పలుకుతూ వాస్తవంగా ఆచరణలో సంపన్నులు మరియు కార్పొరేట్ల, ఇండస్ట్రీల అధిపతుల ప్రయోజనాల కోసం క్విట్ ప్రోకో అంతర్గత పాలసీని అమలు చేస్తోందని విమర్శించారు. వికలాంగుల పెన్షన్లుకు కోత విధించడం క్రూరమైన చర్య అని దానిని తక్షణం ఉపసంహరించుకోవాలన్నారు. విభిన్న ప్రతిభావంతుల పెన్షన్లు ఎవరి దయాదాక్షిన్యాలతో వచ్చినవి కావని, పోరాటాల, ఉద్యమల కృషితో విభిన్న ప్రతిభావంతులైన వికలాంగులు సంపాదించుకున్న కనీస హక్కులు అని తెలిపారు. ఈ హక్కులు ప్రజా ఉద్యమాలు, ప్రజాస్వామ్య పోరాటాల ఫలితంగా అందబడ్డాయి అని గుర్తు చేశారు. పెన్షన్లను తగ్గించడం ద్వారా ప్రభుత్వం వికలాంగుల్లో అత్యధికమైన అణగారిన వర్గాలపై, నేరుగా దాడి చేస్తోందని ఆరోపించింది. ఇది వారిని ఇంకా అధిక పేదరికంలోకి నెట్టడం, చిన్న చూపు చూపడమని పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం "సామాజిక న్యాయం", "అవసరమైన వారికి మద్దతు" అనే మాటలతో వచ్చిందని, ఒకటిన్నర ఏడాది పూర్తి కాకముందే ప్రభుత్వం నిజమైన ప్రజా వ్యతిరేక ఎజెండా బయటపడిందని విమర్శించారు. పేదల సబ్సిడీలను తగ్గిస్తూ, కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ లాబీలు, కార్పొరేట్ మిత్రులకు రాయితీలు అందించడం. పన్నుల మినహాయింపులు, పెద్ద పారిశ్రామికవేత్తలకు ఉచిత సదుపాయాలు ఇవ్వడం "ఆర్థిక నియంత్రణ" పేరిట పేదలపై చేస్తున్న కుట్రపూరిత దాడిగా పేర్కొన్నారు. ఇది కేవలం సంక్షేమ సమస్య కాదని, పేద, మధ్యతరగతి ప్రజలపై భారాలు వేసి పన్నుల రూపంలో తీసుకుని, ధనవంతులకు ఇవ్వాలన్న నెయోలిబరల్ పాలసీలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పిల్లల చదువు, వైద్యం ఖర్చులు తీవ్రంగా ప్రతి పేద మధ్యతరగతి కుటుంబాలలో పెరిగిపోవడంతో, కార్మికులు, రైతులు, మహిళలు, యువత ఇప్పుడు నలిగిపోతున్నారని వివరించారు. ప్రభుత్వం తక్షణమే పెన్షన్లను బేశరత్తుగా పునరుద్ధరించాలి, పెంచిన పర్సంటేజీ వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. పేద, దిగువ మధ్యతరగతి అన్ని వర్గాలకు న్యాయం కల్పించాలని డిమాండ్ చేశారు.విభిన్న ప్రతిభావంతులైన వికలాంగుల హక్కుల కోసం పోరాడుతున్న సంస్థలతో కలిసి సిపిఎం పోరాటం చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కొలువుతీరి ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలోని ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బుడ్డెనబోయిన హరి, యర్రంపల్లి అజయ్, లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు




# వైటీపీఎస్ నిర్వాసితులకు ఉద్యోగ నియామకపత్రాలు అందించిన మంత్రి కోమటిరెడ్డి

యాదాద్రియాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదని నాడు అబద్ధపు ప్రచారం చేశారు. గతంలో స్వయంగా నేను సబ్ స్టేషన్ వెళ్లి లాగ్ బుక్ లు చెక్ చేస్తే 12 గంటలు మాత్రమే ఇస్తున్నాం అని అన్నారు..కానీ 24 గంటలు అని గత ప్రభుత్వం ప్రచారం చేసుకుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పుడు 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తున్నాం.. వరి ధాన్యం ఉత్పత్తి లో తెలంగాణ నంబర్ వన్ గా నిలిచింది. ఈ థర్మల్ ప్రాజెక్ట్ లో తాతల కాలం నుండి వచ్చిన భూమిని త్యాగం చేసిన వారు వున్నారు..వారి త్యాగాన్ని వెలకట్టలేం. ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. ఆ ప్రాంతంలో మెరుగైన రోడ్లు వేసుకోబోతున్నాం..ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నల్గొండలో నిర్మిస్తున్నాం..ఈ ప్రాంతంలో కూడా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం ను కోరుతున్ననని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మేము ఇస్తున్న ఉద్యోగ నియామక పత్రాలపై దుష్ప్రచారం చేస్తున్నారు. మీరు ఉద్యోగాలు ఇచ్చి,నియామక పత్రాలు ఇస్తామంటే మేము ఏమైనా అడ్డుకున్నామా..? మీరు ఇవ్వలేదు కాబట్టి..సిఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి ప్రత్యేక చొరవతో నేడు ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చుకుంటున్నాం. ఇప్పుడు ఉద్యోగం పొందిన వారు 10 నుండి 5గంటల వరకు జాబ్ లాగా ఉండకూడదు. భవిష్యత్ లో పొల్యూషన్ ను ఎదుర్కొనేలా ఇన్నోవేటివ్ గా ఆలోచించాలి..టెక్నాలజీ ఎంత పెరిగిన మానవ మేధస్సు అవసరం ఉన్నదని అన్నారు.

## శాయంపేటలో ఘనంగా పనుల జాతర కార్యక్రమం

జయశంకర్ భూపాలపల్లి.

తెలంగాణ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోంది. అందులో భాగంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియోజకవర్గంలోని శాయంపేట మండలంలో జరిగిన పనుల జాతరలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలోని యంజేపీ(బాలురు) పాఠశాలలో నరేగా నిధులు రూ.20 లక్షలతో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. ఎమ్మెల్యేకు పత్తిపాక గ్రామానికి చెందిన యంజేపీ స్కూల్ విద్యార్థి జగన్(8వ తరగతి) తాను తయారుచేసిన హ్యాండ్ క్రాఫ్ట్ ను ఎమ్మెల్యే కు అందజేశాడు. అనంతరం గ్రామ



పంచాయతీ ఆవరణలో స్వచ్ఛ భారత్ మిషన్ నిధులు రూ.3 లక్షలతో కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పల్లెల సమగ్రాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ గ్రామాలను నిర్వీర్యం చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు నిధులు కేటాయించకుండా వివక్ష చూపించడంతో చాలా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, అధికారులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

## నిరాశ్రయులకు చపాతీలు పంపిణీ.......

బ్రహ్మంగారిమఠం

మైదుకూరు పరిధిలో బస్టాండు ఆలయాల వద్ద ఆకలితో అలమటిస్తున్న వృద్ధులు నిరాశ్రయులు, బాటసారులకు నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం రాత్రి 50 చపాతీలు ,వాటర్ బాటిల్స్ అందించి వారి ఆకలి తీర్చడం జరిగింది. కార్యక్రమానికి దాత. మైదుకూరు కు చెందిన సాయికుమార్ శ్రీమతి సంధ్యారాణి కుమారుడు పిండి జెశ్విన్ పుట్టినరోజు సందర్భంగా సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో కె. కొండారెడ్డి, వి.ఉపేంద్ర కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో మల్లిబాబుకు అస్వస్థత ఆసుపత్రికి తరలింపు

పెద్దాపురం శనివారం నాడు జరిగనున్న సీఎం చంద్రబాబు పెద్దాపురం పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు అస్వస్థత గురయ్యారు. సామర్లకోట బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తుండగా అయన కళ్ళు తిరిగిపోకపోయారు. సామర్లకోట రెవిన్యూ సిబ్బంది హుటాహుటిన ఆర్డీవో మల్లిబాబును సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సామర్లకోట హాస్పటల్లో ఆర్డిఓ మల్లి బాబుకు చికిత్స అందిస్తున్నారు.

## అమన్గల్ లో బంద్

రంగారెడ్డి

మార్వాడీస్ గో బ్యాక్ అంట ఓయూ జేఏసీ బంద్ పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బందు పాటించారు.

మార్వాడిస్ ఇక్కడ వ్యాపారం వ్యాపారం పేరుతొ నాసిరకం వస్తువులు ప్రజలకు అంటగడుతూతో ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారని, తమ పొట్ట కొడుతున్నారు అంటూ తమపై దాడులు చేస్తూ పబ్బం కడుపుకుంటున్నారని ఆరోపించారు. ఆమనగల్ మండల కేంద్రంలో ఓయూ స్వచ్ఛందంగా దుకాణాలు వ్యాపార సంస్థలు మూసి ఉంచి బందు నిర్వహించారు. ఈ సందర్భంగా

జేఏసీ నేతలు మాట్లాడుతూ మార్వాడీల తెలంగాణ వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడి వ్యాపారస్తుల తీరుతో తెలంగాణ వ్యాపారులు ఆర్థికంగా చితికి పోతున్నారని ఇక్కడి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని అంటున్నారు... తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఆధారపడి వ్యాపారం చేసుకుంటున్న మార్వాడీలు తెలంగాణ ప్రజలపై దాడులకు దిగేందుకు సైతం సాహసించడం దుర్మార్గమని హెచ్చరించారు. ప్రజలకు నాసిరకం వస్తువులు అమ్ముతున్నారని నిరసనగా స్వచ్ఛందనీ గా బంధులో వ్యాపారస్తులు పేర్కొన్నారు...

==================================

# అభివృద్ధి పనులను జాతరలా ప్రారంభించన కలెక్టర్





ఏటూర్ నాగారం/ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22 (భారత శక్తి) : వివిధ రకాల అభివృద్ధి పనులను చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని శుక్రవారం ఏటూరు నాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీలో పనులను జాతరలా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి ఘనంగా ప్రారంబించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకానికి ( ఎంజీఎంఆర్ఈజీఎస్) సంబంధించి మొత్తం 266 పనులు చేపట్టబడి ఉన్నాయని, వాటిని గ్రామ ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి కార్మికుడు రోజుకు రూ. 307 లబ్ధి పొందే అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీలో రైతులకు క్యాటిల్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన, ఇంకుడు గుంతల నిర్మాణం, నీటి సంరక్షణ కార్యక్రమాల ను ప్రారంభించారు. అదేవిధంగా, వ్యక్తిగత పనుల కింద పౌల్ట్రీ షెడ్లు, నాడెపు కంపోస్ట్ పిట్లు, అజోల్ల పెంపకం, ల్యాండ్ డెవలప్మెంట్, హార్టికల్చర్ ప్లాంటేషన్, టాయిలెట్ నిర్మాణాలు మొదలైన కార్యక్రమాలు చేపట్టాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో ప్రతి కుటుంబానికి చెందిన సభ్యులు జాబ్ కార్డు వినియోగించుకొని ఉపాధి హామీ పథకం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. కొత్తగా ఎవరికైనా పనులు కావలసిన సందర్భంలో, సంబంధిత అధికారులు అవసరమైన సహాయం అందిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో అత్యుత్తమంగా పనిచేసిన కార్మికులు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకానికి సేవలందించిన వారు, పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొన్న దివ్యాంగులు తదితరులకు కలెక్టర్ శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ శ్రీనివాస్, ఎం పి ఓ, ఏ పి ఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పై దౌర్జన్యం చూపిస్తున్న సిపిఐఎంఎల్ న్యూ డ్రమ్ముకొసి రాజు.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 22 : రైతు సాయినాథ్ పటేల్ విలేకరులతో మాట్లాడుతూ గురువారం ఏదైతే నేను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాజు ను బహిరంగంగా బైంసాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు గవర్నమెంట్ ల్యాండ్ పట్టాల్యాండు నిరూపించు లేదా నేను నిరూపిస్తాను అని చెప్పాను అన్నట్టుగానే ఈరోజు భైంసా వెళ్లడం జరిగింది 12 గంటల నుంచి మూడు గంటల వరకు నేను అక్కడే ఉన్నాను కానీ అతను రాలేదు పట్టా క్యాన్సిల్ చేయండి నిషేధిత జాబితాలో పెట్టండి ఇది చెప్పేముందు ప్లాట్ల భూమి అని చెప్తున్నావ్ భూమి ఎప్పుడు కొన్నారు. ఎవరు కొన్నారు ఎంత డబ్బులు ఇచ్చారు 2016 నుంచి 2025 వరకు ప్రతి అధికారిని కలిసాం ప్రతి కలెక్టర్ గారిని కలిశావు ప్రతి తహసిల్దార్ ఆర్డీవోని కలిసావు ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో ఎక్కడైనా ఈ ల్యాండ్ రికార్డ్స్ ఉంటే అధికారులు ఇప్పటివరకు పట్టా క్యాన్సల్ చేయకుండా ఎట్లుంటారు ఇంత దిగజారి రాజకీయం చేయకు హైకోర్టులో కూడా పిటిషన్ లో ఏముందో ఒకసారి చదువు 20 30 మందిని వెనుకేసుకొని న్యూ డెమోక్రసీ పార్టీని అడ్డం పెట్టుకొని ఏదో చేసే ముందు దాన్ని పూర్తిగా పరిశీలించి తప్పు ఒప్పు అని చేయాలా తొమ్మిది సంవత్సరాల నుంచి ఇదే పనిగా చేస్తూ వస్తున్నావు అని ఒక సాధారణ రైతు మీద పార్టీలను అడ్డం పెట్టుకొని దౌర్జన్యానికి (బ్లాక్ మెయిల్) దిగజారడం రైతు మానసిక లోనవుతున్నానని. ఆవేదనతో రైతు సాయినాథ్ పటేల్ విలేకరులతో తెలిపారు.

# మణుగూరులో మొదలైన పనుల జాతర

## -పౌల్ట్రీ షెడ్ నిర్మాణం కోసం శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం,

## -హాజరైన కలెక్టర్ జితేష్ వి పాటిల్



మణుగూరు,ఆగస్టు 22 (భారతశక్తి): మండల పరిధిలోని దమ్మక్కపేట పంచాయితీలో పనుల జాతర అట్టహాసంగా జరిగాయి. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రెండు



ముఖ్యమైన అభివృద్ధి పనులకు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపనలు చేశారు. మొదటిగా దమ్మకపేట గ్రామపంచాయితీ పరిధిలో పౌల్ట్రీ షెడ్ నిర్మాణం, తోగూడెం గ్రామపంచాయితీ పరిధిలో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ కు ఎమ్మెల్యే పాయం భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పనుల జాతర ను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక అన్నారు. గ్రామీణాభివృద్ధిని వేగవంతం చేయడం, ఉపాధి హామీ పథకం పనులను మరింత చురుకుగా అమలు చేయడం దీని ప్రధాన లక్ష్యమన్నారు.

గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు నిర్మించడం జరుగుతుందన్నారు. మట్టిరోడ్లు, పశుగ్రాస పంటల అభివృద్ధి, వ్యవసాయానికి అనుకూలమైన చెరువులు, వాగులు, రోడ్లు, పౌల్ట్రీ షెడ్లు, కమ్యూనిటీ భవనాలు, శానిటరీ కాంప్లెక్స్ లాంటి పనులు చేయడం జరుతుందన్నారు. ఇది ఒక పండుగ వాతావరణంలో నిర్వహించబడుతుందని, ప్రజలు ప్రత్యక్షంగా పాల్గొని తమ గ్రామ అభివృద్ధి పనులు ప్రారంభిస్తారని, అందువల్ల దీన్ని "పనుల జాతర"గా పిలుస్తారని తెలిపారు. ఈ జాతర ద్వారా ప్రతి గ్రామం అభివృద్ధి కేంద్రంగా మారడమే కాకుండా, ఉపాధి సృష్టి, సామాజిక ఐక్యత, ప్రజల భాగస్వామ్యం పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల అభివృద్ధి అధికారి తేళ్ళూరి శ్రీనివాసరావు, ఎంపిఓ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ నరేష్, రెవెన్యూ సిబ్బంది, గ్రామపంచాయితీ సెక్రటరీ లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవా సెంటర్‌లో జోరుగా సాగిన ఆన్లైన్ బెట్టింగ్ వ్యాపారానికి చెక్ పెట్టి 8 మంది ముఠా రిమాండ్

## -సుమారుగా కోటిన్నర విలువ గల ఆస్తుల స్వాధీనం.

## -నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల.





భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 22 :నిర్మల్ జిల్లా భైంసా మీ సేవా సెంటర్‌లో జోరుగా సాగిన ఆన్లైన్ బెట్టింగ్ వ్యాపారానికి చెక్ పెట్టి 8 మంది ముఠా రిమాండ్ కు తరలించారు. ఎస్పి డాక్టర్ జానకి షర్మిల విలేకరుల సమావేశంలో కెసుకు సంబంధించిన వివరాలను ముఖ్య కార్యాలయంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత ఏడాది కాలంగా భైంసా పట్టణంలోని ఓవైసీ నగర్ ప్రాంతంలో ఆన్లైన్ బెట్టింగ్ జోరుగా నిర్వహిస్తున్న ఇది వరకే ఈ కేసులో 8 మంది సహా నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామన్నారు. వారి యొక్క వివరాలు:

1. పులివెల్లి మణికంత, నిర్మల్
2. చలమంతుల శివ చారి,నిర్మల్
3. రెహమాన్, భైంసా
4. లక్కాల నరేష్ ,నిర్మల్
5. కారేగం ప్రణయ్,నిర్మల్
6. చేని కళ్యాణ్,నిర్మల్
7. సయ్యద్ ఇర్ఫాన్, భైంసా
8. చిక్కాల వెంకటేష్,నిర్మల్

ముఠా సభ్యుని నిర్మల్ పోలీసులు పట్టుకోవడం జరిగింది. భైంసా పట్టణానికి చెందిన సయ్యద్ ఆజమ్. ఇతను మీ సేవ సర్వీస్ సెంటర్ నిర్వహిస్తాడు. ఇతను %ూశ్రీశ్రీ జూఖఅఅవశ్రీ.షశీఎ% అనే బెట్టింగ్ ద్వారా ఈ కార్యకలాపాల్ని నిర్వహిస్తాడు. దీనికి సంబంధించి బాధితుల వద్ద బ్యాంక్ ఖాతాలు తీసుకొని, వారి ఇంటర్నెట్ బ్యాంకింగ్ యాక్సిస్ కూడా తీసుకొని, వాళ్ల ట్రాన్జక్షన్స్ అన్ని కూడా ఇతని అధీనంలో పెట్టుకుని వారికి నెలకు కొంత డబ్బులు ఇస్తాను అని ఒప్పందం కుదుర్చుకుంటాడు. ఇలా బెట్టింగ్ లో వచ్చిన డబ్బులను వేరే అకౌంట్ లో వేస్తూ ఉంటాడు. దానికి సంబంధించిన ఇన్కమ్ టాక్స్ ప్రూఫ్ ల కోసం ఫేక్ సర్టిఫికెట్స్ ని క్రియేట్ చేస్తూ ఉంటాడు. ఇన్కమ్ సర్టిఫికెట్స్ ని ఐటీ రిటర్న్ ఫేక్ గా క్రియేట్ చేసి ఈయన దగ్గరనే ట్రాన్సాక్షన్స్ రైట్స్ మొత్తం పెట్టుకుంటాడు. ఇలా వాళ్లకి నెలకి ఎంతో కొంత ఇస్తూ ఉంటాడు. ఇలా ఈయన ద్వారా కొంతమంది మోసపోతారు లక్షల్లో డబ్బులు ఇవ్వకుండా వాళ్ళని ఇబ్బంది పెడుతూ ఉంటాడు. మరియు డబ్బులు ఇవ్వకుండా బెదిరిస్తాడు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించడం జరిగింది. ఇది వరకే ఈ కేసులో ఎనిమిది మందిని రిమాండ్ కు తరలించడం జరిగింది. ఇంకా లోతుగా అధ్యయనం చేసి ఇందులో ఇంకెవరు ఉన్నారు, వారిని కూడా త్వరగా పట్టుకోవాలనే లక్ష్యంతో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు ఏఎస్పి భైంసా అవినాష్ కుమార్. నేతృత్వంలో ప్రత్యేక బృందం ఏర్పాటైంది. ఇందులో ప్రధాన నిందితుడు బైంసా పట్టణానికి చెందిన ఇర్ఫాన్ కాగా, సయ్యద్ ఆజమ్ కూడా సహనిందితునిగా ఉన్నాడు. ఈ బృందం ఓవైసీ నగర్ ప్రార్థన మందిర సమీపంలో టౌన్ సిఐ గోపీనాథ్ తో కూడిన పోలీస్ బృందం గురువారం రాత్రి మెరుపు దాడి చేసి బెట్టింగ్ నిర్వాహకుణ్ణి అదుపులోకి తీసుకున్నారు.

నిందితుని నుండి స్వాధీన పరుచుకున్న వస్తువులు:

1) 16.3 లక్షల రూపాయల నగదు

2) 384.38 గ్రాముల బంగారు ఆభరణాలు(లక్క మరియు దారం తో పాటు కలిపి)

3) 55 గ్రాముల,24 క్యారెట్లు గల మూడు బంగారు బిస్కెట్ బిల్లలు

4) ఆస్తికి సంబంధించి 21 దస్తావేజులు

5) మూడు మొబైల్ ఫోన్లు (ఇందులో ఒకటి పని చేయని ఎమ్.ఐ ఫోన్)

6) ఒక లక్ష రూపాయల విలువ చేసే రోల్ గోల్డ్ వస్తువు

7) ఎనిమిది ఏటీఎం కార్డులు

8) నిందితుని వద్ద ఉన్న బాధితుల యొక్క పాన్ మరియు ఆధార్ కార్డులు

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

జూదం, బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ఇలాంటి నేరాలకు పాల్పడితే ఎవరినీ వదలబోమని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల. హెచ్చరించారు. ప్రజలు కూడా ఇలాంటి ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాలకు లోబడకుండా జాగ్రత్త వహించాలని, ఎక్కడైనా ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్టు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసు ను ఛేదించడంలో చాకచక్యంగా పాల్గొన్న భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, భైంసా ఇన్స్పెక్టర్ గోపీనాథ్, కానిస్టేబుల్స్ జె.జయవంత్ రావు, ప్రమోద్, మాణిక్ రావ్,బాలాజీ, క్రాంతి లను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ప్రశంసించారు.

# చాపాడు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్.పి

మైదుకూరు కడప జిల్లా మైదుకూరు రూరల్ పరిధిలోని చాపాడు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి సమస్య అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదు దారులకు న్యాయం చేయాలని ఎస్.ఐ చిన్న పెద్దయ్య ను ఆదేశించారు. ఉమెన్ హెల్ప్ డెస్క్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను త్వరగా డిస్పోజ్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఏసీబీ వలలో చిక్కిన ఆదిలాబాద్ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ సంయుక్త సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస రెడ్డి.






భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 22 : సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్ రెడ్డి, డాక్యుమెంట్ రైటర్ ముద్దాసిర్ గిఫ్ట్ డిడ్ కోసం బాధితుడి నుండి రూ.5 వేలు లంచం డిమాండ్ చేశారు. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో, అధికారులు శుక్రవారం వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. పూర్తి వివరాలను అధికారుల త్వరలో వెల్లడించనున్నారు. ఫిర్యాదుదారుని భార్య పేరుమీద గల గృహాన్ని బహుమతి డీడ్ క్రింద రిజిస్ట్రేషన్ చేసేందుకు అధికారిక సహాయం చేస్తానని ?5,000/- లంచం తీసుకుంటూ ఆదిలాబాద్ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ సంయుక్త సబ్జజిస్ట్రార్ శ్రీనివాస రెడ్డి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం కోరినపుడు ప్రజలు వెంటనే తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ( ఏసీబీ)ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

ఎవరైనా లంచాలు అడిగితే.

టోల్ ఫ్రీ నెంబర్: 1064

వాట్సప్ నెంబర్ 9440446106

ఎక్స్ ట్విటర్ %Telangana ACB
(Twitter): @TelanganaACB
acb.telangana.gov.in

గమనిక: ఫిర్యాదుదారుల / బాధితుల వివరాలను గోప్యంగా ఉంచబడుతాయి. అని అన్నారు.

# బిల్లులపై గవర్నర్ లు నిర్ణయాలు తీసుకోనకపోతే .. మేం చేతులు ముడుచుకోవాలా?

కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ ఆగస్టు 22

రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు విధులను నిర్వర్తించడానికి నిరాకరిస్తే, లేదా అసెంబ్లీ లు ఆమోదించిన బిల్లులపై గవర్నర్ లు నిర్ణయా లు తీసుకోనకపోతే రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన న్యాయస్థానాల చేతులు కట్టివేయవచ్చా అ ని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కేంద్ర ప్రభుత్వం తరుపున హాజరైన సొలిసిట ర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలను వినిపిస్తూ, కొంతమంది గవర్నర్లు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులపై నిర్ణయం తీసుకోని పక్షంలోరాష్ట్రాలు న్యాయపరమైన పరిష్కారానికి బదులు, రాజకీయ పరిష్కారాన్ని అన్వేషించాల్సి ఉంటుందని సూచించారు. ఆ వాదన ఆలకించిన తర్వత చీఫ్ జస్టిస్ గవాయ్ ఆధ్వర్యంలోని రాజ్యాంగ ధ ర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగ ధ ర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్ నాథ్, పిఎస్ నరహింహ, ఎఎస్ చందూర్కర్ ఉన్నారు. అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను, గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించేందుకు కాలపరిమితి విధించవచ్చా అన్న ప్రశ్నపై రాష్ట్రపతి సందించిన 14 ప్రశ్నలను ఈ ఐదుగురు జడ్జీలతో కూడిన ధ ర్మాసనం విచారిస్తున్నది. ఏదైనా తప్పు జరిగితే, దానికి ఓ పరిష్కారం కనుగొనాలికదా అన్నిధర్మాసనం పేర్కొంది. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ఎలాంటి కారణంలేకుండా తమ విధులను నిర్వర్తించక పోతే, రాజ్యాంగం నిర్దేశించిన న్యాయస్థా నం చేతులు కట్టివేస్తారా అని సిజెఐ గవాయ్ తుషార్ మెహతాను ప్రశ్నించారు. అన్ని సమస్యలకూ కోర్టు గుమ్మం ఎక్కడం పరిష్కారం కాదని, అన్ని సమస్యలనూ కోర్టులు పరిష్కరించలేవని మెహతా అన్నారు. ప్రజాస్వామ్యంలో చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టంచేశారు. గవర్నర్ తగిన సమయంలో చర్య తీసుకోని పక్షంలో, బాధిత రాష్ట్రం ఆ అంశంపై కోర్టును ఆశ్రయిస్తే, అటువంచి నిష్క్రియాత్మకతపై న్యాయస్థానం సమీక్షించకుండా నిషేధించడం ఎంతవరకూ సబబు, మీ పరిష్కారం ఏమిటో చెప్పండి అని జస్టిస్ సూర్య కాంత్ మెహతాను నిలదీశారు. సొలిసిటర్ జనరల్ మాట్లాడుతూ, కొంత పట్టు విడుపులు ఉండాలన్నారు. గవర్నర్ బిల్లును ఆమోదించని పక్షంలో వెంటనే ముఖ్యమంత్రులు కోర్టులను ఆశ్రయించడం పరిష్కారం కాదు. గవర్నర్ ను కలిసి చర్చించవచ్చు. ప్రధాని, రాష్ట్రపతిని కలిసిన సందర్భాలు ఉన్నాయి.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన




సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 22 :సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీలో న్యూ ల్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య ముఖ్యఅతిథిగా హాజరై పరిశ్రమ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఉద్దేశంతో న్యూ లాండ్ ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయం అన్నారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి 350 మందికి అద్దాలు పంపిణీ చేయడం గొప్ప విషయం అన్నారు. ప్రజారోగ్యానికి పెద్ద పీట వేసిన ఫౌండేషన్ను కొనియాడారు. నగరానికి చెందిన హోలీ స్టిక్ వైద్య బృందం శిబిరంలో పాల్గొని రోగులకు వైద్య సేవలను అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ను అధికారులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మేనేజర్ మధుసూదన్ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్లు అడ్రైన్రోస్, వైద్య బృందం సిబ్బంది రోగులు పాల్గొన్నారు.

## అప్పగించిన పనులను సమర్థవంతంగా చేయాలి: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగష్టు22: పోలీస్ అధికారులకు అప్పగించిన పనులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సింగ్ తెలియజేశారు. హెడ్ కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్ స్పెక్టర్లు పదోన్నతి పొందిన రమేష్, కుమార్ స్వామి శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్ర చిహ్నాలు అలంకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజల నమ్మకానికి తగ్గట్లుగా పనిచేసి ప్రజల అభిమానాన్ని పొందాలని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి. సి. ఆర్. బి ఏసీపీ డేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేజీబీవీల్లో నాణ్యమైన విద్య బోధనకు చర్యలు జిల్లా కలెక్టర్.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 22: నిర్మల్ గ్రామీణ మండలం అనంతపెట్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్రూమ్, వంటగది, డైనింగ్హాల్ను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యుత్, తాగునీరు, బాత్రూం వంటి సదుపాయాలు సక్రమంగా వినియోగంలో ఉన్నాయా అనే అంశాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ప్రభుత్వ కేజీబీవీల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు. సమస్యలేవైనా వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించేలా పాఠశాల ప్రాంగణంలో బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్బాల్ మైదానాల కోసం ల్యాండ్ లెవెలింగ్ పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ డీఈఓ పరమేశ్వర్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, తాహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, కేజీబీవీ ప్రత్యేక అధికారి శ్రీలత, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషోత్సవాలకు ప్రత్యేక ఆహ్వానితునిగా ప్రముఖ కవి, పత్రికారచయిత చౌదూరి కి ఆహ్వానం



హైదరాబాద్, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 22:తెలుగు భాష సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ "సేవ" ఆధ్వర్యంలో, రాష్ట్ర సృజనాత్మక మరియు సంస్కృతి సమితి సౌజన్యంతో, తెలుగు రచయితల సంఘాల సహకారంతో ఈనెల 29, 30, 31 తేదీల్లో నెల్లూరు రేబాల లక్ష్మి నరసారెడ్డి పుర మందిరం (టౌను హాలు) లో నెల్లూరీయులు, భారత పూర్వ ఉప రాష్ట్రపతి, బహుముఖ ప్రజ్ఞాశాలి మాన్యశ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ప్రారంభం కానున్న "తెలుగు భాషా ఉత్సవాలు" లో "ప్రత్యేక ఆహ్వానితులు" గా పాల్గొనవలసిందిగా..న్యూ నాగోలు ప్రాంతానికి చెందిన ప్రముఖ కవి, పండితుడు, పత్రికా రచయిత, సాహిత్య, సామాజిక, ఆధ్యాత్మిక విశ్లేషకుడు, విమర్శకుడు, భాషావేత్త, బహుగ్రంథకర్త, చౌదూరి కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు, "సాహిత్య కళా విభూషణ", స్వర్ణ నంది పురస్కార గ్రహీత చౌదూరి నరసింహారావు కు తెలుగు భాష సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ "సేవ" వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల సుబ్బరాయుడు వాట్సాప్ ద్వారా ఆహ్వానాన్ని పంపారు. సుబ్బారాయుడు తమ ఆహ్వానంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు విశ్వవ్యాప్తంగా ఉన్న తెలుగు భాషాభిమానులు, భాషా సాహితీవేత్తలు, కేంద్ర, రాష్ట్ర ప్రజా ప్రతినిధులు, తెలుగు సంఘాల ప్రతినిధులు, సినీ ప్రముఖులు, కవులు, రచయితలు పాల్గొనే ఈ ఉత్సవాలలో తెలుగు భాషా, సాహిత్యం, సంస్కృతి ఇలా అనేక అంశాలపై సదస్సులు సమ్మేళనాలు జరుగుతాయన్నారు. ఇంతటి మహోన్నత ఉత్సవాల్లో "ప్రత్యేక ఆహ్వానితులు" గా పాల్గొనాలని స్వాగతం పలుకుతూ తెలుగు భాషా సాహిత్య రంగాల పట్ల మీకున్న అభిరుచిని, గత నలభై ఏళ్లుగా కవిత్వ రచనలో మీరు కొనసాగిస్తున్న తెలుగు భాషా సేవలను గుర్తించి, మిమ్ములను సముచితంగా సత్కరించ దలచామని సుబ్బ నాయుడు చౌదూరి ని తమ ఆహ్వాన లేఖలో కోరారు. ఆహ్వానాన్ని అందుకున్న చౌదూరి నరసింహారావు మాట్లాడుతూ తనను ఉత్సవాలకు ప్రత్యేక ఆహ్వానితుని గా ఆహ్వానించి గౌరవిస్తున్న కంచర్ల సుబ్బ నాయుడు కు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ ఉత్సవాల్లో తప్పనిసరిగా పాల్గొని, వెలుగు జిలుగులను ప్రసరించే తెలుగు భాష సౌందర్యాన్ని చక్కని కవితా పఠనం తో తెలియజేస్తానని చెప్పారు.

## పోడు భూముల సమస్యను పరిష్కరించి హక్కు పత్రాలు ఇవ్వాలని అటవీ శాఖ కార్యాలయం ఎదుట అక్కాపూర్ గ్రామస్తులు ధర్నా



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 22: మాచారెడ్డి మండలం లోని అటవీ శాఖ కార్యాలయం ఎదుట అక్కాపూర్ గ్రామస్తులు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతూ అక్కాపూర్ లో పంట భూములను ధ్వంసం చేసిన అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలనిఅలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చి, అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. మాచారెడ్డి మండలం అక్కాపూర్ గ్రామంలో సర్వే నంబర్ 22లో డెబ్భై ఎకరాలను 70 ఏళ్లగా సాగు చేస్తూ జీవనోపాధిని పొందుతున్నారన్నారు. ఇట్టి భూములలో బోర్ వేసి, చదును చేసి, ఒడ్లు పోసి, విధ్యుత్ స్థంబాలు వేసి పంటసాగుచేసుకుంటుంటే అట్టి భూములను అటవి అధికారులు బోల్ బావుల్లో రాళ్లు వేసి, పంటలు ధ్వంసం చేయడం సిగ్గుచేయట అన్నారు. స్థానిక అటవీశాఖ బీట్ ఆఫీసర్ స్వప్న పోలీస్ అధికారి అయినా తన భర్త రమేష్ గౌడ్ ప్రొద్భలంతో రెచ్చిపోయి అమాయకులైన రైతులపై దౌర్జన్యం చేయడం, డబ్బులు డిమాండ్ చేయడ చేస్తున్నారని, అంతేకాకుండా అక్రమంగా 40 మందిపై నిజామాబాద్ కోర్టులో కామారెడ్డి కోర్టులో అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. తమ పుస్తెల అమ్ముకొని, అప్పు సప్పు చేసి తమ పట్ట భూములను సాగు చేసుకుని బ్రతుకుతున్న బక్క జీవులపై అటవీ శాఖ అధికారులు జలుబు చేయడం మానుకోవాలని ఆయన అన్నారు. అటవీ శాఖ అధికారుల ఆగడాలు మానకపోతే ప్రజా ప్రతిఘటన తప్పదనీ ఆయన హెచ్చరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పోడుగులకు పట్టాలు ఇస్తానని శఠగోపం పెట్టిందని దాని స్థానంలో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చి పోడు రైతులకు పంగనామాలు పెడుతున్నారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మాచారెడ్డి మండలం అక్కాపూర్ గ్రామ లబ్ధిదారుల మూడు మూల సమస్యల పరిష్కరించాలని, కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నెలకొన్న పోడు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఆర్ రమేష్, ఏ ప్రకాష్ ,ఎస్ కిషోర్, మరియు మండల నాయకులు గోపాల్, వెంకన్న, మురళి, మధు, స్థానిక బాధిత రైతులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా వృద్ధి సాధించాలని అధికారులకు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్‌లి దిశా నిర్దేశం



వైయస్సార్ కడప జిల్లా, ఆగస్టు22(భారత శక్తి): స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలను చేరుకునేందుకు, జిల్లా వృద్ధి రేటు 15 శాతానికి పెంచేందుకు అధికారులు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ హాలులో స్వర్ణాంధ్ర విజన్-2047 లో బాగంగా వివిధ శాఖలు నిర్దేశించిన లక్ష్యాల పై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో అన్ని రంగాల్లోనూ వృద్ధి రేటు 15 శాతం సాధించేందుకు లక్ష్యం మేరకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా ఉద్యాన, వ్యవసాయ, పరిశ్రమలు రంగాల్లో పురోగతి సాధించాలన్నారు . జిల్లాలో ఉత్పాదకతను పెంచేందుకు వివిధ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు.స్వర్ణాంధ్ర ఆన్లైన్ పోర్టల్ లో వివిధ శాఖల నమోదు చేసిన లక్ష్యాలను శాఖల వారిగా పరిశీలించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి జిల్లా, మండలాల వారిగా నెల, నాలుగు నెలలు, సంవత్సరానికి సాధించిన లక్ష్యాలను, 2025 26 సంవత్సరానికి సంబంధించి జిల్లా, మండలాల వారిగా నెల, నాలుగు నెలలు, సంవత్సరానికి టార్గెట్స్ లను పరిశీలించి జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా లక్ష్యాలను సాధించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మండల స్థాయిలో లక్ష్యాలు టార్గెట్లను పెండింగ్ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.రానున్న ఐదేళ్లలో ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతామని అధికారులకు సూచించారు.పర్యాటక శాఖ,పశుసంవర్ధక శాఖ, సెరికల్చర్, వైద్యఆరోగ్యశాఖ,మార్కెటింగ్,ఆయుష్,ఇరిగేషన్, పరిశ్రమలు, పంచాయితీ రాజ్ వివిధ శాఖలు సూచికల ఆధారంగా సాధించిన లక్ష్యాలను, రాబోవు సంవత్సరానికి టార్గెట్లపై అధికారులతో జాయింట్ కలెక్టర్ చర్చించారు. జిల్లా అధికారులు యాక్షన్ ప్లాన్ కనుగుణంగా లక్ష్యాల సాధనకు ఏ విధంగా కృషి చేస్తున్నారన్న అంశాలపై జాయింట్ కలెక్టర్ రివ్యూ చేశారుఈ కార్యక్రమంలో సీపీవో హాజరతయ్యా, పరిశ్రమల శాఖ జి ఎం చాంద్బాషా,ఐసిడిఎస్ అధికారిని రమాదేవి, పశుసంవర్ధక శాఖ జేడీ శారదమ్మ, పర్యాటక శాఖ అధికారి సురేష్,ఇతర జిల్లా అధికారులు,ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల పండుగ



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 22 : సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమ్మ గూడెం గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఇంటికొక్క బోనం చొప్పున డప్పు చప్పుల నడుమ మహిళలు యువతులు బోనాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా పెద్దమ్మ గుడికి తరలి వెళ్లారు. పెద్దమ్మ తల్లికి బోనం సమర్పించి మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు యువతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోడు రైతులపై దాడులు చేసిన ఫారెస్ట్ అధికారులను సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 22: మాచారెడ్డి మండల కేంద్రంలో అక్కాపూర్ గ్రామస్తులు చేస్తున్న రాస్తా రోకో లో పాల్గొని వారికి మద్దతు ప్రకటించి మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం ఆధ్వర్యంలో 2007 నుంచి 29 వరకు అక్కాపూర్ గ్రామాల తోటి మాచారెడ్డి ఎల్లంపేట మిగతా గ్రామాలన్నింటిలో పోడు భూముల సమస్యల పరిష్కారం కోసం పోడు రైతులతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టి పట్టాలిచ్చే వరకు ఉద్యమించామన్నారు. ఇప్పుడున్న ఫారెస్ట్ అధికారులు దళిత, గిరిజన రైతులపై వారి పంటలపై నిషేధిత గడ్డి మందులు చల్లుతూ ఏ ఆర్ కానిస్టేబుల్ గా ఉన్న ముఖేష్ వారి ఊర్లలో రాళ్ల రప్పలు వేస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వీళ్లపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాబు రమేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల దీక్షను విజయవంతం చేయాలి: జిల్లా యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్




ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22 (భారత శక్తి) : బీసీల రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో చేపడుతున్న బీసీల సత్యాగ్రహ దీక్షను వెనుకబడిన తరగతుల ప్రజలు హాజరై మన హక్కుల సాధన కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీల జాతీయ సంఘం ములుగు జిల్లా యూత్ అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తే స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని, బీసీలంతా ఐక్యతతో ఒక్క గళమై గర్జిస్తే మన హక్కులు మనం సాధించుకోవచ్చని అన్నారు.ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో నిర్వహించే బీసీల సత్యాగ్రహ దీక్కు చీమలదండులా కదిలి రావాలని శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు.

## కళాశాల్లో విద్యా ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని ఫీజుల పెంపు

హైదరాబాద్ ఆగస్టు 22

ఇంజినీరింగ్, వృత్తివిద్యా కాలేజీల్లో ఫీజుల పెంపుపై రాష్ట్ర ప్ర భుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళాశాలలు అందించే అకౌంట్స్‌తో పాటు ఆయా కళాశాల్లో విద్యా ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని ఫీ జులు నిర్ధారించాలని నిర్ణయించింది. ఈ మేర కు ఫీజుల పెంపునకు సంబంధించిన నిబంధన ల్లో మార్పులు చేస్తూ గురువారం ప్రభుత్వం ఉ త్తర్వులు జారీ చేసింది. ఇంజినీరింగ్, వృత్తి వి ద్యా కళాశాలల్లో విద్యార్థుల హాజరు, ఫేషియల్ రికగ్నిషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చె ల్లింపులు సహా విద్యార్థులను పరిశోధనలవైపు ప్రోత్సహిస్తున్నారా అనే అంశాల్ని పరిగణలోకి తీసుకోనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. కాలేజీ లు నాణ్యమైన విద్య అందిస్తున్నాయా? ఆ కాలేజిల్లో విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్ ఎలా ఉన్నా యి? అనే అంశాలపైనాదృష్టి సారించనుంది. జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్‌లు, ప్రభుత్వ నిబంధనలను ఏ మేరకు అమలు చేస్తున్నారనే అంశాలను పరిశీలించిన తర్వాతే కళాశాలల్లో ఫీజులను నిర్ధారించనున్నట్టు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో ఫీజుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజు నిబంధనలకు సవరణలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బోధనా ప్రమాణాలు, నిబంధనలు అమలు ఆధారంగా ఫీజుల పెంపునకు అనుమతి ఇచ్చింది.

# అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్





ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22 (భారత శక్తి) : జిల్లాలో విద్య, వైద్యం, సంక్షేమ హాస్టల్ లో జిల్లా అధికారులచే ఆకస్మిక తనిఖీలునిర్వహించే సమయంలో ఉద్యోగులు అందుబాటులో లేకపోయిన, హాస్టల్ లో మెను అమలు చేయకపోయినా, సిబ్బంది విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు. శుక్రవారం మంగపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పాఠశాలలో తరగతి గదులను, డైనింగ్ హాలు ను పరిశీలించారు. విద్యార్థులతో సబ్జెక్టుల వారీగా వివరాలు అడిగి తెలుసుకొని, తెలుగు, ఇంగ్లీష్ పై పట్టు సాధించాలని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పోటీ తత్వంలో ముందుకు వెళ్లాలని అన్నారు. మీరు మంచిగా చదువుకోని మీ తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో కలిసి మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఇన్‌బి పేషంట్ వార్డును ,ల్యాబ్ టెక్నీషియన్ గదిని, డెలివరీ రూమును, మందుల నిలువలు గదిని, ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగుల వద్దకెళ్లి ఆరోగ్య పరిస్థితి వివరాలను, వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్, మందుల నిల్వాలా గదులను పరిశీలించి, వైద్య సేవలకు సరిపడా మందులు, ఎమర్జెన్సీ మందుల నిల్వలను ఉంచుకోవాలని, లేనియెడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్ పెట్టి సమకూర్చుకోవాలని, జ్వరముతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి వ్యక్తికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి టెస్టులను చేయాలని సూచించారు. మండల ఆరోగ్య కేంద్రం పరిధిలోని విద్యార్థిని- విద్యార్థుల వసతి గృహాలలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని, గ్రామాలలో కూడా అవసర నిమిత్తం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని మెడికల్ ఆఫీసర్ని ఆదేశించారు. వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ నియంత్రణ కార్యక్రమాలు, గ్రామాలలో అమలు తీరును వైద్యాధికారులు, సూపర్వైజర్స్ నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, ఎం పి ఓ శ్రీనివాస్, మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్. స్వప్నిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద, సూపర్వైజర్స్ ముత్తమ్మ , పద్మ , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ లో ముమ్మరంగా రోడ్డు సేఫ్టీ డ్రైవ్


**- పనులు పురోగతి పై కమిషనర్ మానిటరింగ్. వేగంగా పూర్తికి దిశా నిర్దేశం**

**- రోడ్ల మరమ్మత్తు ఫిర్యాదులపై సత్వర స్పందనకు జీహెచ్ఎంసీ కి నెటిజన్ ల ప్రశంసలు**

హైదరాబాద్, ఆగస్టు 22 : భారత శక్తి..


గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ముమ్మరంగా రోడ్ సేఫ్టీ డ్రైవ్ పనులు ముమ్మరంగా సాగుతున్నారు. ఇప్పటివరకు ఈ డ్రైవ్ లో భాగంగా ఇంజనీరింగ్ విభాగం గుర్తించిన 12696 గుంతలకు గాను నేటి వరకు 9,899 గుంతలను పూడ్చింది. అలాగే దెబ్బతిన్న 506 క్యాచ్ పిట్ లకు మరమ్మతులు చేపట్టింది. దెబ్బతిన్న 287 క్యాచ్ పిట్ కవర్లను తొలగించి కొత్త వాటిని అమర్చారు. 7 సెంట్రల్ మీడియన్ మరమ్మతులు చేపట్టారు. సత్వర స్పందన... నెటిజన్ ల ప్రశంసగ్రేటర్ లో వర్షాలు తగ్గుముఖం పట్టడం,పండుగలకు సమయం దగ్గర పడడంతో దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణ కు జీహెచ్ఎంసీ యుద్ధ ప్రాతిపదికన పని చేస్తుంది. నగర అంతర్గత రోడ్లతోపాటు గ్రేటర్ పరిధిలోని జాతీయ రహదారుల మరమ్మత్తు పనులను కూడా జిహెచ్ఎంసి చేపడుతుంది. పనుల పురోగతినిలికమిషనర్ ఆర్ వి కర్ణన్‌లి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ.. పనులు వేగంగా జరిగేలా అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. రోడ్ల మరమ్మత్తులకు సంబంధించి నగర ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు జీహెచ్ఎంసీ వేగంగా స్పందిస్తుంది. హైటెక్ ఆర్ఓబీ ఫ్లైఓవర్ రోడ్డు మార్గంలో ఉన్న పెద్ద గుంతలకు పూడ్చి వాహనాల రాకపోకలు సజావుగా జరిగేలా చూడాలనీ సామాజిక మాధ్యమాల వేదికగా జీహెచ్ఎంసీ అధికారులను కోరుతూ .. గుంతల ఫోటోలను పోస్ట్ చేశారు. ఐటీ కారిడార్‌లోని ఈ కీలక మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రహదారి భద్రత సమస్యలను పరిగణనలోకి తీసుకున్న జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ బృందాలు గుంతలను పూడ్చి, కొత్త రహదారి వేసింది.

# పరాజయం విజయానికి సోపానం











హైదరాబాద్, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 22: ఈ మధ్యకాలంలో విజేతలను అతిగా అందలం ఎక్కించడం, పరాజితులను అతిగా అవహేళన చేసి ఆత్మహత్యలకు అక్రమాలకు పాల్పడేలా చేయడం ఒక దురలవాటుగా మారిపోయింది. ముఖ్యంగా కొందరు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారి పిల్లల పట్ల ఈ విధానాన్ని పాటించడం వల్ల విజేతల్లో నా అంత వాడు లేడనే అహంభావం, పరాజితుల్లో ఇక ఏమీ సాధించలేమా? అనే విరక్తి భావం తో వారిలో అసహనాన్ని పెంచి తిరగబడేలా చేస్తుంది. ఇది ఏ ఒక్క రంగానికో పరిమితం కాలేదు. విద్య, ఉద్యోగం, రాజకీయం, సినిమా ఇలా అన్ని రంగాల్లోనూ పరాజితులను అవమానాలకు గురి చేయడం జరుగుతుంది. పరాజయం లో మనిషికి ఆలంబన కరువై ఒంటరివాడై పోతున్నాడు. పరాజయం కన్నా మరణమే మేలనే ఆలోచన మనిషిలో కలిగేటట్లు ఈ సమాజం ప్రవర్తిస్తుంది. ఇది ఎంతో శోచనీయమైనది. ప్రతి మనిషి విశ్వ విజేత కాలేడు కదా! ఎకరం పొలం దున్నుకుంటూ కూడా ఆనందంగా జీవించవచ్చు అనే జీవన సత్యాన్ని నేటి సమాజం మరిచిపోతున్నది. ప్రతి ఒక్కరూ కలెక్టర్ కానక్కర్లేదు. బంట్రోతు కూడా సంతోషంగా బతకొచ్చు. విజయం వెంట పరుగులు తీస్తూ ఓటమిని స్వీకరించకపోవడం అనేది ఒక మానసిక రుగ్మతగా తయారవుతుంది. దీని వల్లనే సమాజంలో అనేక అనర్థాలు విపరీతాలు జరుగుతున్నాయి. అంతేకాదు పరాజితులకు ఓదార్పు, రక్షణ, ఆలంబన, సాంత్వన, అండదండలు, ఆత్మీయత కరువైపోతున్నాయి. అవమానాలు, అవహేళనలు, ఎగతాళి, వేధింపులు, పీడనలు, బాధలు ఎక్కువవుతున్నాయి. పరాజితుల వైపు నుండి ఆలోచించి వారికి ధైర్యం చెప్పి వాళ్ళలో తిరిగి ఆశలు చిగురింపజేసే లక్షణం క్రమక్రమంగా ఈ సమాజంలో సన్నగిల్లుతోంది. ఒక్క పరాజయాన్ని మనిషి జీవితంలో ఆఖరి దశగా భావించి వాళ్లను ఎన్నో బాధలకు గురి చేస్తున్నాడు.

:: విజయమో..! వీర స్వర్గమో..!

విజయమో! వీర స్వర్గమో! అనేది కేవలం యుద్ధాలకు మాత్రమే వర్తించే మాట. ఎందుకంటే యుద్ధం కత్తులతో, మరణాయుధాలతో జరుగు తుంది. కాబట్టి అందులో చాలా వరకు మరణం తప్పదు. ఒకవేళ బ్రతికి బయటపడిన విజేత అయిన శత్రు రాజుల చేతిలో నానా అవమానాలు పడాల్సి వచ్చేది. పైగా కళ్ళు పీకేయడం, చేతులు నరికేయడం లాంటి కఠిన శిక్షలను సైతం పరాజితులు అనుభవింపవలసి వచ్చేది. జీవితాంతం చీకటి కారాగారాల్లో మగ్గవలసి వచ్చేది. ఇలాంటివే ఎన్నో కఠిన శిక్షలను శత్రు రాజుల చేతిలో అనుభవించాల్సి వచ్చేది. అందువల్ల రాజులు యుద్ధంలో ఓడిపోయి హింసలు అనుభవించడం కంటే మరణం మేలు అనుకునేవాళ్లు అందుకొరకే ప్రాణాలకు తెగించి పోరాటం సాగించేవారు. అయితే నిత్యజీవితంలో ఆ పరిస్థితి లేదు. ప్రతి చిన్న విషయానకి విజయమో! వీర స్వర్గమో! తేల్చుకోవలసిన అవసరం లేదు. ఒకటవ తరగతి ఫెయిల్ అయిన కుర్రాడు కూడా విజయమో! వీర స్వర్గమో! అనుకుంటూ పరీక్షలో ఫెయిల్ అయితే ఆత్మహత్యలకు పాల్పడే కాలం దాపురించింది. ఇది చాలా విచారకరమైన విషయం. దీని గురించి అందరూ ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

:: పిల్లలపై సాధింపులు వేధింపులు ::

తమ పిల్లలు బహుముఖ ప్రజ్ఞాశాలురు కావాలని తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి తేవడం ఈ మధ్యకాలంలో మరీ ఎక్కువైపోయింది. టీవీలో వచ్చే ఒక 'టూత్ పేస్ట్ ప్రకటన' చూస్తే ఆశ్చర్యంతో పాటు ఆందోళన కూడా కలుగక మానదు. "మ్యాన్ అఫ్ ది మ్యాచ్" అయ్యాను అని, కప్పుతో వచ్చి ఆనందంగా చెప్పే ఆ కుర్రాడిని మరి "స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్" ఎప్పుడు అవుతావు? అని తండ్రి చిరాగ్గా ప్రశ్నిస్తాడు. తల్లి వచ్చి ఒకే టూత్ పేస్టు రెండు పనులు చేస్తున్నప్పుడు, నువ్వు కూడా ఎందుకు చేయలేవు? అని ఎగతాళిగా, వెక్కిరింతగా, వ్యంగ్యంగా ఆ బాలుడిని ప్రశ్నిస్తుంది. టూత్ పేస్టు రసాయనాలతో తయారుచేస్తారు. కాబట్టి రెండు పనులేం ఖర్మ! మూడు, నాలుగు విధాలుగా కూడా అది పనిచేయవచ్చు. కానీ పిల్లల్ని కెమికల్స్ తో తయారు చేయరు కదా! మరి పిల్లాడిని వాడి తెలివితేటల్ని ఒక 'టూత్ పేస్ట్' తో పోల్చడం ఎంతవరకు సమంజసం? ఎందుకు ఇలాంటివి సమాజంలో ప్రబలుతున్నాయి? ఇవి ఎన్నో ఆపోహలకు గురి చేయడమే కాక విపరీతాలకు కారణాలుగా

మారుతున్నాయి.

పిల్లలంటే ఆ దేవుడిచ్చిన వరమని ఒకప్పుడు అనుకునేవాళు . ఎంతో అల్లారుముద్దుగా పెంచుకునే వాళ్ళు. తెలివైన పిల్లలతో పాటు తెలివి తక్కువ పిల్లలు కూడా తల్లిదండ్రుల ప్రేమానురాగాలు పొందేవాళ్ళు. ఈ రోజుల్లో పరిస్థితి అలా లేదు. ఇప్పుడు పిల్లలంటే కార్లు, ప్లాట్లు లాంటి వాటిలాగా స్టేటస్ సింబల్ అయిపోయారు. బాబు ఇంజనీరు, పాప డాక్టరు అయి తీరవలసిందే. స్పోర్ట్స్ ఛాంపియన్లు కూడా కావలసిందే. ఇంకా డాన్సుల్లో, సంగీతంలో ఎక్స్ట్రా ఆక్టివిటీస్ లో అన్నింటిలోనూ తమ పిల్లలు ఫస్ట్ లోనే ఉండాలని తపన, తహతహ పేరెంట్స్ లో ఎక్కువైపోయి పిల్లలను క్షమించడం అనే విషయం మరిచిపోతున్నారు. వారిని ఆదరించడం లేదు. మాటలతో చేతలతో వారిని కఠినంగా శిక్షిస్తున్నారు. వారికి సంస్కారాన్ని నేర్పేందుకు ఏ విధంగానూ ప్రయత్నించడం లేదు. వాళ్లు పసిపిల్లలు. పెద్దలు ఏది పట్టించినా పట్టుకునే పట్టుదల కలిగిన వాళ్లు అనే విషయాన్ని పెద్దలు మరిచిపోయి పిల్లల పట్ల దయ, జాలి, మానవత్వం కూడా మరిచిపోయి ప్రవర్తిస్తున్నారు. పిల్లలను సాధిస్తున్నారు. వేధిస్తున్నారు. తల్లిదండ్రుల్లోని ఈ మార్పు పిల్లల్లో ఎంతో ఆందోళనను కలిగిస్తున్నాయి. వేలెడంతలేని పిల్లల నుండి వాళ్ళ వయసుకు, శక్తికి, మేధస్సుకూ మించిన ఫలితాలను ఆశిస్తున్నారు పెద్దలు. దీంతో పిల్లల్లో మరీ పసితనంలోనే వయసుకు మించిన మానసిక ఆందోళనలు, రుగ్మతలు, అనారోగ్యాలు పెరిగిపోయి విరక్తితో చివరికి ఆత్మహత్యలకు పాలుబడుతున్నారు. ఈ పరిస్థితికి పెద్దలే కారణం. అని భావించక తప్పదు.

:: చదువుల చావులతో విద్యార్థులలో అలజడి ::

ఆ మధ్య కొన్ని రెసిడెన్షియల్ కళాశాలలో విద్యార్థినులు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు ఎంతో ఆందోళన కలిగించాయి. దీనిపై ప్రకటనలు, కమిటీలు, బందులు, స్ట్రైక్ లు లాంటివి కూడా జరిగాయి. అంతమాత్రాన ఈ సమస్యకు పరిష్కారం అవుతుందని అనుకోలేము. విద్యార్థుల మీద ఇటు పేరెంట్స్ నుంచి అటు కాలేజీల నుంచి యాజమాన్యాల నుంచి కూడా ఒత్తిడి పెరిగిపోతున్నది. ముఖ్యంగా అబ్బాయిల కంటే అమ్మాయిల మీదే ఈ రకం ఒత్తిడి మరింత ఎక్కువ అవుతున్నది. అబ్బాయిలు ర్యాంకులు సాధించడం కంటే అమ్మాయిలు ర్యాంకులు సాధించడం ప్రతిష్టాకరమైన విషయంగా మారడంతో అమ్మాయిల పైనే ప్రత్యేకించి దృష్టి కేంద్రీకరిస్తున్నారు. అందువల్లనే ఆత్మహత్యలు కూడా అమ్మాయిల్లోనే అధికంగా ఉన్నాయి. ఎంసెట్ రెసిడెన్షియల్ కాలేజీలు వచ్చాక విద్యార్థుల జీవితాలు మరీ నరకంగా మారిపోయాయి. రెసిడెన్షియల్ కళాశాలలో కారాగారాలుగా, ఎంసెట్ జీవన్మరణ సమస్యగా తయారయింది చదువుల ఒత్తిడి పెరిగిపోయింది. ర్యాంకుల వేటలో వెనుకబడిపోయిన వాళ్లు ఇటు పేరెంట్స్ నుండి అటు కాలేజీల యాజమాన్యాల నుండి కూడా విమర్శలు, అవమానాలు, సాధింపులు ఎదుర్కోవలసి వస్తోంది. ఫలితంగా వాళ్లకు ఇక జీవితం పైనే విరక్తి కలుగుతుంది ర్యాంకులు వస్తే మంచిదే, కానీ వంద మంది ఉన్న క్లాసులో ఫస్ట్ వచ్చేది ఒకరికి మాత్రమే కదా! వంద మంది ఫస్ట్ వచ్చే అవకాశం ఉండదు. అనే విషయాన్ని విద్యార్థులు గుర్తించేలా చేయాలి. ముఖ్యంగా వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించాలి. ర్యాంకు రాకపోవడం శిక్షార్థమైన నేరం కాదు కదా! ర్యాంకులు రాకపోయినా మామూలు చదువుతో మామూలు ఉద్యోగంలో కొద్దిపాటి ఆదాయంతో సింపుల్ లైఫ్ గడపవచ్చు కదా! ఈ విషయాన్ని విద్యార్థులు గుర్తించేలా చేయాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు గుర్తించాలి. లేకుంటే ఈ చదువుల చావులు ఇటు విద్యార్థులలోనూ అటు వారి తల్లిదండ్రులలోనూ అలజడులు కలిగిస్తూనే ఉంటాయి. ఈ పరిస్థితి సమాజానికి ఏ మాత్రం శ్రేయస్కరం కాదు.

:: పరాజయంలోనే గట్టిగా నిలబడాలి ::

విజయం ఒక్కటే మనిషి ఉనికిని సార్థకం చేస్తుంది. విజయం సాధించినవాడు పరాయివాడైనా అతనిని అభినందించడానికి జనాలు ఎక్కడా లేని అభిమానం ఉలకబోస్తారు. అతనికి తాము అభిమానులు కావడం కూడా చాలా గర్వకారణంగా భావిస్తారు. అదే ఓటమిపాలైన వ్యక్తులు తమ వారైనా ఏమాత్రం పట్టించుకోరు. చివరికి కన్న తల్లిదండ్రులు కూడా "మా కడుపున చెడగొట్టావు కదా! అని ఈసడిస్తారు. స్నేహితులు దూరమవుతారు. అనుచరులు తమ శిబిరాలను మారుస్తారు. నిజంగా పరాజయం లో మనిషి ఎంతో ఒంటరి అయిపోతున్నాడు. తన బ్రతుకే తనకు చేదు అనిపించేంత ఒంటరి అవుతున్నాడు. కాస్త సానుభూతి ఓదార్పు కూడా కరువవుతున్నాయి. పరీక్షలు వచ్చినప్పుడు, పరీక్షల ఫలితాలు వచ్చినప్పుడు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు ప్రతి సంవత్సరం చూస్తూనే ఉన్నాం. కానీ విద్యార్థులు ఒక విషయాన్ని బాగా గుర్తు పెట్టుకోవాలి. పరాజయం కలిగినప్పుడు మనస్సును గట్టిపరుచుకొని స్థిరంగా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి. అవమానాలను ధైర్యంగా భరించాలి.

:: పరాజితులలో కొత్త ఆశలు కల్పించాలి ::

పరాజితులను మాటలతో అవమానిస్తూ వారిలో విరక్తి కలిగేలా చేయకూడదు వాళ్లను క్షమించాలి. ఓదార్చాలి. వాళ్లకు మళ్లీ జీవితంపై కొత్త ఆశలు చిగురించేటట్లుగా వారిలో ఆశలు కలిగించాలి. కొత్త జీవితాన్ని ఇవ్వాలి. పరాజయంతో ఉన్న వారిని ఒంటరిగా వదిలి వేయకూడదు. వాళ్లకు తోడుగా అండగా నిలబడేందుకు ప్రయత్నించాలి. విజేతలను అందలమెక్కించినప్పటికీ, పరాజతులకు కూడా చేయూతనిచ్చి వారిని విజేతలుగా మార్చే ప్రయత్నం చేయాలి. వాళ్ల పరిధిలో వాళ్ళు ఆనందంగా జీవించే మార్గం చూపించాలి. విజయం గొప్పదే కాదనం. కాని అది జీవితం కంటే గొప్పది ఎంత మాత్రం కాదు. విజయం జీవితంలో ఒక భాగం మాత్రమే. విజయమే జీవితం కాదు జీవితంలో విజయాలు ఎంత సహజమో. పరాజయాలు కూడా అంతే సహజం. అనే విషయాన్ని పిల్లలకు తెలియ చెప్పాలి ఒక్కొక్కసారి ఓటమిలో కూడా గెలువగలిగే నైపుణ్యం కలుగుతుంది. పూర్తి విజయాలు మన కృషి వల్లనే లభించేవి కావు. వాటిక అనేక కారణాలు ఉన్నాయి. ప్రతికూల పరిస్థితుల్లో సైతం అనుకూలంగా సహనంతో మెలిగే విజ్ఞతను పిల్లలలో పెంపొందించాలి. అపజయంలో పరాజితులకు వెన్నుదన్నుగా నిలిచి పెద్దలు వారిని విజేతలుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నించాలి. ఇలా చెప్పడం అనేది విజయం కోసం కృషి చేయవద్దని కాదు జీవితంలో పరాజయాన్ని కూడా ధైర్యంగా స్వీకరిస్తూ విజయం కోసం అహర్నిశలు పోరాడాలి జీవితాన్ని సాధారణంగా గడపాలి అసాధారణమైన విజయాలను సాధించాలి.

:: విజయంతో విర్రవీగరాదు ::

విజయాలుసాధించగలిగినప్పుడు తప్పకుండా సాధించాలి. ఒకసారి విఫలమైతే మళ్లీ మళ్లీ ప్రయత్నించాలి. ప్రయత్నించాలి. అలుపు వచ్చే దాక! కాదు కాదు గెలుపు వచ్చే దాక! అది ప్రాణాలకు తెగించి ప్రాణాలను ఫణంగా పెట్టేంత పంతంగా ఉండకూడదు. పరాజయం పొందడం పాపం కాదు. ఘోరం కాదు. నేరం అంతకన్నా కాదు. అది కేవలం ఒక సంఘటన మాత్రమే అని గమనించాలి. జయాపజయాలు దైవాధీనాలు. గెలుపోటములు నాణానికి రెండు వైపులా ఉన్న బొమ్మా, బొరుసు లాంటివి. చాన్సులు ఫిఫ్టీ ఫిఫ్టీ పర్సెంటే. విజేతలు కాలేకపోయినప్పుడు కొంత ఆధ్యాత్మిక దృష్టితో ఆలోచించాలి. అప్పుడే మనసుకు కాస్తంత ప్రశాంతత ఊరట కలుగుతుంది. ఈ విధమైన వ్యక్తిత్వాన్ని తమ పిల్లల్లో తల్లిదండ్రులు తప్పనిసరిగా చిన్న చిన్న కథల ద్వారా కలిగించాలి.

పూర్వపు రోజుల్లో మనుషులు భగవంతునిపై భారం వేసేవారు. అందుకే వాళ్ళు మనశ్శాంతితో జీవించగలిగారు ఇప్పుడు మనుషుల్లో 'మెటీరియలిజం' పెరిగిపోయింది. అంతా తమ చేతుల్లోనే ఉన్నదని భావిస్తున్నారు. అందుకే విజయాలకు విర్రవీగడం, పరాజయాలకు తీవ్రంగా కృంగిపోవడం ఎక్కువై పోతున్నాయి. కలెక్టర్ తన పరిధిలో తాను ఆనందంగా జీవిస్తే, అదే ఆఫీసులో పనిచేసే బంట్రోతు కూడా తన పరిధిలో తాను ఆనందంగా నిశ్చింతగా ఒక మామూలు జీవితాన్ని గడుపుతున్నాడనే విషయాన్ని ముందుగా పెద్దలు గ్రహించాలి! ఈ విషయాలను పిల్లలకు బోధించాలి! అప్పుడే విద్యార్థుల్లో ఆత్మహత్యలు తగ్గుతాయి. ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం అవుతుంది. ఆ దిశలో అందరూ కృషి సాగించాలి!

"సాహిత్య కళా విభూషణ"
స్వర్ణ నంది పురస్కార గ్రహీత
చౌడూరి నరసింహారావు
పత్రికా రచయిత, విశ్లేషకులు
వ్యక్తిత్వ వికాస నిపుణులు

## స్టీల్ ప్లాంట్ కార్మికులను మోసం చేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్

విశాఖపట్నంవైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేశారన్నారని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయొద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండుసార్లు లేఖ రాశారని విశాఖ జిల్లా అధ్యక్షులు కె.కె రాజు అన్నారు. స్టీల్ ప్లాంట్ కోసం వైఎస్సార్సీపీ అనేక పోరాటాలు చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు ,పవన్ కళ్యాణ్ మాయ మాటలతో స్టీల్ ప్లాంట్ కార్మికులను మోసం చేస్తున్నారని మండి పడ్డారు. కూటమి నాయకులు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగనివ్వమంటూ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారని ఎన్నికల్లో గెలిచిన తర్వాత కార్మికుల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టారని అన్నారు. 64గ్రామాలకు సంబంధించి 16500మంది రైతులు 22వేలు వ్యవసాయ భూమిని స్టీల్ ప్లాంట్ కోసం త్యాగం చేస్తే వారికి సంబంధించిన 8వేల మందికి ఇప్పటి వరకు ఉద్యోగాలు కల్పించకుండ వారికి అన్యాయం చేశారని అన్నారు. 32 విభాగాలను ప్రైవేటుపరం చేస్తుంటే అడ్డు కోవలసిన బాధ్యత సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కు లేదా అని ప్రశ్నించారు.

# ప్రెస్ క్లబ్ సేవలు అభినందనీయం.. ప్రభుత్వ విప్ ఆది

**-ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.**
**-ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన.**
**-300 మందికి పైగా వైద్య పరీక్షలు.**




వేములవాడ, ఆగస్టు 22 (భారత శక్తి) : సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ప్రెస్ క్లబ్%-%మెడికవర్ సంయుక్త ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్ లోని మహా లింగేశ్వర గార్డెన్ లో శుక్రవారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. సుమారు ఈ వైద్య శిబిరంలో 300 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్య సిబ్బంది, టీయూడబ్ల్యూజే హెచ్%-%143 వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఏఎంసి చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మహాలింగేశ్వర గార్డెన్‌లో జరిగిన ఈ శిబిరంలో మెడికవర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అనీష్ పబ్బ (కార్డియాలజిస్ట్), డాక్టర్ లోకేష్ (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ రాకేష్ (ఆర్థోపెడిక్ సర్జన్) వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, ఈసీజీ, టూడీ ఎకో వంటి పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఉన్న వారిని మెడికవార్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్, మెడికవర్ హాస్పిటల్ సంయుక్తంగా సామాజిక సేవ దృక్పథంతో ప్రజలకు ఉచితంగా కార్పో వైద్య సేవలు అందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉచిత వైద్య శిబిరం పేద మధ్యతరగతి వారికి ఉపయోగపడేలా పరీక్షలు నిర్వహించడం వారి సేవా భావానికి అభినందనీయమని ఆయన కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సేవలందించాలని మెడికవర్ వైద్య సిబ్బంది నిర్వాహకులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు. వైద్యపరంగా పేదలకు మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేద, మధ్య తరగతి వారు ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు నిర్లక్ష్యం, అజాగ్రత్తగా వ్యవహరిస్తారని, వారికి అవగాహన కల్పించేందుకు ఉచిత వైద్య శిబిరాన్ని కృషిచేసిన ప్రెస్ క్లబ్- మెడికవర్ ఆసుపత్రి వారిని అభినందించారు. అనంతరం అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ నియోజకవర్గ, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చులతో లభించే వైద్య పరీక్షలు ఇక్కడ ఉచితంగా అందించడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు జరిగిందని మహమ్మద్ రఫీక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ కరీంనగర్ మార్కెటింగ్ హెడ్ శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, మెడికవర్ వైద్య సిబ్బంది, ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి అయాచితుల జితేందర్, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ అలీ, కొత్వాల్ శ్రీనివాస్, కోశాధికారి కమలాకర్, సంఘ సభ్యులు ఓరగంటి విష్ణు, దేవరాజు, వేణు, హరీష్ ,ప్రవీణ్ కుమార్, సంతోష్ , పంపరి నాగరాజు, సంటి రాజేందర్ లతో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పార్థసారథి నర్సింగ్ హోమ్ లో అరుదైన శస్త్రచికిత్స

## పిత్తాశయం నుంచి 131రాళ్లు తొలగింపు





వేములవాడ,ఆగస్టు 22 (భారత శక్తి ) : వేములవాడ పట్టణంలోని పార్థసారథి నర్సింగ్ హోమ్‌లో వైద్యులు అరుదైన శాస్త్ర చికిత్స చేశారు. ఓ మహిళ పిత్తాశయం నుంచి ఏకంగా 131 రాళ్ళను తొలగించారు. కడుపునొప్పి, వాంతుల వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మహిళా రోగికి కష్టతరమైన సర్జరీ చేసి ప్రాణాలు కాపాడారు డాక్టర్ పద్మలత. వివరాల్లోకెళ్తే...వేములవాడ పట్టణానికి చెందిన ఓ మహిళ కడుపునొప్పి,గ్యాస్ ఉబ్బరం వాంతుల వంటి అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటూ వైద్యులను ఆశ్రయించగా,ఆమె పిత్తాశయంలో రాళ్లు ఉన్నట్లు తేలింది. శుక్రవారం పట్టణంలోని స్థానిక పార్థసారథి నర్సింగ్ హోమ్‌లో లాపరోస్కోపి పద్ధతిలో ఆ మహిళకు శస్త్రచికిత్స నిర్వహించారు. ఇందులో గాల్ బ్లాడర్ తొలగించగా 131 రాళ్లు బయటపడ్డాయని గైనకాలజిస్ట్ డాక్టర్ పద్మలత వెల్లడించారు. ఈ సందర్భంగా గైనకాలజిస్ట్ డాక్టర్ పద్మలత మాట్లాడుతూ పిత్తాశయంలో రాళ్లు ఏర్పడటానికి ప్రధాన కారణాలు అధికబరువు, వ్యాయామం చేయకపోవడం, తగిన ఆహారపు అలవాట్లు లేకపోవడం,మొదట్లో కడుపు నొప్పి,వాంతులు,జీర్ణకోశ సమస్యలతో ప్రారంభమై మెల్లగా తీవ్రరూపం దాల్చుతుందని సమయానికి గుర్తించకపోతే ప్రమాదం పెరుగుతుందని అన్నారు. ఈ సమస్యలు రాకుండా ఉండాలంటే రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని అధిక బరువు పెరగకుండా జాగ్రత్తపడాలన్నారు. ఫ్యాట్ ఎక్కువగా ఉండే ఆహారాలు తగ్గించాలని,పౌష్టికాహారం తీసుకోవాలని ,కడుపునొప్పి, జీర్ణకోశ సమస్యలు వస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు.

# స్వర్ణాంధ్రలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమము.

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 22:

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడానికి కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మేరా యువభారత్ ( మై భారత్) పశ్చిమ గోదావరి జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం నరసాపురం లోని స్వర్ణాంధ్ర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ %డ% టెక్నాలజీలో అవగాహన సదస్సు నిర్వహించారు..




ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మై భారత్ పశ్చిమ గోదావరిజిల్లా జిల్లా యువ అధికారి సుంకర రాము, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నాగేంద్ర ప్రసాద్, స్వర్ణాంధ్ర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ కళాశాల చైర్మన్ కొండవీటి

సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి,ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, ఆరోగ్య శాఖ ఇన్‌ఛార్జ్ డాక్టర్ రజిత్ కుమార్, డి ఆర్ డి ఎ (సహాయక ప్రాజెక్ట్ డైరెక్టర్) నాగ భూషణ్ నాయుడు, %చీ వా వా% ప్రోగ్రామ్ ఆఫీసర్ యూనిట్-1 వి. మాణిక్యాల రావు, %చీ వా వా% ప్రోగ్రామ్ ఆఫీసర్ యూనిట్-2 M.V కృష్ణ మోహన్

ముఖ్య అతిథులుగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలకి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. శశి కాలేజీ, బి.ఐ.ఇ.టి కాలేజీ, వై.ఎన్ కాలేజీ, డి.ఎన్.ఆర్ కాలేజీ,ఎ.ఎస్.ఎన్.ఎమ్ కాలేజీల యొక్క విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 22: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ప్రజలకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పనుల జాతర



కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సదాశివ నగర్ మండలంలోని తిమ్మాజివాడి గ్రామంలో పాల్గొని చాకలి ఎంకవ్వ గారి పశువుల షెడ్డు ప్రారంభించడం జరిగింది. పశువుల షెడ్డు సంబంధించిన పేమెంట్ ను చెక్కు రూపంలో అందజేసి పాడి పశువులను కలిగి ఉన్న రైతులు పశువుల షెడ్ల పథకంలో ఉపయోగించుకొని మరింతమంది పక్షుల షెడ్లను నిర్మించుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి, నాడెపు కంపోస్టు నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభించి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షం నీరు భూగర్భంలోకి ఇంకి భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఎంత ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి ఐకెపి ద్వారా లోన్ ఇప్పించి త్వరగా నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక మరియు మెటీరియల్ కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తర్వాత గ్రామ సభలో ఉపాధి హామీ ద్వారా చేపడుతున్న పనులను సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఎక్కువ పని దినాలు పూర్తి చేసిన ఉపాధి హామీ కూలీ లను, గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ ను సన్మానించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పనుల జాతరలో భాగంగా 57 గ్రామపంచాయతీ భవనాలు, 50 అంగనవాడి భవనాలు, 134 స్కూల్ టాయిలెట్స్, మూడు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లు, మూడు కాంపోస్టు షెడ్లు, 19 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, 400 పశువుల షెడ్లు, 21 మేకల గొర్రెల షెడ్లు, అజోల్ల పెంపకం, నాడేపు కంపోస్టు, పౌల్ట్రీ షెడ్లు, ఇంకుడు గుంతలు, ఉద్యాన తోటల పెంపకం పనులు ఈరోజు ప్రారంభించడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సంగ్య నాయక్, మండల ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సురేందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్, తాసిల్దార్ సత్యనారాయణ ఏపీవో శ్రీనివాస్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదే పదే నేరాలకు పాల్పడిన వారిపై గ్యాంగ్ ఫైల్స్ ఓపెన్ చేయాలి

**-గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి**
**-పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్**

భారత శక్తి ప్రతినిధి, మంచిర్యాల, ఆగస్ట్ 22:

ఈరోజు జులై నెల నేరా సమీక్షలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు ఈరోజు కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ గారు ముందుగా పోలీస్ స్టేషన్, డివిజిన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గతం లో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు



లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగింది

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .... కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలి. గతం లో నమోదైన పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించి వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని తెలిపారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేస్తే నేరాల నియంత్రణ, ప్రజల తో మంచి సత్సంబంధాలు పెరుగుతాయి. ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతం పెరగాలి. ఎవరైతే మరల మరల దొంగతనాలకు పాల్పడడం, నకిలీ విత్తనాలు అక్రమ రవాణా, సరఫరా, రాబరీ, డెకైట్, గంజాయి ఇతర నేరాలకు పాల్పడిన వారిపై లి"గ్యాంగ్ ఫైల్స్"లి ఓపెన్ చేయాలి అన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘన కాంటాక్ట్, నాన్ కాంటాక్ట్ చాలన్స్ విధించాలని సూచించారు.

ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య. సైబర్ క్రైమ్స్ పై శ్రద్ద పెట్టాలి. ప్రజలు అవగాహన పరుస్తూ పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్స్ పై అవగాహన ఉండి నేరాల నివారణకు, దర్యాప్తు కు సిద్ధంగా ఉండాలి.

చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని గంజాయి నియంత్రణ కు ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేయాలి. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా, సేవించడంపై నిఘా, నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిందితులను పట్టుకొని కేసులు నమోదు చేసి జైలు కి పంపాలి. అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు.

వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికరులను ఆదేశించారు. విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో ముందుగానే సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఎక్కడా శాంతిభద్రతల సమస్య తలెత్తనివ్వొద్దన్నారు. మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని, ప్రతి మండప నిర్వాహకుల వివరాలు తీసుకోవాలన్నారు. మండపం వద్ద తప్పనిసరిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేయాలని, కీలక ప్రదేశాల్లో పికెట్లు ఏర్పాట్లు చేయాలన్నారు . విగ్రహం ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు నిర్వాహకులదే బాధ్యత అని, నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లపై సంబందిత శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టినా, ఇతరులకు పంపించినా క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. కమీషనరేట్ పోలీసు కార్యాలయంలో సోషల్ మీడియా సెల్, కంట్రోల్ రూమ్ ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామని నిరంతరం సామాజిక మాధ్యమ పోస్టులను పరిశీలిస్తామని సీపీ తెలిపారు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో 2025 సంవత్సరం లో ఇప్పటి వరకు గంజాయి నియంత్రణ, నిర్మూలనలో భాగంగా గంజాయి అక్రమ రవాణా, సరఫరా ప్రత్యేక నిఘా, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ఏర్పాటు చేసుకొని గంజాయి నియంత్రణ చేస్తూ పెద్దపల్లి జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. 157.102 కిలోల గంజాయి సిజ్, దాని విలువ 7763420/-, మంచిర్యాల జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. 34.541 కిలోల గంజాయి సిజ్, దాని విలువ 1669675/- రూపాయలు ఈ కేసు లలో నిందితులను పట్టుకొవడం లో కృషి చేసిన స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, యాంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, అంతర్గం ఎస్ఐ వెంకట్ స్వామి, మంచిర్యాల ఎస్ ఐ తిరుపతి, ఏ ఎస్ఐ -03, హెడ్ కాన్స్టేబుల్ -01, కాన్స్టేబుల్స్ -15 హోం గార్డ్స్ -01 లకు సీపీ గారు క్యాష్ రివార్డ్ అంద చేయడం జరిగింది

పోలీస్ శాఖ, రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రతిష్ట కు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ అధికారుల పనితీరుపైనే రామగుండము పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.

ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ .భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి,గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, కమీషనరేట్ పరిది ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, సిసి హరీష్ పాల్గొన్నారు.

# అవినీతిపై సరికొత్త అస్త్రం.. జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయి: ప్రధాని

**ఢిల్లీ, ఆగష్టు 22 (భారతశక్తి):** అవినీతిపై తమ ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించబోతోందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తీవ్రమైన అవినీతి ఆరోపణలతో అరెస్టయిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు 30 రోజుల్లోగా బెయిల్ పొందలేకపోతే, 31వ రోజున తమ పదవులకు రాజీనామా చేయాల్సిందేనని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన మూడు కొత్త బిల్లులను ఆయన గట్టిగా సమర్థించారు. శుక్రవారం బీహార్‌లోని గయలో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కొత్త చట్టాలను చూసి ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో ప్రజలందరికీ తెలుసని మోదీ చురకలంటించారు. ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ అవినీతి నిరోధక బిల్లుల పరిధిలోకి దేశ ప్రధాని కూడా వస్తారని ఆయన గుర్తుచేశారు. "ఈ చట్టం అమల్లోకి వస్తే, ఏ ముఖ్యమంత్రి, మంత్రి లేదా ప్రధానమంత్రి అయినా అరెస్ట్ అయిన 30 రోజుల్లోగా బెయిల్ తెచ్చుకోవాలి. లేదంటే వారు తమ పదవిని వదులుకోవాల్సి ఉంటుంది" అని ప్రధాని వివరించారు. ప్రస్తుత చట్టాల ప్రకారం, ఒక చిన్న ప్రభుత్వ ఉద్యోగి 50 గంటల పాటు అదుపులో ఉంటే సస్పెండ్ అవుతాడని, కానీ ముఖ్యమంత్రులు, మంత్రులు మాత్రం జైల్లో ఉంటూ కూడా అధికార ప్రయోజనాలను అనుభవిస్తున్నారని మోదీ అన్నారు. ఇటీవల కాలంలో జైలు నుంచే ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం చూశామని, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. నాయకుల తీరు ఇలా ఉంటే అవినీతిపై పోరాటం ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. స్వాతంత్ర్యం తర్వాత 6065 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అవినీతి కేసులు లెక్కలేనన్ని ఉన్నాయని, కానీ తమ ప్రభుత్వానికి ఒక్క అవినీతి మరక కూడా అంటలేదని మోదీ అన్నారు. బీహార్‌లోని ఆర్జేడీ అవినీతి గురించి ప్రతి చిన్న పిల్లాడికి కూడా తెలుసని ఎద్దేవా చేశారు. అవినీతిపై పోరాటాన్ని చివరి వరకు తీసుకెళ్లాలంటే ఎవరినీ వదిలిపెట్టకూడదనేది తన గట్టి నమ్మకమని చెప్పారు. కాంగ్రెస్, ఆర్జేడీ ప్రభుత్వాలు ప్రజాధనం విలువను ఎన్నడూ గుర్తించలేదని, తమ ఖజానాలు నింపుకోవడానికే దాన్ని ఉపయోగించాయని ఆరోపించారు. అందుకే వారి హయాంలో ప్రాజెక్టులు ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉండేవని, ప్రాజెక్టు ఆలస్యమయ్యే కొద్దీ దాని నుంచి డబ్బులు దండుకునేవారని ప్రధాని మోదీ తీవ్రంగా విమర్శించారు.

## కేసీఆర్‌తో పార్టీ నేతల భేటీ.. కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ

**గజ్వేల్, ఆగష్టు 22 (భారతశక్తి):** కాళేశ్వరం ఆనకట్టల్లో లోపాలకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక విషయంలో ఎలా ముందుకెళ్లాలన్న అంశంపై భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్.. పార్టీ నేతలతో సమావేశమయ్యారు. కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లపై విచారణను హైకోర్టు ఐదు వారాలకు వాయిదా వేసింది. దీంతో తదుపరి ఏం చేయాలన్న విషయమై కేసీఆర్ దృష్టి సారించారు. హైకోర్టులో విచారణ ముగిసిన అనంతరం హరీశ్‌రావు ఎర్రవెల్లి వెళ్లారు. కేటీఆర్, హరీశ్‌రావు, ప్రశాంత్ రెడ్డి, వినోద్ కుమార్, దామోదర్ రావు తదితరులతో పార్టీ అధినేత సమావేశమయ్యారు.

## కేసీఆర్ పాలనను, ఇప్పటి పాలనను పోల్చుతూ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఆగష్టు 22 (భారతశక్తి) :** తెలంగాణలో నెలకొన్న ఎరువుల కొరతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎంతో ముందుచూపుతో వ్యవహరించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశారని, కానీ ప్రస్తుత పాలనలో అన్నదాతలు రోడ్డెక్కే దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో యూరియా బస్తాల కోసం రైతులు వ్యవసాయ సహకార సంఘాల వద్ద బారులు తీరుతున్నారని, ధర్నాలు చేయాల్సిన పరిస్థితులు దాపురించాయని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ పాలనలో ఒక్కసారి కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదని ఆయన గుర్తుచేశారు. ఇది కదా నాయకత్వం అంటే, ఇది కదా ముందుచూపు అంటే అంటూ కేసీఆర్ పాలనలో తీసుకున్న చర్యలను ఆయన వివరించారు. కేసీఆర్ నాయకత్వ పటిమను, ఆయన ముందుచూపును కేటీఆర్ ఈ సందర్భంగా వివరించారు. "సీజన్‌కు ముందే వ్యవసాయ అధికారులతో వరుస సమీక్షలు నిర్వహించి, కేంద్రానికి కచ్చితమైన లెక్కలతో వినతులు పంపేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన అధికారులను పంపి, దక్షిణ మధ్య రైల్వే అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి 25 ప్రత్యేక గూడ్స్ రైళ్లను ఏర్పాటు చేయించేవారు. అంతేకాకుండా, పొరుగు రాష్ట్ర రవాణా మంత్రులతో నేరుగా సంప్రదించి సుమారు 4 వేల లారీలను సిద్ధం చేసి, పోర్టుల నుంచి నేరుగా మండలాలకు యూరియా చేరేలా పక్కా ప్రణాళికలు రచించేవారు" అని కేటీఆర్ తెలిపారు. "పరిపాలన చేతకాని అసమర్థులు రాష్ట్రాన్ని ఏలడం వల్లే రైతులకు ఈ కన్నీళ్లు మిగిలాయని" కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. "ఒకవైపు కేసీఆర్ వందేళ్ల విజన్‌తో పనిచేస్తే, మరోవైపు కొందరికి విమర్శలు చేయడం తప్ప పనులు చేయడం రాదని ప్రజలు గ్రహించారని" అన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారి పతనం ప్రారంభమైందని ఆయన హెచ్చరించారు. "జై కిసాన్.. జై కేసీఆర్" నినాదంతో తన వ్యాఖ్యలను ముగించారు.

## నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ.. ఏపీకి రూ.5,000 కోట్లు కావాలని విజ్ఞప్తి

**ఢిల్లీ, ఆగష్టు 22 (భారతశక్తి) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అదనంగా రూ.5,000 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు. ఈ మేరకు ఆయన ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. రాష్ట్రాల మూలధన పెట్టుబడుల కోసం కేంద్రం అందిస్తున్న ప్రత్యేక సహాయ పథకం (SASCI) కింద ఈ నిధులను కేటాయించాలని చంద్రబాబు తన వినతిపత్రంలో పేర్కొన్నారు. గతంలో ఇదే పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు రూ.2,010 కోట్లు మంజూరైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిలిచిపోయిన ప్రాజెక్టులను తిరిగి ప్రారంభించి, అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ఈ అదనపు నిధులు అత్యవసరమని ఆయన వివరించినట్లు తెలిసింది. ఈ ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రంలో చేపట్టబోయే పలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలవాలని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర సహకారం ఎంతో కీలకమని ఆయన ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ సమావేశంలో చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా పాల్గొన్నారు.

## తుపాకులు వదిలి డ్రగ్స్ దందా...

**భోపాల్, ఆగష్టు 22 (భారతశక్తి) :** మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ శివారులోని ఓ మారుమూల గ్రామంలో అండర్ గ్రౌండ్ డాన్ దావూద్ ఇబ్రహీం ముఠా నడుపుతున్నట్లు భావిస్తున్న భారీ డ్రగ్స్ ఫ్యాక్టరీని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు ఛేదించారు. ప్రశాంతంగా కనిపించే జగదీశ్‌పుర గ్రామంలోని ఓ ఇంట్లో రహస్యంగా నిర్వహిస్తున్న ఈ స్థావరంపై ఈ నెల 16న దాడి చేసి, సుమారు రూ. 92 కోట్ల విలువైన సింథటిక్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనతో అండర్‌వరల్డ్ కార్యకలాపాలు మధ్యప్రదేశ్‌కు ఎంతలా విస్తరించాయో వెలుగులోకి వచ్చింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ దాడిలో 61.20 కిలోల ద్రవరూప మెఫిడ్రోన్ (ఎండి డ్రగ్), దాని తయారీకి ఉపయోగించే 541 కిలోల రసాయనాలను సీజ్ చేశారు. ముంబై, గుజరాత్‌లలో పట్టు బిగించిన పోలీసులు, నిఘా వర్గాల నుంచి తప్పించుకోవడానికి దావూద్ ముఠా తమ కార్యకలాపాలను మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలకు విస్తరిస్తున్నట్లు స్పష్టమవుతోంది. తుపాకులు, బెదిరింపుల నుంచి డీకంపెనీ ఇప్పుడు అత్యంత లాభదాయకమైన సింథటిక్ డ్రగ్స్ వ్యాపారం వైపు మళ్లిందని నిఘా వర్గాలు వెల్లడించాయి. ఈ మొత్తం నెట్‌వర్క్‌ను దావూద్ ఇబ్రహీం ఆయన అనుచరులు సలీం డోలా ఇస్మాయిల్ ఉమైద్ ఉర్ రెహ్మాన్ నిర్వహిస్తున్నారు. పాకిస్థాన్, దుబాయ్ నుంచి హవాలా మార్గంలో వస్తున్న నిధులతో ఈ దందాను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ముంబై, థానే ప్రాంతాల నుంచి రసాయనాలను మినీ ట్రక్కుల్లో భోపాల్‌కు తరలించి, ఇక్కడ డ్రగ్స్‌ను తయారుచేసి దేశవ్యాప్తంగా సరఫరా చేయాలనేది వారి ప్రణాళిక అని వెల్లడించారు. ఈ ఫ్యాక్టరీని గుజరాత్‌లో శిక్షణ పొందిన ఫైసల్ ఖురేషీ అనే ఫార్మసీ డిప్లొమా హోల్డర్, అతడి సహచరుడు రజాక్ ఖాన్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఏడేళ్లుగా ఖాళీగా ఉన్న ఇంటికి, డీఆర్ఐ దాడులకు కేవలం రెండు రోజుల ముందు అంటే ఆగస్టు 14న గంటల వ్యవధిలోనే విద్యుత్ మీటర్ మంజూరు కావడంపై అధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానిక అధికారుల ప్రమేయం లేకుండా ఇంత పెద్ద డ్రగ్స్ ఫ్యాక్టరీని నడపడం అసాధ్యమని, ఈ కోణంలో కూడా దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ కేసుకు సంబంధించి సూరత్, ముంబై నగరాల్లో మరో ఐదుగురిని అరెస్టు చేయడంతో ఈ నెట్‌వర్క్ దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్నట్లు స్పష్టమైంది.

## శ్రీలంక మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమ్ సింఘే అరెస్టు

**శ్రీలంక, ఆగష్టు 22 :** శ్రీలంక రాజకీయాల్లో శుక్రవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశ మాజీ అధ్యక్షుడు, ఆరుసార్లు ప్రధానిగా పనిచేసిన రణిల్ విక్రమసింఘేను పోలీసులు అరెస్ట్ చేశారు. అధ్యక్షుడిగా ఉన్న సమయంలో వ్యక్తిగత విదేశీ పర్యటన కోసం ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై ఈ అరెస్ట్ జరిగింది. వివరాల్లోకి వెళితే, 2023 సెప్టెంబర్‌లో రణిల్ విక్రమసింఘే లండన్‌లో పర్యటించారు. ఈ పర్యటన పూర్తిగా వ్యక్తిగతమైనప్పటికీ, దానికైన ఖర్చులను ప్రభుత్వ నిధుల నుంచి చెల్లించారని ఆయనపై ఆరోపణలు వచ్చాయి. అప్పుడు తన భార్యతో కలిసి ఓ విశ్వవిద్యాలయ గ్రాడ్యుయేషన్ వేడుకలో పాల్గొన్నారు. ఆ విదేశీ పర్యటన అధికారికంగా చేపట్టింది కాదని ఆయన ఆ తర్వాత తెలిపారు. అయితే దానికి ప్రభుత్వ నిధులను వినియోగించారని ఆరోపణలు ఉన్నాయి. హవానాలో జీ77 సదస్సులో హాజరై తిరిగి వస్తూ లండన్‌కు వెళ్లినప్పుడు తన భార్య ఖర్చులను ఆమెనే భరించారని, ప్రభుత్వ నిధులు వినియోగించలేదని విక్రమ్‌సింఘే వాదిస్తున్నారు. కానీ ఈ పర్యటనలో ప్రభుత్వ సొమ్ము వాడారని, అంగరక్షకులకు కూడా చెల్లింపులు చేశారని విచారణ అధికారులు చెబుతున్నారు. ఈ కేసుకు సంబంధించి శ్రీలంక పోలీసుల నేర పరిశోధన విభాగం (సీఐడీ) అధికారులు శుక్రవారం ఉదయం ఆయన్ను విచారించారు. విచారణ ముగిసిన వెంటనే ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్లు ఓ ఉన్నతాధికారి మీడియాకు తెలిపారు. అరెస్ట్ చేసిన రణిల్ విక్రమసింఘేను కొలంబో ఫోర్ట్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నట్లు అధికారులు వెల్లడించారు. శ్రీలంక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నప్పుడు, ప్రజాగ్రహంతో నాటి అధ్యక్షుడు గొటబాయ రాజపక్స పదవి నుంచి వైదొలగడంతో 2022 జూలైలో జరిగిన పార్లమెంటరీ ఓటింగ్‌లో రణిల్ విక్రమసింఘే అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇప్పుడు ఆయన అవినీతి ఆరోపణలపై అరెస్ట్ కావడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## ఏపీలో ఈ నెల 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...

అమరావతి, ఆగష్టు 22 (భారతశక్తి) :ఆంధ్రప్రదేశ్‌లో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నెల 25వ తేదీన తొలి విడతగా తొమ్మిది జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ వివరాలను తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఈ కార్యక్రమాన్ని మొదటి దశలో కొన్ని ఎంపిక చేసిన జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ జాబితాలో ఉత్తరాంధ్రకు చెందిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఎన్టీఆర్, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కూడా స్మార్ట్ కార్డుల పంపిణీని చేపట్టనున్నట్లు మంత్రి వివరించారు. రాబోయే రోజుల్లో మిగిలిన జిల్లాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కొత్త స్మార్ట్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.



## 2500 ఫీట్ల జాతీయ జెండా ర్యాలీలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, ఆగష్టు 22 ( భారత శక్తి): వనస్థలిపురం డివిజన్ పరిధిలోని లోటస్ లాప్ స్కూల్ దగ్గర లయన్స్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన 2500 ఫీట్ల జాతీయ జెండా ర్యాలీ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ జెండా దేశ సార్వభౌమాధికారాన్ని,గౌరవాన్ని,సమష్టి ఐక్యతను సూచిస్తుంది. భారీ జెండాలు ఈ భావనలను మరింత ప్రభావవంతంగా తెలియజేస్తాయి.భారీ జాతీయ జెండాలను ఎగురవేయడం ద్వారా దేశభక్తిని పెంపొందించవచ్చు. ప్రజలలో ఐక్యతా భావనను కలిగించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా,ఉప్పల శ్రీనివాస్ గుప్తా,మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్,ఉద్యమకారులు దూసరి మధు గౌడ్, సంజయ్, ముద్దగోని సతీశ్ గౌడ్ వనస్థలిపురం లయన్స్ క్లబ్ అధ్యక్షులు నందకిషోర్, దూరయ్య, రవీందర్ రెడ్డి, నర్సింహులు,సువిధ,నీరజ్, భాస్కర్ పలువురు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రుల సన్నాహక సమావేశం

* పలు సూచనలు తెలిపిన డీసీపీ ప్రవీణ్ కుమార్




ఎల్బీనగర్, ఆగష్టు 22 (భారత శక్తి): రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు ఆదేశానుసారం సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ నిమజ్జనంలో పాల్గొనే ప్రభుత్వ విభాగ అధికారులు, గణేష్ మండప నిర్వాహకులతో శ్రీ లక్ష్మి కన్వెన్షన్ హాలులో సీఐ సైదిరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, గణేష్ మండపాలను రక్షణగా నిర్మించుకోవాలని, నవరాత్రులు శాంతియుతంగా ఎలాంటి ఇబ్బందులు కలగచేయకుండా జరుపుకోవాలని,డీజేలు వాడకుండా భక్తి గీతాలకు సౌండ్ సిస్టమ్ సమకూర్చుకోవాలని డీసీపీ తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విభాగ అధికారులు అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, ఏసీపీ కృష్ణయ్య, ట్రాఫిక్ విభాగ ఏసీపీ నవీన్ రెడ్డి, సరూర్నగర్ జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ఏ. సుజాత, ఈఈ శ్రీనివాస్, డాక్టర్ అర్చన, డిప్యూటీ తహసీల్దార్ జంగయ్య, ఎఎమ్ఓహెచ్ నగేష్‌నాయక్, శానిటేషన్ డిఈ చందన ఎలక్ట్రిసిటీ విభాగం ఏఈలు,ఇతర ప్రభుత్వ విభాగాల అధికారులు, స్టేషన్ ఎస్ఐలు గంగాధర్ రెడ్డి, మహేందర్, లక్ష్మణ్ రెండు వందల మంది మండపాల నిర్వాహకులు, స్థానిక రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఏసీబీ వలలో వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్

ఎల్బీనగర్, ఆగష్టు 22 (భారత శక్తి): 70 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కిన వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ రాజేష్‌కుమార్. మరొక వ్యక్తి రమేష్..ఓ రిజిస్ట్రేషన్ విషయంలో లక్ష రూపాయలు డబ్బులు డిమాండ్ చేసి 70 వేలకు సెటిల్ అయితే అవే డబ్బులు తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు గత రెండు గంటలుగా సోదాలు చేస్తుండడంతో తమ షాపులకు తాళాలు వేసుకొని అక్కడ నుండి పరారైన డాక్యుమెంట్ రైటర్లు.. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో క్షుణ్ణంగా ఫైళ్లను శోధిస్తున్న అధికారులు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్న ఏసీబీ అధికారులు.

# రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో.. రాజ్యమేలుతున్న అవినీతి..




- ఏ ఫైల్ కదలాలన్నా చేతులు తడపాల్సిందే..
- రైతుల రెక్కలకష్టం లంచాలకు బలి..
- కీలకమైన రెవెన్యూ శాఖకు గ్రహణం..
- లంచాల వ్యవహారం బహిరంగ రహస్యం..
- ప్రభుత్వాలు కూడా కట్టడిచేయలేని దుస్థితి..
- భూయజమానులను సైతం మార్చేస్తున్న అధికారులు..
- అప్పట్లో ధరణి.. ఇప్పుడు బిల్డ్ నౌ దొందూ దొందే..
- పారదర్శకత కరువైన ప్రతిష్టాత్మక సైట్లు..
- టెక్నాలజీ మాటున దాగివున్న దగాకోరు తనం..
- ఈ వ్యవస్థ మారాలని డిమాండ్ చేస్తున్న " ఫోరం ఫేర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

**హైదరాబాద్, ఆగష్టు 22 ( భారత శక్తి ) :** రాష్ట్ర ప్రజలకు నేరుగా సంబంధించిన కీలకమైన శాఖ రెవెన్యూ డిపార్ట్‌మెంట్. భూముల రికార్డులు, పాస్‌బుక్స్, వారసత్వ హక్కులు, రిజిస్ట్రేషన్లు, పన్నులు, సర్టిఫికెట్లు వంటి అనేక సేవలు ఈ శాఖ పరిధిలో ఉంటాయి. కానీ సంవత్సరాలుగా ఈ శాఖలో అవినీతి, లంచాల వ్యాపారం, అధికారుల నిర్లక్ష్యం బహిరంగ రహస్యం అయిపోయింది.

**అవినీతికి అనేక రూపాలు :**

భూస్వామ్య రికార్డులు మార్పులు ప్రధానమైనది.. రికార్డులు తారుమారు చేసి అక్రమంగా భూములు బదిలీ చేయడం. లంచం లేకుండా ఏ పనీ జరగడం లేదు.. సర్టిఫికెట్ జారీ, భూమి పాస్‌బుక్, మ్యూటేషన్ వంటి పనుల కోసం ప్రజలపై లంచం ఒత్తిడి పెరిగిపోతోంది.. ఇక అక్రమ నిర్మాణాలకు సహకరించడం అధికారులకు అలవాటైపోయింది.. అక్రమ నిర్మాణాలు, ఎన్‌క్రోచ్మెంట్లకు రెవెన్యూ సిబ్బంది తమవంతు సహకారం అందిస్తున్నారు..

ఇక నకిలీ పత్రాల హడావుడి అంతా ఇంతా కాదు.. ఫేక్ డాక్యుమెంట్ల ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేయడం పరిపాటి అయిపొయింది.. రైతుల పట్ల తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు రెవెన్యూ సిబ్బంది.. రైతుల భూములను పరిశీలించకుండా, కార్పొరేట్ కంపెనీలకు లబ్ధి చేకూరేలా అక్రమ చర్యలు తీసుకుంటున్నారు..

దీంతో రైతులు, సాధారణ ప్రజలు ఎన్నో నెలల తరబడి తిరుగుతూ విసిగి పోతున్నారు. ఒక చిన్న తప్పు సరిచేయించుకోవాలన్నా వందల నుంచి వేల రూపాయల వరకు లంచం చెల్లించాల్సి వస్తోంది.. పేదవారు తమ హక్కుల కోసం చట్టపరంగా ఉన్న హక్కులను కూడా వదులుకోవాల్సిన దుర్భర పరిస్థితి నెలకొంది..

అయితే దీనికి పరిష్కార మార్గాలు లేవా అంటే ఉన్నాయి.. కానీ వీటిని అమలుపరిచే వారెవ్వరు అన్నది ప్రశ్నార్థకంగా మారిపోయింది..

డిజిటల్ రికార్డులు, ఆన్‌లైన్ సేవలు పారదర్శకంగా నిర్వహించడం ఒకటి.. విజిలెన్స్, యాంటీకరప్షన్ విభాగాలు రెగ్యులర్‌గా తనిఖీలు చేయడం చేయాలి.. లంచం అడిగిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.. గ్రామస్థాయిలో అవగాహన కల్పించడం.. హెల్ప్‌లైన్‌ల ద్వారా ప్రజలకు సహాయం చేయడం..

మొత్తం మీద రెవెన్యూ శాఖలో అవినీతి సమస్య ప్రజల దైనందిన జీవితాన్ని నేరుగా ప్రభావితం చేస్తోంది. "లంచం లేకుండా పని జరగదు" అన్న వాదన ఈ శాఖకు అంటుకుపోయింది. పారదర్శకత, సాంకేతికత, కఠిన చర్యలతోనే ఈ సమస్య తగ్గే అవకాశం ఉంది..

"లంచం లేకుండా పని జరగదు".అనే భావన నుంచి ప్రజలను బయటపడవేయగలగాలి..

రెవెన్యూ కార్యాలయాల్లో రోజూ జరిగేది సేవలందజేయడమా లేక దోపిడీనా అన్న అనుమానం కలిగే స్థాయి నుంచి ప్రజల అభిప్రాయాన్ని మార్చాలి.. ప్రభుత్వాలు ఎన్ని మారినా, మంత్రులు ఎందరు మారినా, ఈ అవినీతి పాలన మాత్రం మారడం లేదు. పైకి డిజిటల్ రికార్డులు, ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చినా, ఆన్‌లైన్‌లో ఫైల్ వేసిన పౌరుడు ఆఫీసు మెట్లెక్కకపోతే పని జరగదనే వాస్తవం ఇంకా కొనసాగుతూనే ఉంది.

ఈ పరిస్థితుల్లో పూర్తిగా దెబ్బతిన్న ప్రజల విశ్వాసం తిరిగి పునరుజ్జీవం పోసుకోవాలి.. న్యాయం కోసం పోరాడాల్సిన ప్రజలు, అధికారుల కరుణకు బానిసలైపోకుండా చూడాలి.. వ్యవస్థ పట్ల విసుగు, అసహనం పెరిగిపోకుండా చూసుకోగలగాలి.. నిజంగా ఇప్పుడు అవసరమైంది దృఢమైన రాజకీయ సంకల్పం, కఠినమైన శిక్షలు, పూర్తి స్థాయి పారదర్శకత. లంచం అడిగిన అధికారిని కేవలం సస్పెండ్ చేయడం సరిపోదు.. చట్టపరంగా శిక్షించి, ప్రజల్లో విశ్వాసం కలిగించాలి.

రెవెన్యూ శాఖలో అవినీతి ఒక శాఖ సమస్య మాత్రమే కాదు.. అది సమాజంపై నేరుగా పడే భారం కూడా.. ప్రజాస్వామ్య నిబద్ధతకు ఇది పెద్ద సవాలు.. ఈ వ్యవస్థను శుభ్రం చేయకపోతే, భూమి హక్కుల నుంచి సాధారణ పౌర సేవల వరకు ప్రతి అడుగులోనూ ప్రజలు మోసపోతూనే ఉంటారు. కనుక రెవెన్యూ శాఖ పూర్తిగా ప్రక్షాళన జరగాలని కోరుకుంటోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ ".

# వామ్మో.. ఇదేమి దోపిడిరా.. సామీ.!

- సివిల్ డిపార్ట్మెంట్ తీరుపై సర్వత్ర విమర్శలు
- చేతివాటం చూపుతున్న ఆ అధికారి
- అక్రమలకు అడ్డాగా సివిల్ కార్యాలయం
- బినామీ పేర్లతో వడ్డాణం కాంట్రాక్టు పనులు.!
- అంగట్లో సరుకుల కాంట్రాక్టర్ల నమోదు
- ప్రజాధనం కాంట్రాక్టర్ల పాలే
- రోజుకొక్కరు చొప్పన లైసెన్సులు మంజూరు
- అలసత్వంలో సింగరేణి యాజమాన్యం
- పత్రిక కథనాలపై సిఅండ్ఎండి అరా.!
- రంగంలోకి విజిలెన్స్ అధికారులు.!




**ఆగష్టు 22 (భారతశక్తి):** రాష్ట్రంలో సిరులు గనిగా వెలుగొందుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు ఏరియాలో సిఎస్ఆర్ నిధుల నుండి సంస్థ పనులలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ఏరియాలోని సివిల్ కార్యాలయం కొందరి అవినీతి కాంట్రాక్టర్లకు అడ్డాగా మారింది. ఇటీవల కాలంలో ఓ సివిల్ అధికారి నిర్లక్ష్యంతో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులలో తిష్ఠ వేసిన కాంట్రాక్టర్ల జేబులు నిండుతుండగా, పనులల్లో నాణ్యత లోపించి మూణ్నాళ్ల ముచ్చటగానే మారుతున్నాయి. పనులపై గత రెండు రోజులుగా పత్రికలో వరుస కథనాలు వెలువడుతుండగా ఆ అధికారి తీరులో మాత్రం ఎటువంటి మార్పు కనిపించడం లేదు. ఆ అధికారి పైకి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూనే మరోవైపు ఆయా కాంట్రాక్టర్లతో చీకటి మంతనాలు సాగిస్తున్నారని తెలుస్తోంది. మీరు చేసిన అక్రమాలకు నా ఉద్యోగానికే ఎసరు వస్తుందని ఆయా కాంట్రాక్టర్ల వద్ద మొరపెట్టు కుంటున్నట్లు వినికిడి. నష్టాలు బాట నుండి సంస్థను కట్టించే గట్టెక్కించేందుకు ప్రయత్నిస్తున్న సిఅండ్ఎండి బలరాం లక్ష్యానికి సింగరేణి అధికారులతో చేతులు కలిపి కొత్తగా సివిల్ కాంట్రాక్టర్లగా అవతారమెత్తిన కొందరూ తూట్లు పొడుస్తున్నారు. కంచె చేనును మేసిన చందంగా ఇటీవల కాలంలో సివిల్ డిపార్ట్మెంట్ లో ఓ అధికారి కనుసన్నల్లో కాంట్రాక్టర్లుగా నమోదైన కాంట్రాక్టర్లు చేపట్టిన పనులను పరిశీలిస్తే ప్రతి ఒక్కరికి అర్థమవుతుంది.

**అంగట్లో సరుకుల నయా దందా.!**


రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవడంలో క్లాస్ 1 కాంట్రాక్టర్ తెలివితేటలే ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయి. తనకున్న వాక్చాతుర్యంతో పాటు కింద స్థాయి సిబ్బంది నుండి జియం వరకు ప్రభావితం చేస్తానంటూ అతను పలికే చిలక పలుకులకు అనేకమంది ఆయన వలలో చిక్కుకుంటున్నారు. ఎస్సీ, ఎస్టీలకు సింగరేణి సంస్థ పది శాతం ఎటువంటి రుసుము లేకుండా కాంట్రాక్టర్లు గా అవకాశం కల్పించింది. అదే ఆయనకు ప్రత్యేక వనరుగా మారింది. అభివృద్ధి పనుల్లో కూడా ఆయా వర్గాలకు కేటాయింపులు ఉండగా మరోవైపు కొత్తగా నమోదైన కాంట్రాక్టర్లకు కూడా ఎటువంటి డిపాజిట్ లేదు. ఇదే ఆయనకు ప్రధాన పెట్టుబడిగా మారింది. ఏరియాలోని సివిల్ పనుల్లో కొందరికి ఎటువంటి అనుభవం లేకపోయినా ఎలాంటి ఫరం లేకపోయినా అన్ని తానై చక్రం తిప్పుతూ వారికి అన్ని రకాలుగా సివిల్ అధికారికి సపర్యలు చేస్తూ కొందరికి కాంట్రాక్టర్ పత్రాలను కూడా ఆయనే అందించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంగట్లో సరుకుల కొందరిని సింగరేణి కాంట్రాక్టర్లుగా నమోదు చేయడంతో పాటు, వర్కులు దక్కించుకోవడంలో కూడా అక్రమార్కుని పాత్ర కీలకంగా మారింది. స్థానికంగా భూములు కోల్పోయిన నిర్వాసిత యువతకు పని కల్పించాలని జియం కార్యాలయం మెట్లు ఎక్కిన ఆదివాసి యువతకు ఉపాధి లభించగా విలవిలలాడుతుంటే కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను దక్కించుకోవడంలో ఆ కేటుగాడు కీలకంగా మారాడు.

*** వర్కుల్లో పర్సంటేజ్ ల పర్వం**

కాంట్రాక్టర్లు టెండర్లో దక్కించుకున్న పనుల్లో పర్సంటేజీలను సివిల్ కార్యాలయంలో కిందిస్థాయి అధికారి నుండి అగ్రశ్రేణి అధికారి వరకు మామూళ్ల పర్వం కొనసాగుతున్నాయన్నే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఉపాధి లేక అల్లాడుతున్న గిరిజన యువతతో పాటు, సంస్థ బొగ్గు నిల్వలు నిండుకుండడంతో ఇటీవల కాలంలో చేపట్టిన ఓసి విస్తరణ ప్రజాభిప్రాయ సేకరణ సభలో కూడా అక్రమార్కుడి మార్కే ప్రత్యక్షంగా కనిపించింది. సివిల్ డిపార్ట్మెంట్ పై వరుస కథనాలు వెలువడుతున్న స్థానిక సింగరేణి అధికారులు నోరు మెదపకపోవడం పై కార్మిక సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

*** సింగరేణి సిఅండ్ఎండి అరా.!**

మణుగూరు ఏరియా లోని సివిల్ కార్యాలయం పై వరుస కథనాలు వస్తున్న విషయం తెలుసుకున్న సింగరేణి సిఅండ్ఎండి ప్రత్యేకంగా దృష్టి సారించి విజిలెన్స్ అధికారులను నివేదిక కోరినట్లు తెలుస్తుంది. దీంతో విజిలెన్స్ రంగ ప్రవేశంతో సివిల్ కార్యాలయంలో నిశ్శబ్ద వాతావరణ నెలకొంది. గతంలో పనిచేసి పదోన్నతిపై


సింగరేణిలో సివిల్ కాంట్రాక్టర్ హవా.!

అనుభవం లేదా.! అయిన గుత్తేదారు కావచ్చు
ఫైల్ తో నోటు వెళితే సరి.!
సంతకాలతో పరిగెత్తుకుంటూ వస్తది.!
కాంట్రాక్టర్ లైసెన్స్ కీ రెడీ.!
పరిజ్ఞానం లేకున్నా వర్కుల్లో నాణ్యత దేవేడెరుగు.!
సింగరేణి కాంట్రాక్టు పనుల్లో 'వడ్డాణం'.!
అందరికి ఆయనే అందాలం, చోట మోటా నేతలే నేటి కాంట్రాక్టర్ల అవతారం
మూణ్నాళ్ల ముచ్చటగానే సివిల్ వర్కులు
దృష్టి సారించని విజిలెన్స్ అధికారులు
సిఅండి సార్.. జరదేకో.. జీ.!

వెళ్లిన అధికారి అలసత్వంతో నేడు పనిచేస్తున్న అధికారులు కూడా ఆందోళన చెందుతున్నారు. గతంలో పనిచేసిన అధికారి అవినీతి మరకలు తమకు ఎక్కడ అంటుకుంటాయనే అంతర్మథనంలో ప్రస్తుత అధికారులు ఉన్నారు. ఏరియాలో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులు, సంబంధిత కాంట్రాక్టర్ల వివరాలను విజిలెన్స్ అధికారులకు సమర్పించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. వరుసగా భారతశక్తి దినపత్రికలో వెలువడుతున్న కథనాలు కాంట్రాక్టర్లో దడ పుట్టిసస్తుండగా.. వారి వద్ద నుండి ముడుపులు అందుకున్న అధికారుల్లో అలజడి రేకేస్తుంది. దీంతో స్థానిక కార్మిక సంఘాల నేతలతో పాటు ఓ సామాజిక కార్యకర్త కూడా సింగరేణి సిఎండి, డైరెక్టర్ 'పా', విజిలెన్స్ అధికారులను కూడా స్వయంగా కలిసి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.



## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన బాలాపూర్ గణేష ఉత్సవ కమిటీ సభ్యులు..

- * గణేష దర్శనానికి మంత్రికి ఆహ్వానం..
- * కార్యక్రమంలో మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి..

**బడంగ్పేట్, ఆగష్టు 22 (భారతశక్తి):** బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలోతెలంగాణరాష్ట్రమంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి, బాలాపూర్ గణేశుని దర్శనానికి రావాల్సిందిగా బాలాపూర్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆహ్వానించారు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహా రెడ్డి.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్ రెడ్డి, నాయకులు ఎల్మెటి అమరేందర్ రెడ్డి, ఎర్ర జైహింద్, బాలింగని జంగయ్య, టేకుల శశిధర్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, నరహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కొత్వాల్ రాజా బహద్దూర్ వెంకట్రామా రెడ్డి జయంతి వేడుకలు

**ఎల్బీనగర్, ఆగష్టు 22 (భారత శక్తి):** చంపాపేట్ లోని రెడ్డి సంక్షేమ సంఘం స్టేట్ భవనంలో కొత్వాల్ రాజా బహద్దూర్ వెంకట్రామా రెడ్డి 156 వ జయంతి ఉత్సవాలు, రెడ్డి సంఘం తెలంగాణ కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ లోని పవిత్ర శివాలయం గల శ్రీశైలం రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి తోడేటి నర్సిహ్మా రెడ్డి అసోసియేట్ ప్రెసిడెంట్ సామ మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు బుస్సు సుధాకర్ రెడ్డి, రెడ్డి సంఘం తెలంగాణ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఎన్నేపల్లి లింగా రెడ్డి, మహిళా అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీమతి సుమతి రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు వెంకట్రాంరెడ్డి, మోహన్ రెడ్డి, భరత్ రెడ్డి, లింగారెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీశైలం రెడ్డి సంఘం నాయకులు తాడిసేన సురేందర్ రెడ్డి, పిండి నర్సిహ్మారెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, తీగల మాధవ రెడ్డి ఆర్బివిఆర్ఆర్ రెడ్డి హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం తెలంగాణ కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ 156 వ జయంతి ఉత్సవాలు పూర్వ రెడ్డి హాస్టల్ విద్యార్థులతో కలిపి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, అంతే కాకుండా ఈ కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేసిన రెడ్డి సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు..

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.